

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం | fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-12-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 305, పేజీలు : 10+4 వెల : 6.50



సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీల్లో కొత్త కోర్సులు 3లో

కెసిఆర్ నుంచి నాకు ప్రాణహాని ఉంది: షర్మిల 6లో


## నేడు ఢిల్లీలో జి 20 సన్నాహక సమావేశం

### అఖిలపక్ష భేటీకి సిఎం కెసిఆర్ గైర్హాజర్!

### జగన్, స్టాలిన్, మమత హస్తినకు పయనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్4:** జీ 20 కూటమి దేశాల అధ్యక్ష బాధ్యతలు ఇండోనేషియా నుంచి అధికారికంగా డిసెంబర్ 1న భారత్ స్వీకరించింది. ఈ నేపథ్యంలో భారత్ దేశ వ్యాప్తంగా ఏడాది పాటు అనేక ప్రాంతాల్లో విశేష కార్యక్రమాలను నిర్వహించనుంది. అయితే ఎలాంటి కార్యక్రమాలు చేపడితే బాగుంటుందనే విషయంలో సలహాలు,సూచనలు స్వీకరించేందుకు అన్ని పార్టీల అధ్యక్షులతో కేంద్రం సోమవారం కీలక సమావేశం నిర్వహించనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగే ఈ అఃలపక్ష సమావేశానికి ఆయా పార్టీల అధ్యక్షులే హాజరు కావాలనే నిబంధన ఉండటంతో ప్రతినిధులను పంపడానికి అవకాశం లేదు. బిజెపితో ఘర్షణ నేపథ్యంలో టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ సమావేశానికి హాజరు కాకపోవచ్చని సమాచారం. ఢిల్లీ మద్యం స్కామ్‌లో కల్వకుంట్ల కవితకు సిబిఐ నోటీసులు ఇవ్వడం, అంతకు ముందు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర కేసులో బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌కు సిట్ ద్వారా నోటీసులు ఇవ్వడంతో బిజెపి,టిఆర్ఎస్ మధ్యం సంబంధాలు ఘర్షణాత్మకంగా మారాయి. రెండు పార్టీల మధ్య మంటలు పెరిగాయి. దీంతో కేంద్రం సోమవారం నిర్వహించబోయే సమావేశానికి కెసిఆర్ వెళ్లకపోవచ్చనే తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పర్యటన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధినేత,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బీజీగా ఉన్నప్పటికీ ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశానికి హాజరవుతున్నారని సమాచారం. ఇదే సమయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సమావేశానికి హాజరు అవుతున్నారని తెలుస్తోంది. మరోవైపు బిజెపితో ఘర్షణ ఉన్నా తృణమూల్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, డిఎంకె అధ్యక్షుడు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అఖిలపక్ష సమావేశానికి హాజరవుతారని సమాచారం. అనారోగ్యంతో విదేశాలకు వెళ్లిన ఆర్జేడీ అధినేత లాలూ ≫2




# జైల్లో పెట్టాం

### విచ్ఛిన్నం చేసే వారిని వదలం

### బిజెపిది పైన పటారం, లోన లొటారం

### ఎనిమిదేళ్లయినా కృష్ణా వాటా తేల్చని అసమర్థులు

### రైతు దర్జాగా బతికేందుకే రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్

### వెనుకబడిన పాలమూరు ఇక అన్ని రంగాల్లో అభివృద్ధి

### జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తాం

### మహబూబ్‌నగర్ బహిరంగ సభలో సిఎం కెసిఆర్

మహబూబ్‌నగర్ సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్ 4 ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పైన పటారం లోన లొటారం చేసే వాళ్లను చేయనివ్వరు తెలంగాణకు నిధులు ఇవ్వరు అంటూ కేసీఆర్ బీజేపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన కలెక్టర్ భవనంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎంవీఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8ఏళ్లు అయినా కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చలేని అసమర్థ ప్రభుత్వం బీజేపీ అని ఆయన ఎద్దేవ చేశారు. దేశంలో ఆయా రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యంబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలద్రోసి అడ్డదారిలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తే ప్రజలు తిరగబడి తరమేరోజు దగ్గర్లోనే ఉందని ప్రజలకు ఎవరికి అధికారం ≫2



ఆదివారం మహబూబ్‌నగర్‌లో జరిగిన సిఎం సభకు హాజరైన జనసందోహం



## 7 నుంచి శీతాకాల పార్లమెంటు

### ఉభయసభల్లో 16 బిల్లులు ఆమోదం కోసం చర్చ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు బుధవారంనుంచి ప్రారంభం అవుతున్నాయి. పార్లమెంటరీ కమిటీలు ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై కూడ ఆసమీక్షలు నిర్వహించాయి. మొత్తం 16బిల్లులు ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కేంద్రం నిర్ణయించింది. అంతర్జాతీయ ప్రమాణాలతోకూడిన ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ, బహుళ రాష్ట్రాల సహకార సొసైటీల క్రమబద్దీకరణ, కాలంచెల్లిన చట్టాలను రద్దు చేయడం వంటివి ఈ సమావేశాల్లోనే చర్చకురానున్నాయి. ఇప్పటికే రెండుసభల్లో ఆమోదం పొందిన బిల్లులపై పునఃసమీక్షచేసేందుకు పార్లమెంటరీ కమిటీలునిర్ణయించాయి. వీటిని కూడా ఈసమావేశాల్లోనే ఆమోదింపచేసుకోవాలని అధికారపక్షం యోచిస్తోంది. లోక్‌సభ, రాజ్యసభ షెడ్యూలు ప్రకారం భ్రుత్వం సప్లిమెంటరీగ్రాండ్స్ టిమాండ్‌ను కూడా తెస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్ణయించిన మొత్తంకంటే అధికంగా వ్యయంచేసేందుకు ఉభయ ≫2

## నేడు గుజరాత్‌లో రెండో విడత పోలింగ్

### 93 స్థానాలకు ఎన్నికలు

**అహ్మదాబాద్, డిసెంబర్4:** గుజరాత్ అసెంబ్లీకి రెండో విడత పోలింగ్ సోమవారం జరగనున్నది. రెండో విడతలో 93 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనున్నది. మొత్తం 833మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. రెండో ≫2

### తెలుగు జీవన విధానం

## ప్రపంచానికే ఆదర్శం

### రాష్ట్రపతి హోదాలో తొలిసారి ఎపికి వచ్చిన ముర్ము

### విజయవాడలో ఘనంగా పౌరసన్మానం




ఆదివారం విజయవాడలో జరిగిన పౌరసన్మానంలో రాష్ట్రపతి ముర్ముకు జ్ఞాపికను బహూకరిస్తున్న ఎపి గవర్నర్ హరిచందన్

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు సాంస్కృతిక జీవన విధానం ప్రపంచానికి ఆదర్శ మని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ వ్యాఖ్యానించారు.సాహిత్య,కళా సాంస్కృతిక రంగాల్లో తెలుగువారు సాధించిన విజయాలు స్ఫూర్తిదాయక మన్నారు.జాతీయోద్యమంలోను వారి పాత్ర కీలకమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్నో ప్రతిష్టలకు కొలువు అన్నారు. తెలుగు భాషా మాధుర్యం, సాహిత్యంలోని గొప్పతనం దేశ ప్రజలందరికి సుపరిచితం అన్నారు.పెద్దలు వ్యాఖ్యానించినట్లుగా దేశ భాషలందు తెలుగు లెస్స అని రాష్ట్రపతి ముర్మ ప్రశంసించారు. దేశాభివృద్దిలో ఆంధ్రప్రదేశ్ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ భూమికను మరింత శక్తివంతంగా ఏపీ నిర్వహిస్తుందని భావిస్తున్నానన్నారు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ద్రౌపది ముర్మ తొలిసారిగా ఏపీ పర్యటనకు వచ్చారు.ఆమెకు విజయవాడ(గన్నవరం) విమానాశ్రయంలో ఎపి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఘనస్వా గతం పలికారు.విమానాశ్రయంలో ఆమెకు పోలీసులు గౌరవవందనం చేసారు.అనంతరం ఆమెకు విజయవాడ నగర శివారుల్లోని పోరంకిలోని ఒక రిసార్ట్సులో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదిని గవర్నర్ హరిచందన్, సీఎం వైఎస్ జగన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ఘనంగా సత్కరించారు. సన్మానం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తూ తెలుగు భాషకు ఎంతో చారిత్రక నేపథ్యం,ప్రాధాన్యం ఉందన్నారు.ప్రపంచంలోనే తెలుగు అత్యంత మధురమై భాషగా రవీంద్రనాథ్ ఠాగూర్ కీర్తించారన్నారు.కృష్ణా,గోదావరి లాంటి ఎన్నో జీవనదులున్న రాష్ట్రం ఏపీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అన్నా,తెలుగు అన్నా తనకేంతో గౌరవమన్నారు.రాష్ట్రపతి తెలుగును కొనియాడుతునే తన ప్రసంగాన్ని హిందీలో కొనసాగించారు.ఆమె ఉపన్యాసం ఆరంభంలో తెలుగులో రాష్ట్రప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీలో తిరుమల బాలాజీ పవిత్ర స్థలానికి రావడం సౌభాగ్యంగా భావిస్తున్నానన్నారు.విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తున్నట్లు రాష్ట్రపతి ముర్మ తెలిపారు.ప్రజంతా సుఖఃసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు రాష్ట్రపతి ఆకాంక్షించారు.భగవంతుడు తన ప్రార్దనను ≫7



# రెండు లక్షల ఉద్యోగాలిచ్చాం

### 95% ప్రభుత్వ కొలువులు స్థానికులకే

### నిబద్ధతతో చదివి ఉద్యోగం సాధించండి

### యువతకు మంత్రి కెటిఆర్ ఆత్మీయ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్4:** 'తెలంగాణలో ఉద్యోగ పర్వం నడుస్తున్నది,నోటిఫికేషన్ల పరంపర కొనసాగుతూనే ఉంటుంది, ప్రాణం పెట్టి చదవండి, మీ తల్లిదండ్రులు,మిమ్మల్ని నమ్ముకున్న ఆత్మీయుల స్వప్నాలను నిజం చేయండి' అని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు యువతకు పిలుపునిచ్చారు. 'తెలంగాణ యువతకు ఆకాశమే హద్దని చాటండి. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న మీ అందరికి ఆల్ ది బెస్ట్' అని ప్రకటించారు. ఆత్మవిశ్వాసం,పట్టుదల,ప్రణాళికతో చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు తెలంగాణ యువతకు ఆదివారం ఆత్మీయ లేఖ రాశారు. మొలకెత్తే విత్తనం సర్దుకుపోవడానికి చిహ్నాం కాదని, సంఘర్షణకు ప్రతిరూపం, సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వర్తమానం అలాంటి పురోగామి స్వభావాన్ని అందిపుచ్చుకున్నదని పేర్కొన్నారు. నీళ్లు,నిధులు నియామకాల కోసం కొట్లాడిన యువత ఆశలు, ఆకాంక్షలను నిజం చేయడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న టిఆర్ఎస్ సర్కార్ దేశం నవ శకానికి నాంది పలికిందని పేర్కొన్నారు. 9 ఏళ్ల వ్యవధిలో సుమారు రెండు లక్షల 25వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ఏకైక రాష్ట్రంగా దేశ చరిత్రను సరికొత్తగా లిఃంచబోతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీకి మించి ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేస్తోందని, పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన లక్ష ఉద్యోగాల భర్తీ హామీకి అనుగుణంగా లక్షా 35వేల ప్రభుత్వ ఉద్యోగాలను తొలిసారి విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రజల ఆశీస్సులతో మరోసారి అధికారంలోకి వచ్చాక 90వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను అత్యంత నిబద్ధతతో వేగంగా చేపట్టామని, ఇప్పటికే సుమారు 32వేల పైచిలుకు ఉద్యోగాల భర్తీకి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు ఇతర శాఖల నుంచి నోటిఫికేషన్లు ఇచ్చామని పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థల ఉద్యోగాల భర్తీకినోటిఫికేషన్లను అతి త్వరలో విడుదల చేయబోతున్నామన్నారు. మొత్తంగా రెండు లక్షల 25వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలను అతి తక్కువ సమయంలో భర్తీ చేసి దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలబోతుందన్నారు. ఇక ఉద్యోగాల భర్తీలో స్థానికులకే అధిక ప్రాధాన్యం దక్కాలన్న ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. అడ్డంకిగా ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వులు సవరించడంతో ఆఫీస్ సబార్డినేట్ నుంచి ఆర్‌డీవో వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో ≫2


బండి సంజయ్ త్వరలో బస్సుయాత్ర 3లో

తెలంగాణలో బిజెపి ముందస్తు వ్యూహం




ఆదివారం నిర్మల్ ప్రజాసంగ్రామ యాత్రలో బ్యాండ్ కొడుతున్న బండి సంజయ్

## ఒక్క యేడాదిలో పేదల బతుకులు మార్చేస్తాం

### దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే పార్టీ బిజెపి

### టిఆర్ఎస్ అవినీతి, భూ కబ్జాలను బయటపెడతాం

### నిర్మల్ ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** 7వ రోజు ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా చిట్యాల గ్రామం నుంచి బీజేపీ రాష్ట్ర చీఫ్ బండిసంజయ్ ఆదివారం రోజు నిర్మల్‌కు చేరుకున్నారు. నిర్మల్ పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే పార్టీ బిజేపి అని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, పరిష్కరించేందుకు మీ ముందుకు వచ్చామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాల మేరకు ఈ ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతిని ఎండగట్టారు. నిర్మల్‌లో టీఆర్ఎస్ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలకు ≫7

# అన్నదాతలపై 'తరుగు' దెబ్బ



### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రూ.900 కోట్లు దోపిడి

### బస్తాకు సగటున 2 కిలోల వరకూ కోత

### యథేచ్ఛగా పక్కదారి పడుతున్న ధాన్యం

### కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్ల కుమ్మక్కు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరులో కోత పెడుతుండడంతో దాదాపు 900 కోట్ల రూపాయల మేర రైతులు నష్టపోతున్నారు. రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటి నుండి రైతుల దోపిడీ యద్దేచ్ఛగా కొనసాగుతోంది. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు కుమ్మక్కై ధాన్యం కొనుగోళ్లలో చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టుకుని ధాన్యాన్ని తీసుకురాగానే తేమ, తాలు, తప్పపేరుతో తూకంలో కోతపెడుతున్నారు. ప్రస్తుత వానా కాలం సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. ఎకరానికి 2.33 టన్నుల చొప్పున లెక్కించినా రాష్ట్రం మొత్తం మీద 1.51 కోట్ల ≫2



అహ్మదాబాద్‌లో ఆదివారం తల్లి ఆశీస్సులు తీసుకుంటున్న ప్రధాని మోడీ

## తల్లి దీవెనలు అందుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన ఓటును రెండోదశ పోలింగ్‌లో వినియోగించుకోనున్నారు. మోడీ ఆదివారం అహ్మదాబాద్‌కు చేరుకుని ముందుగా తన తల్లిని కలిసి ఆమె ఆశీస్సులు పొందారు. మోదీ తల్లి హీరాబెన్ ఇపుడు 99వ ఏట ప్రవేశించారు. సోమవారం గుజరాత్‌లోని 14 జిల్లాల్లోని 93 అసెంబ్లీస్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. అధికార భారతీయ జనతాపార్టీ గతంలో 51 స్థానాలు గెలుచుకోగా కాంగ్రెస్ 39 స్థానాలు గెలిచింది. మూడుస్థానాలు స్వతంత్రులకు వెళ్లాయి. ఓటుహక్కు వినియోగంకోసం అహ్మదాబాద్‌చేరుకున్న ప్రధాని ఉదయం 8.30 గంటలకు తన ఓటు వేస్తారని అధికారులు తెలిపారు. ప్రధాని తమ్ముడు పంకజ్‌మోడీతో కలిసి హీరాబెన్‌మోడీ నివసిస్తున్నారు. గాంధీనగర్ సరిహద్దుల్లోని రాయ్‌సన్ గ్రామంలో మోడీ సోదరుడు నివసిస్తున్నాడు. గత జూన్‌లోనే హీరాబెన్‌మోడీ 99వ పుట్టినరోజు సందర్భంగా ఒకసారి తల్లిని కలిసి ఆమె జన్మదినవేడుకల్లో పాల్గొని ఆశీస్సులుపొందారు.



ఆదివారం విజయవాడలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న ఎపి గవర్నర్ హరిచందన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సిఎం జగన్ తదితరులు

## నేడు ఢిల్లీలో జి 20 సన్నాహక సమావేశం

≫ ప్రసాద్ యాదవ్ అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యే అవకాశం లేదు. జేడీయు అధినేత, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ హాజరుపై స్పష్టత రాలేదు.
బిజూ జనతా దళ్ అధినేత నవీన్ పట్నాయక్ అఖిలపక్ష సమావేశానికి హాజరు కానున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విషయం ఇంకా తేలలేదు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు సమావేశంలో ఉంటారు.

## రెండు లక్షల ఉద్యోగాలిచ్చాం

≫ 95శాతం స్థానికులకే దక్కుతాయన్నారు. సిఎం కెసిఆర్ తెచ్చిన కొత్త జోనల్ వ్యవస్థతో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఫలించిందని, దీంతో పాటు విద్యార్థులు, యువకుల కోరిక మేరకు కెసిఆర్ ప్రభుత్వం వయోపరిమితిని పెంచామని మంత్రి కెటిఆర్ గుర్తు చేశారు. తద్వారా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియల్లో పాల్గొనేందుకు మరింత మందికి అవకాశం దక్కిందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత కోసం ఓవైపు ప్రభుత్వ వ్యవస్థతో కలిసి పనిచేస్తున్న వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులను క్రమబద్ధీకరించామని తెలిపారు. త్వరలోనే మరో 10వేల మంది ఉద్యోగాలను కూడా క్రమబద్ధీకరించనున్నామని తెలపడానికి సంతోషిస్తున్నానని తెలిపారు. ఉద్యోగ ప్రకటనల జారీతో పాటు వేగంగా వాటిని భర్తీ చేసేందుకు గతంలో లేని భిన్నమైన నియామక ప్రక్రియను మా ప్రభుత్వ అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో మాత్రమే కాకుండాఆ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు, గురుకుల విద్యా సంస్థలతో ప్రత్యేక బోర్డుల ద్వారా ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వికేంద్రీకరించామని పేర్కొన్నారు. ఫలితంగా సంవత్సరాల పాటు సాగే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ సమూలంగా మారి నియామకాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం తన ఉద్యోగులకు అత్యధిక జీతాలను చెల్లిస్తున్నదని, ఆ ఉద్యోగాలను యువత సొంతం చేసుకోవాలని సూచించారు.

తెలంగాణ ఏర్పడక ముందు పబ్లిక్‌సర్వీస్ కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధ సంస్థలు భర్తీ చేసిన ఉద్యోగాల నియామక ప్రక్రియపై సైతం ఎన్నో ఆరోపణలు, వివాదాలు నడిచాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఉద్యోగాన్ని అత్యంత పారదర్శకంగా భర్తీ చేశామని గర్వంగా చెప్పగలనని పేర్కొన్నారు. ఇప్పటిదాకా సుమారు 17లక్షల మందికి పైగా ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించిన ఘనత తెలంగాణదేనని గుర్తు చేశారు. ఇవే కాదు అద్భుతమైన ఆవిష్కరణల ఆలోచనలతో ఉన్న ఔత్సాహిక యువత కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా స్టార్టప్ ఈకో సిస్టంను తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పరిచిందని పేర్కొన్నారు. వినూత్నంగా ఆలోచించే యువతకు అండగా ఉండేందుకు టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్, టిఎస్ఐసీ వంటి వేదికలను ఏర్పాటు చేసినట్లు కెటిఆర్ వివరించారు.

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ల నేపథ్యంలో సిఎం కెసిఆర్ సూచన మేరకు దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తమ వ్యక్తిగత స్థాయిలో ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న యువత కోసం కోచింగ్ సెంటర్లను ఇతర వసతులను ఏర్పాటు చేశామన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల తరఫున నిరుద్యోగులకు శిక్షణా తరగతుల నిర్వహణ కూడా ఇవాళ రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్నదని వివరించారు. నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడే లైబ్రరీల బలోపేతానికి సైతం కొన్ని సంవత్సరాలుగా మా ప్రభుత్వం చేస్తున్న కృషి ఇవాళ ఫలించిందని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. పనికిమాలిన ప్రచారాలను పట్టించుకోకుండా, అవకాశవాద, అసత్య రాజకీయ ఆరోపణలు, విద్వేషాలకు ప్రభావితం కాకుండా లక్ష్యం మీదే గురిపెట్టండి, సానుకూల దృక్పథంతో సాధన చేసి, స్వప్నాలను సాకారం చేసుకోండి, కాలం తిరిగి రాదు అవకాశాలను అందిపుచ్చుకోండి, ఏకాగ్రతతో అభ్యసించండి, లక్ష్యాన్ని చేరుకోండి' అని పిలుపునిచ్చారు.

## అన్నదాతలపై 'తరుగు' దెబ్బ

≫ మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. కాగా కొనుగోళ్లు ప్రారంభమైనప్పటి నుండి మిల్లర్లు, కేంద్రాల నిర్వాహకులు ఏకమై దోపిడీకి శ్రీకారం చుట్టారు. ధాన్యం వచ్చిన తరువాత బస్తాకు 5 లేక 6 కిలోల ధాన్యాలు తాలు, తప్ప పేరుతో మిల్లర్లు తగ్గించి వేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో బస్తాకు 3 నుండి 4 కిలోల వరకూ తరుగు పేరుతో కోత పెడుతున్నారు. ఇక మారుమూల ప్రాంతాల్లో అయితే ఈ దోపిడీకి అంతుపొంతూ లేకుండా పోతోందనే విమర్శలు ఉన్నాయి. ఈ లెక్కన రాష్ట్రం మొత్తం మీద సగటున బస్తాకు 4 నుండి 5 కిలోల వరకూ ధాన్యాన్ని తరుగు కింద తీసేసే మద్దతు ధర ప్రకారం సుమారు 900 కోట్ల రూపాయల మేర కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లర్ల పరం అయినట్లేనని లెక్క కడుతున్నారు. ఈ మేరకు నిర్వాహకులు, రైస్ మిల్లర్లు అదనంగా లబ్ది పొందుతుండగా, ఎండ, వాన లేకుండా ఇంటిల్లిపాతి కష్టించి పనిచేసి పండించిన రైతులు మాత్రం నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు ఎందుకు ఇవ్వాలని ఎవరైనా రైతులు అడిగితే ధాన్యాన్ని కొనుగోలు చేయకుండాతాలు, మట్టి బెడ్డలు, తేమ ఉన్నాయని తిరస్కరిస్తున్నట్లు బహిరంగ విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం ఉన్నా మద్దతు ధరలు ఇవ్వకుండా వాటిల్లో కోత పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాగా గతంలో వరి కోతలు, కుప్పలు, నూర్పిడులు కూలీలు చేయడంతో ధాన్యంలో తాలు, మట్టిబెడ్డలు వంటివి ఉండేవి. అయితే కొన్నేళ్లుగా కూలీల కొరతతో పాటు, వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరిగింది. ఈ విధంగా ప్రస్తుతం రాష్ట్రం మొత్తం మీద వరి కోతలను యంత్రాలతో చేస్తుండడంతో ధాన్యంలోకి మట్టి బెడ్డలు వచ్చే అవకాశం ఎంత మాత్రం లేదని రైతులు స్పష్టం చేస్తున్నారు. దీనికి తగినట్లుగా ధాన్యంలో తాలు గింజలు లేకుండా ఉండేందుకుగాను భారీ ఫ్యాన్లతో తూర్పార పడుతున్నారు. ఇందుకుగాను గంటకు 2 వేల రూపాయల చొప్పున కిరాయిని సైతం రైతులు చెల్లిస్తున్నారు. అలాగే తూర్పారబెట్టే మనుషులకు గంటకు 250 రూపాయల చొప్పున చెల్లించి ధాన్యంలో మట్టి బెడ్డలు, తాలు గింజలు, నాణ్యత లేని గింజలు లేకుండా జాగ్రత్తలు పడి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తుండగా, అక్కడ అన్యాయంగా రైతులను దోపిడీ చేస్తున్నారని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళితే అందులో తేమ ఉందని తిరస్కరిస్తున్నారు. దీంతో సంబంధిత రైతులు మళ్లీ అక్కడే ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. ఈ విధంగా ధాన్యాన్ని అమ్ముకోవాలంటే కోట్లాది రూపాయలను నష్టపోవాల్సి వస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:04/12/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 756548
2nd Prize Rs.7000/- 20671
3rd Prize Rs.3500/-
23628 36873 39611 49158 50015
76981 83651 85740 91810 95952
4th Prize Rs.200/-
0605 2202 3205 4207 6215 7515 8441
8765 8808 9644
5th Prize Rs.100/-
0008 0281 0718 1388 2367 3758 4196
4229 5632 7176
6th Prize Rs.50/-
0047 1166 2678 4037 6798 7752 8839
0165 1277 2794 4279 7012 7950 9084
0212 1280 2801 4388 7101 7999 9230
0313 1416 2873 4440 7229 8009 9318
0417 1512 2979 4576 7234 8072 9446
0426 1671 2989 4929 7253 8108 9531
0452 1788 2998 5144 7257 8136 9616
0509 1794 3090 5210 7370 8201 9711
0521 1932 3146 5465 7379 8240 9744
0523 1981 3336 5626 7391 8275 9760
0707 2141 3428 5833 7395 8426
0908 2196 3672 6332 7416 8562
0965 2261 3736 6531 7456 8619
1045 2297 3771 6617 7680 8647
1082 2349 4017 6688 7681 8649

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 866683
2nd Prize Rs.7000/- 62475
3rd Prize Rs.3500/-
03878 17854 24796 49144 49611
79443 93386 93599 96038 96412
4th Prize Rs.200/-
1097 3723 4176 4605 5394 6116 7543
9729 9758 9795
5th Prize Rs.100/-
1748 2402 3870 4360 5326 5753 6168
7723 8751 9355
6th Prize Rs.50/-
0006 1508 2850 4366 5593 7346 9041
0092 1796 2880 4519 5618 7503 9049
0193 1855 2920 4523 5635 7694 9162
0510 1902 3120 4536 5679 7785 9321
0550 1906 3277 4588 6079 7860 9470
0601 2045 3414 4700 6093 7930 9519
0605 2156 3426 4811 6118 8091 9570
0691 2262 3446 4886 6121 8126 9606
0738 2333 3473 5189 6297 8273 9816
0836 2383 3611 5347 6410 8284 9905
0847 2426 3885 5373 6574 8330
0982 2441 4029 5374 6698 8554
1081 2528 4132 5400 6969 8740
1371 2604 4221 5441 7114 8762
1409 2695 4260 5454 7187 8785

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:04/12/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 547674
2nd Prize Rs.7000/- 36407
3rd Prize Rs.3500/-
15636 17612 31471 41879 53604
56169 61417 78339 89640 98346
4th Prize Rs.200/-
2341 2399 2829 2897 2898 4547 4664
6142 8389 9766
5th Prize Rs.100/-
0634 0677 2069 3062 6664 7628 7744
8270 8809 8857
6th Prize Rs.50/-
0065 2139 3780 5031 6718 7670 9013
0088 2147 3821 5087 6741 7801 9037
0345 2195 3848 5123 6838 7824 9059
0652 2254 3865 5387 6990 7894 9175
0684 2272 3873 5757 7196 8041 9338
0730 2402 4001 5767 7233 8084 9523
0888 2410 4069 5883 7290 8091 9560
0949 2442 4082 5899 7358 8326 9562
0963 2688 4202 5906 7377 8401 9739
1022 2832 4236 5912 7402 8524 9895
1158 3086 4392 6010 7410 8560
1506 3180 4443 6074 7503 8580
1603 3250 4487 6096 7536 8596
1746 3287 4537 6179 7562 8699
1872 3590 4582 6416 7609 8972

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 936526
2nd Prize Rs.7000/- 07959
3rd Prize Rs.3500/-
10807 14766 24250 36117 37915
50126 60097 68525 68544 89036
4th Prize Rs.200/-
1075 2152 4443 4529 6283 6749 6931
8016 8904 9354
5th Prize Rs.100/-
0784 1082 1489 3708 3946 3984 5348
6518 6696 6790
6th Prize Rs.50/-
0038 1253 3072 4944 6232 7380 9088
0093 1255 3202 5119 6241 7556 9160
0133 1308 3419 5179 6277 7637 9334
0190 1660 3420 5263 6288 7687 9369
0227 1791 3522 5268 6300 7927 9543
0290 1800 3537 5270 6336 8059 9687
0347 1935 3565 5328 6505 8298 9730
0415 2119 4003 5369 6508 8378 9791
0502 2243 4032 5573 6615 8405 9865
0593 2564 4170 5575 6816 8462 9985
0659 2566 4374 5628 6945 8587
0710 2634 4496 5817 7035 8745
0789 2815 4629 5888 7180 8747
0967 2885 4746 5892 7198 8779
0979 3009 4846 6124 7216 8846

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:04/12/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 487938
2nd Prize Rs.7000/- 13432
3rd Prize Rs.3500/-
01714 06732 15447 45755 59724
61985 63245 76162 96185 97538
4th Prize Rs.200/-
0374 0498 2791 3086 4429 4679 7232
7746 9186 9615
5th Prize Rs.100/-
1836 2750 3122 3293 3917 4604 5875
6347 7721 9360
6th Prize Rs.50/-
0001 1441 3240 4912 6817 7836 8972
0077 1449 3479 4913 6818 7849 8975
0096 1470 3619 5013 6911 7963 9173
0152 1490 3912 5189 6968 7969 9259
0201 1678 4004 5352 6977 8140 9425
0203 1790 4251 5411 7219 8176 9475
0306 2042 4351 5712 7263 8377 9483
0427 2053 4412 5759 7282 8412 9517
0460 2369 4459 5859 7332 8503 9610
0520 2419 4525 5929 7346 8520 9982
0673 2718 4575 5930 7484 8539
0895 2729 4606 5933 7541 8560
0947 2845 4653 6427 7619 8653
1161 3171 4666 6667 7663 8683
1249 3220 4852 6739 7671 8729

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 673289
2nd Prize Rs.7000/- 40909
3rd Prize Rs.3500/-
17511 27753 30953 43355 50417
58393 87771 89599 93227 96995
4th Prize Rs.200/-
0001 0295 0530 2900 3359 5344 7114
8575 8675 9551
5th Prize Rs.100/-
1802 1972 2125 3100 5511 6182 7036
8214 8906 9423
6th Prize Rs.50/-
0192 1139 3380 5097 6077 7179 9087
0220 1343 3554 5098 6115 7499 9164
0233 1454 3558 5156 6184 7949 9203
0251 1614 3654 5168 6198 8071 9312
0318 1645 3835 5227 6257 8098 9424
0355 2239 4009 5232 6444 8133 9465
0569 2458 4285 5242 6562 8168 9630
0572 2472 4354 5324 6653 8274 9788
0687 2740 4565 5483 6667 8315 9893
0790 2776 4791 5575 6765 8397 9930
0801 2803 4807 5647 6769 8407
0955 2996 4838 5785 6877 8538
1101 3102 4930 5800 6909 8565
1123 3243 4984 5843 7043 8603
1138 3345 5083 5876 7159 8636

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:04/12/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 732274
2nd Prize Rs.7000/- 21562
3rd Prize Rs.3500/-
06641 19790 36977 71190 71931
76821 79724 88876 94765 97256
4th Prize Rs.200/-
1927 3823 5113 5676 5822 7117 7283
8914 9153 9330
5th Prize Rs.100/-
0419 0864 2376 2707 3424 5418 7718
8541 8654 9300
6th Prize Rs.50/-
0022 1471 3247 4543 6138 7174 8931
0075 1522 3295 4693 6154 7176 9077
0183 1565 3305 4708 6265 7196 9256
0236 1612 3317 4744 6307 7498 9542
0405 2420 3504 4770 6317 7752 9615
0410 2553 3782 4801 6551 7767 9621
0660 2673 3848 4852 6653 7834 9690
0752 2716 3953 5032 6722 7840 9791
0777 2845 4004 5093 6792 8107 9819
0790 2870 4265 5250 6978 8186 9849
0944 3117 4272 5266 7013 8330
0997 3135 4428 5450 7033 8695
1006 3175 4444 5479 7034 8745
1215 3228 4474 5603 7040 8827
1262 3232 4536 5872 7058 8901

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 578513
2nd Prize Rs.7000/- 56980
3rd Prize Rs.3500/-
11613 12222 12423 27133 39970
49493 70868 77846 80411 89980
4th Prize Rs.200/-
1358 1391 1504 3693 5223 5941 7415
7713 8055 9833
5th Prize Rs.100/-
0760 2292 2876 3120 4038 5765 5821
6108 6937 9611
6th Prize Rs.50/-
0129 1399 3193 4523 6100 7798 8617
0134 1506 3508 4551 6109 7802 8674
0143 1563 3509 4587 6137 7821 8698
0211 1742 3520 4666 6168 7874 9154
0286 1776 3573 4775 6290 7967 9179
0374 1914 3623 5057 6421 7999 9577
0381 2070 3854 5205 6591 8059 9676
0412 2123 3937 5212 6861 8134 9688
0425 2136 3965 5393 7303 8243 9830
0692 2266 4087 5708 7374 8390 9875
0732 2542 4134 5796 7493 8401
0832 2685 4270 5930 7695 8468
1024 3050 4361 5949 7732 8480
1052 3145 4364 6004 7775 8484
1384 3171 4465 6031 7796 8519

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:04/12/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 764336
2nd Prize Rs.7000/- 22984
3rd Prize Rs.3500/-
05685 10557 27231 37565 44430
50832 78169 80303 89851 94136
4th Prize Rs.200/-
0885 2406 4187 5384 6428 6607 7943
8224 8794 9402
5th Prize Rs.100/-
1182 2137 4190 5000 5298 5912 6088
7876 8072 8571
6th Prize Rs.50/-
0004 1154 3475 5411 6021 7881 9219
0101 1787 3825 5567 6113 7893 9366
0108 1803 3868 5620 6159 7965 9420
0161 1845 3937 5640 6201 8048 9633
0233 1884 4129 5670 6206 8086 9690
0304 1940 4245 5765 6249 8263 9746
0360 1962 4328 5769 6327 8315 9766
0379 2141 4458 5781 6385 8490 9774
0519 2210 4462 5851 6489 8558 9801
0617 2265 4759 5858 6588 8666 9901
0654 2609 4765 5865 7091 8682
0727 2636 4946 5888 7128 8795
0899 2966 5259 5967 7424 8849
0951 2973 5383 5968 7515 9081
1052 3002 5399 5977 7824 9195

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 132601
2nd Prize Rs.7000/- 43641
3rd Prize Rs.3500/-
00930 20000 23987 24860 30321
67176 68763 69260 78589 83113
4th Prize Rs.200/-
1318 1637 2187 2227 4353 5399 7928
8435 9157 9768
5th Prize Rs.100/-
0863 1781 1988 2120 2364 5890 6215
6246 7508 8933
6th Prize Rs.50/-
0014 1433 2633 4426 6253 7620 9332
0054 1445 2655 4503 6289 7848 9402
0065 1491 2743 4547 6352 8279 9679
0261 1631 3002 4652 6585 8364 9699
0438 1973 3538 4838 6687 8673 9716
0703 2000 3584 4928 6768 8702 9724
0763 2009 3602 4939 6830 8709 9732
0811 2029 3619 4981 6831 8783 9738
0821 2105 3743 4999 7216 8938 9772
0832 2224 3857 5038 7279 8950 9825
0925 2424 4014 5555 7400 9004
1105 2458 4135 5755 7433 9066
1143 2470 4282 6103 7499 9090
1157 2477 4321 6201 7519 9173
1269 2602 4378 6216 7605 9286

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:04/12/22

SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 386421
2nd Prize Rs.7000/- 75319
3rd Prize Rs.3500/-
18525 18934 29236 31163 42321
53726 64747 75810 86959 97284
4th Prize Rs.200/-
0062 0500 1012 1167 4520 5349 7953
8454 8676 9351
5th Prize Rs.100/-
2906 3077 4976 5348 5667 7749 7945
8019 8807 9809
6th Prize Rs.50/-
0027 1009 2892 4844 6268 7132 9171
0100 1271 3002 4974 6468 7266 9311
0140 1290 3253 5016 6469 7397 9345
0209 1349 3288 5072 6514 7455 9465
0260 1571 3364 5159 6590 7459 9508
0275 1634 3673 5419 6644 7783 9730
0285 1674 3842 5432 6669 7831 9818
0444 1870 4003 5512 6679 7862 9972
0643 1930 4062 5618 6711 7871 9976
0654 2019 4247 5657 6767 7970 9991
0688 2447 4338 5669 6841 8449
0735 2453 4413 5757 6880 8608
0801 2457 4479 5812 6897 8610
0835 2622 4598 5959 6998 8804
0969 2730 4631 5997 7064 9115

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 685518
2nd Prize Rs.7000/- 41650
3rd Prize Rs.3500/-
17501 28569 39351 39755 41169
52737 63789 74543 85948 96274
4th Prize Rs.200/-
0114 1801 2104 2952 3330 5177 6196
6521 6681 9060
5th Prize Rs.100/-
0828 2608 2944 3364 3837 4058 6539
6713 6981 7067
6th Prize Rs.50/-
0069 0967 2635 4002 5490 6891 8513
0096 0989 2788 4197 5507 6929 8641
0139 1076 2791 4277 5557 6953 8697
0202 1249 2815 4326 5583 6957 9167
0266 1253 2907 4387 5893 7022 9226
0285 1436 2932 4478 5896 7059 9385
0478 1446 3011 4582 6040 7204 9756
0510 1713 3136 4647 6238 7526 9892
0664 1729 3180 4722 6392 7610 9936
0738 1793 3389 4790 6577 7655 9943
0780 1804 3623 5050 6578 7929
0915 1869 3683 5054 6621 7959
0921 2166 3923 5205 6766 7995
0943 2397 3941 5303 6814 8071
0955 2545 3959 5350 6877 8183



ఆదివారం మహబూబ్‌నగర్‌లో కొత్త కలెక్టరేట్‌ను ప్రారంభించి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి తదితరులు

## దొంగల్ని పట్టాం.. జైల్లో పెట్టాం

≫ ఇవ్వాలో బాగా తెలుసునని ఆయన అన్నారు. చేసేటోళ్లను చేయనివ్వకుండా కాళ్లమధ్యలో కట్టెలు పెట్టి తమ అసమర్ధతతను చాటుకుంటున్న మోదీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు. తెలంగాణలో రైతు దర్జాగా బ్రతకాలనే లక్ష్యంతోనే రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాలు రైతులకు ఎరువులు ఇవ్వలేని పరిస్థితిని చూడలేదా అని ఆయన ప్రశ్నించారు. పోలీసుల పహారాలో ఎరువులు పంచిన ఘనత గత ప్రభుత్వాలకే దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విచ్చిన్నం చేయాలని ఢిల్లీ నుండి వచ్చిన దొంగలను పట్టి జైల్లో పెట్టామని సీఎం బీజేపీ నేతలపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని గత 8ఏళ్ల క్రితమే టీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే నేటికి వాల్మీకుల రిజర్వేషన్ పై కేంద్ర ప్రభుత్వం నోరు మెదపడం లేదని అన్నారు. అభివృద్ధిలో వెనక పడి వలసల జిల్లాగా పేరొందిన పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమని దరిద్రాన్ని తరిమేలా ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను మంజూరు చేసి తెలంగాణ ప్రాంత విద్యార్థులను ఉన్నత విద్య అందించిన చరిత్ర తెలంగాణ సర్కారుకే దక్కిందని అన్నారు. ఢిల్లీ కేంద్రంగా మోదీ నాయకత్వంలో అసమర్ధత బీజేపీ పాలన కొనసాగుతుందని ఆయన మండిపడ్డారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణ జరుగుతుందని మంచినీళ్ల పథకం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రదాని సొంత రాష్ట్రమైన గుజరాత్ లో కూడా తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి అమలు కావడం లేదని ప్రదానికి దమ్ముంటే తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలను గుజరాత్ లో అమలుచేయాలని సీఎం సవాల్ విసిరాడు. ప్రధానమంత్రి స్వయంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలదోస్తామని పేర్కొనడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అని అన్నారు. ఈ ప్రజాస్వామ్యమేనా ప్రజలు కోరుకున్నదని ప్రధానిని కేసీఆర్ ప్రశ్నించారు. తమరికి ఓట్లు వేసినట్లుగా టీఆర్ఎస్ పార్టీ కి ఓట్టు వేసి ప్రజలు అధికారం కట్టబెట్టలేదా అని ప్రశ్నించారు. ప్రైవేటు గద్దలకు దేశాన్ని అమ్మాలని చూస్తున్న మోదీ పట్ల దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని నాకెందుకులే అనుకుంటే పెద్దఎత్తున ప్రజలు నష్టపోతారని కేసీఆర్ పేర్కొన్నారు. పాలమూరు ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు రూపొందించుకున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ఇప్పటికే 90% పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభించి పాలమూరు-రంగారెడ్డి ని పూర్తి చేస్తామన్నారు. దళితబంధు పథకాన్ని అన్ని నియోజకవర్గాల్లో పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో లబ్దిదారుల ఎంపిక జరగాలని ఆయన సూచించారు. అలాగే ఖాళీ జాగాలు ఉన్నవారికి సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.3లక్షలను మంజూరు చేయనుందని పాలమూరు జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి వెయ్యి ఇండ్లు మంజూరు చేయనున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. 14 నియోజకవర్గాలకు రూ.220 కోట్ల ఏసీడీఎఫ్ నిధులను మంజూరు చేస్తామని సీఎం తెలిపారు. యాదవులకు గొర్రెల పంపిణీ పథకం కొనసాగుతుందని గుర్తు చేశారు. జాతీయ రాజకీయాల్లో కూడా చురుకైనా పాత్ర పోషించాలని తెలంగాణ తో పాటు దేశం కూడా బాగుపడితేనే అందరం బాగుంటామని దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ క్రియాశీలక పాత్ర పోషించేందుకు అందరు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. త్వరలోనే అచ్చంపేట నియోజకవర్గంలో కూడా పర్యటిస్తానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బహిరంగ సభలో ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, పారల్మెంట్ సభ్యులు మణ్యా శ్రీనివాస్ రెడ్డి, పి.రాములు, ప్రభుత్వ విఫ్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్సీలు వాణి సురభిదేవి, కూచకుళ్ల దామోదర్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, శాసన సభ్యులు లక్ష్మా రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, జైపాల్ యాదవ్, బీరం హర్షవర్ధర్ రెడ్డి, బీసీసీబీ డైరెక్టర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**5-12-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి జ్యేష్ఠ
త్రయోదశి ఉ.06-24; అశ్విని ఉ.08-25
వర్జ్యం సా.06-23 ల 08-02
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12; మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** గృహ రుణాలు మంజూరు. చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు.

**మిథునం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. శత్రువులు మిత్రులవుతారు.

**కర్కాటకం:** ఆదాయానికి మించిన ఖర్చులు ఉంటాయి. శుభ వార్తలు వింటారు.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. వ్యాపారులకు పోటీ అధికం.

**కన్య:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**తుల:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**వృశ్చికం:** చిన్ననాటి మిత్రులకు ఆర్థిక చేయూతనిస్తారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** విద్యార్థులకు అధిక శ్రమ. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**మకరం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. వృధా ఖర్చులుంటాయి.

**కుంభం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఆర్థిక ఇబ్బందులుంటాయి. గృహ ప్రాప్తి.

**మీనం:** ఉద్యోగులకు స్థాన చలనం. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## శీతాకాల పార్లమెంటు

≫ సభల అనుమతి అవ సరం అవుతుంది. అన్నింటికంటే మొత్తం బిల్లుల్లో ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ సవరణ వ్యవ స్థకే ప్రాధాన్యం ఉంది. ఎలక్ట్రానిక్ వ్యవస్థలతో సమాచార మార్పిడి, సందేశాల జారీ వంటి వాటితోపాటు షోకాజ్, విచారణ, వ్యతిరేకత వంటి వాటితో పాటు ట్రేడ్‌మార్క్ దరఖాస్తును సత్వరమే పరిశీలించి ఆమోదించేందుకువీలుగా ఈ చట్టానికి మార్పు లను కేంద్రం తెచ్చింది. ఇక బహుళ రాష్ట్రాల సహకార సొసైటీ లసవరణ బిల్లును కూడా తెస్తున్నారు. సుపరిపాలన, పారదర్శకత ను పెంచి బాధ్యతను మరింతగా పెంచేందుకు ఈ బిల్లు నిర్ణయించింది. అలాగే వాటి ఎన్నికల ప్రక్రియను కూడా సంస్కరించేందుకు నిర్ణయిం చింది. పర్యవేక్షణ యంత్రాంగాన్ని మరింత ఆధు నీకరించి సంస్థల్లో సరళీకృత వ్యాపార శైలిని ప్రవేశపెట్టాలని కొత్త బిల్లును తెస్తోంది. ఇక రిపీలింగ్ అండ్ అమెండింగ్‌బిల్ 2022 బిల్లులో కాలం చెల్లిన, నిష్ప్రయోజన బిల్లులను చట్టాలను రద్దుచేసేందుకు ఈ బిల్లును కూడా ప్రవేశపెడతారు. లోక్‌సభ సచివాలయం తన షెడ్యూలులో బయోవైవిధ్య సవరణ బిల్లు, మధ్యవర్తిత్వం బిల్లు, యాంటీ మారిటైమ్‌పైరసీ బిల్లును కూడా చర్చలకు తెస్తారు. మొత్తం 16 బిల్లులను ఆమోదింపచేసుకోవాలని అధికార పక్షం ఇప్పటికేనిర్ణయించింది.

## నేడు గుజరాత్‌లో రెండో విడత పోలింగ్

≫ విడత ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో మొత్తం 2 కోట్ల 51 లక్షలమంది ఓటర్లున్నారు. వీరిలో మహిళలు కోటీ 22 లక్షలు కాగా, పురుష ఓటర్ల సంఖ్య కోటీ 29 లక్షలు. పోలింగ్ కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేసింది. 14,975 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. 1,13,325 మంది సిబ్బంది పోలింగ్ నిర్వహణ కోసం పని చేయనున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ మొదలై, సాయంత్రం 5 గంటలకు ముగియనున్నది.
రెండో విడత ఎన్నికలు జరుగుతున్న 93 స్థానాల్లో..బిజెపి, ఆమ్ ఆద్మీ పార్టీ మొత్తం స్థానాలకు తమతమ అభ్యర్థులను నిలబెట్టాయి. కాంగ్రెస్ 90 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలపగా, దాని మిత్రపక్షం ఎన్‌సిపి రెండు స్థానాల్లో పోటీ చేస్తోంది. భారతీయ ట్రైబల్ పార్టీ(బిటిపి) 12 స్థానాల్లో, బిఎస్‌పి 44 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టాయి. మరోవైపు 285మంది స్వతంత్రులు రెండో విడత ఎన్నికల బరిలో నిలిచారు. గుజరాత్‌లో మొత్తం 182 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా..89 స్థానాలకు మొదటి విడత పోలింగ్ ఈ నెల 1న నిర్వహించారు. 63.31 శాతం ఓటింగ్ నమోదైంది. ఓట్ల లెక్కింపు ఈ నెల 8న జరగనున్నది. అదేరోజు హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా వెలువడనున్నాయి.

# చివరి అంకానికి చేరిన పోలీసు భర్తీలు

- కీలకంగా మారిన 1,600 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందెం
- నాలుగున్నర లక్షల మంది అభ్యర్థుల్లో ఎందరు ముందజ వేస్తారో?

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** పోలీసు శాఖతోపాటు అబ్కారీ, రవాణా విభాగాల్లో ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు జరుగుతున్న భర్తీలు చివరి అం కానికి చేరుకున్నాయి. ఇప్పటి వరకు దరఖాస్తుల స్వీకరణ, అర్హత పరీక్షల నిర్వహణలో పోలీసు నియామక మండలి విజయం సాధించగా మూడవ అంకం, కీలకమైన ప రుగు పందెం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల ఎనిమిదవ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ముందుగా ప్రకటించిన కేంద్రాలలో పురుష అభ్యర్థులకు 1600 మీటర్లు (ఒక మైలు దూరం), మహిళా అభ్యర్థులకు 800 మీటర్లు (అర మైలు) పరుగు పందెం నిర్వహించనున్నారు. ఈ పరుగు పందాలలో నిర్ణీత సమయంలో ఉత్తీర్ణులైన వారే తదుపరి పరీక్షలకు ఎంపికవుతారు. పరుగు పందెంలో ఏ మాత్రం ఆలస్యమయినా అంతే సంగతులు. మొత్తం మీద ఎస్ఐ, కానిస్టేబుల్ తత్స మాన పోస్టుల కు అర్హత పరీక్షలో విజయం సాధించిన నాలుగున్నర లక్షల మంది అభ్యర్థులు పరుగు పందెంలో తమ అదృష్టాన్ని పరీక్షించు కోనున్నారు. పోలీసు ఉన్నతాధికారుల అంచనా ప్రకారం ఈ పరుగు పందెంలో 40 నుంచి 50 శాతం వరకు ఉత్తీర్ణులయ్యే అవకాశం వుంది.

పోలీసు శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు సర్కారు ఈసారి చేబడుతున్న భర్తీలు కొంత చిత్రంగా వుండడం విశేషం. త్రివిధ దళాలతో పాటు పారా మిలటరీ బలగాల్లో నిర్వహించే భర్తీల తరహాలో తొలిసారి పోలీసు శాఖలో ఈ తరహాలో భర్తీలు చేబట్టనుండడం గమనార్హం. చాలా కాలం క్రితం పోలీసు శాఖలో కొలు వుల కోసం ఐదు కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించడం తెలిసిందే. 25 నిమిషాల వ్యవధిలో ఈ పరుగు పందాన్ని పూర్తి చేసిన వారికే కొలువులు ఇవ్వడం విదిత మే. అయితే పరుగు పందెంలో పాల్గొన్న అనేక మంది సరైన ప్రణాళిక లేక చనిపోవడం, అనారోగ్యంతో చాలా కాలం పాటు ఆసుపత్రుల పాలవడం తెలిసిందే. దీనిపై విమర్శలు రావడంతో ఉమ్మడి ఎపి హయాం లోనే ఈ తరహా భర్తీలకు సర్కారు స్వస్తి పలికింది. దీని స్థానంలో ఇదివరకు వున్నట్లుగా మొదట అభ్యర్థుల కోసం అర్హత పరీక్షలు ఆ తరువాత ఎత్తు, ఛాతి కొలతలు, దీని తరువాత ఐదు అంశాలలో క్రీడలకు సంబంధించిన పోటీలు వుండేవి. అర్హత పరీక్షలో గెలుపొందిన వారు ఎత్తు కొలతల్లో విజయం సాధించిన తరువాత క్రీడలకు సంబంధించిన పోటీలు వుండేవి. ఇందులో ఐదింటికి మూడింటిలో విజయం సాధించాల్సి



వుండేది. ఇందులో 100, 800 మీటర్ల పరుగు పందాలలో తప్పనిసరిగా విజయం సాధించాల్సి వుండేది. దీని తరువాత వీటిలో విజయం సాధించిన వారికి చివరగా రాత పరీక్ష నిర్వహించే వారు. ఈ పరీక్షలో విజయం సాధించిన వారికి మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు వచ్చేవి. ఇప్పటి వరకు పోలీసు భర్తీలలో జరిగిన ప్రక్రియ ఇది. అయితే ఈసారి జరుగు తున్న భర్తీలు దీనికి భిన్నంగా రక్షణ, పారా మిలటరీ బలగాలలో వున్నట్లుగా మొదట పురుషులకు 1600 మీటర్లు, మహిళలకు 800 మీటర్లు పరుగు పందెం పోటీలు నిర్వహించనున్నారు. ఈ పరుగు పందెంలో అభ్యర్థులు నిర్ణీత సమయంలో ఉత్తీర్ణులు కావాల్సి వుంది. ఒకవేళ ఇందులో విజయం సాధించలేని వారు తదుపరి నిర్వహి ంచే ఎత్తు కొలతలు, క్రీడలలకు సంబంధించి మూడు అంశాల పోటీలకు ఎంపిక అవరు. ఒక రకంగా చెప్పాలంటే పోలీసు భర్తీలో ఈ నెల ఎనిమిదవ తేదీ నుంచి మొద లవుతున్న పరుగు పందెం పోటీలు ఎంతో కీలకం కానున్నాయి. ఈ పరుగు పందెంలో గెలుపొందేందుకు అభ్యర్థులు కొన్ని రోజులుగా తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే ఈ పోటీలో పాల్గొంటున్న అభ్యర్థులకు ఒక విషయంలో కొంత సౌలభ్యం వుండడం గమనార్హం. రక్షణ, పారా మిలటరీ తరహాలో వున్నట్లుగా కాకుండా పరుగు పందా న్ని పూర్తి చేసేందుకు అదనపు సమయాన్ని ఇచ్చారు. కాగా పోలీసు భర్తీలకు సంబంధించి ఎస్ఐ తత్సమాన పోస్టులకు లక్షా 1052 మంది అభ్యర్థులు, కానిస్టేబుల్ త త్సమాన పోస్టులకు లక్షా 76 వేల 370 మంది, అబ్కారీ కొలువులకు లక్షా ఆరువేల 272 మంది, రవాణా శాఖలో కానిస్టేబుల్ పోస్టులకు 17,172 మంది పరుగు పందెంలో పాల్గొనున్నారు. ఇదే సమయంలో పోలీసు శాఖలో టెక్నికల్ విభాగంలోని పోస్టులకు నాలుగు లక్షల 63 వేల 970 మంది పరుగు పందెంలో పాల్గొనున్నా రు. అయితే మొత్తం అభ్యర్థుల్లో చాలా మంది ఒకటికి మించిన పోస్టులకు దరఖాస్తు చేయడంతో ఈ సంఖ్య నాలుగున్నర లక్షలకు కాస్త అటుఇటుగా వుంటుందని అంచ నా. ఇందులో 90 నుంచి 95 శాతం మంది వరకు పరుగు పందెంలో పాల్గొనే వీలుందని అధికారులు అంటున్నారు.

### మైలు, అరమైలు పోటీలో ఎంతమంది విజయం సాధిస్తారో?

ఇదిలావుండగా పోలీసు భర్తీలో మూడో అంకంగా ఈ నెల ఎనిమిదవ తేదీ నుంచి జరగనున్న మైలు, అరమైలు పరుగు పందెంలో నాలుగున్నర లక్షల మందికి పై గా పాల్గొనున్నా ఇందులో రమారమి 50 శాతంలోపు మాత్రమే విజయం సాధించే అవకాశాలున్నాయి. మామూలుగా మైలు, అరమైలు దూరం పరుగెత్తడంలో ప్రావీ ణ్యం వుండాలి. ఈ విషయంలో నైపుణ్యం కలిగిన కోచ్‌ల వద్ద శిక్షణ తీసుకోవాల్సి వుంది. ఆదరబాదరగా పరుగెత్తితే మొదటికే మోసం వచ్చే ప్రమాదం వుంది. ఈ త రహా పరుగు పందెంలో పాల్గొన్న అనేక మంది గతంలో మరణించడం లేదా అనారోగ్యానికి గురై ఆసుపత్రుల పాలైన ఉదంతాలు వుండడంతో శిక్షణ లేకుండా పోటీల కు వెళ్లడం మంచిది కాదని కోచ్‌లు చెబుతున్నారు. ఇక మైలు, అరమైలు పరుగు పందెంలో గెలెపొందిన వారు ఆ తరువాత ఎత్తు కొలతల్లో విజయం సాధించాల్సి వు ంది. దీని తరువాత మూడు క్రీడా విభాగాల్లో గెలుపొందాల్సి వుంది. వీటి తరువాత రాత పరీక్ష వుంటుంది. ఈ రాత పరీక్ష వచ్చే సరికి నాలుగున్నర లక్షల మంది వరకు వున్న అభ్యర్థుల సంఖ్య లక్షా 50 వేల నుంచి లక్షా 70 వేల వరకు వుండే అవకాశాలున్నాయి.



భారత్ జోడో యాత్రలో పాల్గొన్నందుకు

## గిరిజన ఉపాధ్యాయుడి సస్పెన్షన్!

**భోపాల్, డిసెంబరు 4 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో పాల్గొన్నందుకు ఓ గిరిజన ఉపాధ్యాయుడిని మధ్యప్రదేశ్ లోని బిజెపి ప్రభుత్వం సస్పెండ్ చేసింది. రాజేశ్ కన్నోజె అనే గిరిజన ఉపాధ్యాయుడు బర్వానీ జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. నవంబర్ 24న ఖాండ్వాలో రాహుల్‌తోపాటు ప్రియాంక పాల్గొన్న యాత్ర సందర్భంగా కొందరు గిరిజన నేతలతోపాటు రాజేశ్ అక్కడికి వెళ్లారు. గిరిజనుల హక్కుల గురించి వారు రాహుల్‌కు వినతిపత్రం అందించారు. రాహుల్‌తో యాత్రలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా రాహు ల్‌కు రాజేశ్ విల్లు, బాణం గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆ మరుసటి రోజే(నవంబర్ 25న) రాజేశ్‌ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. సర్వీస్ నిబంధనలు ఉల్లంఘించి ఓ రాజకీయ ర్యాలీలో పాల్గొన్నందున రాజేశ్‌ను సస్పెండ్ చేసినట్లు గిరిజనశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఎస్ రఘువంశీ తెలిపారు. 48 ఏళ్ల రాజేశ్ 1997 నుంచి ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. తాను రెండు దశాబ్దాలుగా గిరిజనుల హక్కుల కోసం పని చేస్తున్నానని రాజేశ్ తెలిపారు. అణగారిన వర్గాల తరఫున తన గొంతు వినిపిస్తున్నాను. కానీ, తాను ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందీ కలిగించలేదని ఆయన అన్నారు. రాజేశ్‌ను సస్పెండ్ చేయడంపై మధ్యప్రదేశ్‌లోని కాంగ్రెస్ నేతలు స్పందించారు. శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ శాఖలకు హాజరయ్యేందుకు ఉద్యోగులను అనుమతిస్తున్నదని, అలాంటపుడు రాహుల్ చేపట్టిన యాత్రలో పాల్గొంటే తప్పేమిటని కాంగ్రెస్ మీడియా చైర్‌పర్సన్ కెకె మిశ్రా ప్రశ్నించారు.

నక్సలైట్ల నుంచి జప్తు చేసిన ఆయుధాల్లో

## అమెరికాలో తయారైన తుపాకులు

**రాయ్‌పూర్, డిసెంబరు 4 :** ఇటీవల నక్సలైట్లతో జరిగిన ఎదురుకాల్పుల సందర్భంగా చనిపోయిన నక్సలైట్ల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాల్లో అమెరికాలో తయారైనవి ఉన్నట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. ఇటీవల బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టులకూ మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు నక్సలైట్లు మృతి చెందారు. దాదాపు 40 నిమిషాలపాటు జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్ట్ డివిజనల్ కమిటీ



సభ్యుడు మోహన్‌కడ్తి(40), మట్వారా ఎల్ఓఎస్ సభ్యుడు రమేశ్(32), మహిళా మావోయిస్ట్ సుమిత్ర(28), మరో మహిళ మృతి చెందారు. ఆ సందర్భంగా ఘటనాస్థలం నుంచి మావోయిస్ట్‌ల మృతదేహాలతోపాటు నాలుగు ఆయుధాలు, పేలుడు సామగ్రి, కిట్ బ్యాగులు, విప్లవ సాహిత్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒకటి అమెరికాలో తయారైన ఎం 1 కార్బైన్ తుపాకీ ఉన్నదని పోలీసులు తెలిపారు. బ్యారెల్ చిన్నగా ఉండటంతో ఇతర అసాల్ట్ రైఫిళ్లతో పోలిస్తే దీని నిర్వహణ సులభమని పోలీసులు పేర్కొన్నారు. తుపాకీపై ఉన్న సీరియల్ నెంబర్ ఆధారంగా నక్సలైట్లు దీన్ని ఎక్కడి నుంచి సమకూర్చుకున్నారో తెలుసుకునే వీలున్నదని వారు తెలిపారు. ఈ తరహా తుపాకుల్ని అమెరికా సైన్యం రెండో ప్రపంచ యుద్ధం, వియత్నాం, కొరియన్ యుద్ధంలో ఉపయోగించింది. అయితే, నక్సలైట్ల దగ్గర విదేశీ ఆయుధాలు దొరకడం కొత్తేమీకాదు. 2011, 2014ల్లోనూ మేడిన్ యుఎస్ఎ అని రాసి ఉన్న 7.65 ఎంఎం ఆటోమేటిక్ పిస్టళ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే సుక్మా జిల్లాలో 2018లో జరిగిన ఎదురుకాల్పుల్లో మేడిన్ జర్మనీ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

## మహిళపై లైంగిక దాడి.. హింస

ముగ్గురి కోసం పోలీసుల గాలింపు

**ముంబయి, డిసెంబరు 4:** ముంబయి మహానగరంలోని కుర్లా ప్రాంతంలో 42 ఏళ్ల మహిళపై ముగ్గురు దుండగులు సామూహిక అత్యాచారంచేసారు. అంతటితో ఆగకుండా ఆమె ప్రైవేటు భాగాలను రకరకాలుగా హింసించారు. సిగరెట్లతో కాల్చడంతోపాటు పదునైన ఆయుధంతో ఆమె ఛాతి, మోచేతులపై



గాయాలుచేసి మొత్తం సంఘటనను విడియోతీసి పోలీసులకు చెపితే సోషల్‌మీడియాలో పెడతామని హెచ్చరించారు. కుర్లాప్రాంతంలోజరిగిన ఈ సంఘటన ఆప్రాంతంలో తీవ్ర ఆందోళనను రేకెత్తించింది. బాధితురాలు, నిందితులు ఒకే ప్రాంతానికి చెందినవారని పోలీసులు తెలిపారు. ఒకరితర్వాత ఒకరు ఆమపై లైంగికదాడికి పాల్పడి ఆపై అసహజ లైంగికదాడిని కూడా నిర్వహించినట్లు ఆమె వాపోయింది. ఈ మొత్తం సంఘటనను దురాగతాన్ని తన పొరుగువారికి ఆమె వివరించి భోరున ఏడ్చింది. వారికి పరిచయం ఉన్న ఒక ఎ న్‌జిఒ వద్దకు వెళ్లడంతో పోలీసులు కేసునమోదుచేసారు. కుర్లాపోలీసులు వారిపై సామూహిక అత్యాచారం, అసహజ శృంగారం, పదునైన ఆయుధంతో ఉద్దేశ్యపూర్వకంగా దాడిచేయడం వంటి సెక్షన్లు నమోదుచేసారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసారు.

## సింగరేణికి కోల్ బ్లాక్‌లను రిజర్వ్ చేయండి

- ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పాలి: ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** మైన్స్ అండ్ మినరల్స్ యాక్ట్ 1957 సెక్షన్ 17ఏ/11ఏ ప్రకారం సింగరేణి సంస్థకు ఓపెన్ టెండర్‌తో సంబంధం లేకుండా కోల్ బ్లాక్స్‌ను రిజర్వ్ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందని, ఈమేరకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ అండర్ గ్రౌండ్ అండ్ ఓపెన్ కాస్ట్ కోల్‌మైన్స్‌ను గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్(జీవీసిఎఫ్) పరిధిలో కలిగి ఉందని, మైన్స్ అండ్ మినరల్స్ యాక్ట్ 1957 సెక్షన్ 17ఏ/11ఏ ప్రకారం గోదావరి వ్యాలీ కోల్‌ఫీల్డ్ పరిధిలో కానీ ఇతర ప్రాంతాల్లో కానీ సింగరేణి సంస్థకు కోల్‌బ్లాక్స్‌ను రిజర్వ్ చేసే అవకాశం ఉన్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వినోద్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్ పరిధిలో ఉన్న కళ్యాణఖని, కోయలగూడెం, శ్రావణపల్లి, సత్తుపలి కోల్ బ్లాక్స్‌ను సింగరేణి సంస్థకు కేటాయించాల్సి ఉన్నా.... కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే సింగరేణి సంస్థ విజ్ఞప్తిని పట్టించుకోవడం లేదని, పైగా కోయలగూడెం కోల్‌బ్లాక్‌ను ఇప్పటికే వేలం వేసి ప్రైవేటు సంస్థకు అప్పగించింది అని వినోద్‌కుమార్ తెలిపారు. చట్టం ప్రకారం తాము కోల్ బ్లాకులను వేలం వేస్తున్నామని, బహిరంగ వేలంలో ప్రైవేటు కార్పొరేట్ సంస్థలతో సింగరేణి సంస్థ పోటీ పడి బొగ్గు గనుల బ్లాకును దక్కించుకోవాలని కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అటు పార్లమెంట్ నిండు సభలో, ఇటు బహిరంగ ప్రకటన ద్వారా పదేపదే చెబుతున్నారని,దానికి నిదర్శనంగా తాజా టెండర్ షెడ్యూల్ ప్రక్రియ అని,దీనికి వంత పాడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణిని ప్రైవేటుపరం చేయని ఒకవైపు చెబుతూనే దేశంలోని బొగ్గు గలను బ్లాక్‌లను వేలం వేస్తూ టెండర్ ప్రక్రియను ప్రారంభించిందని ఆయన ఆరోపించారు.

## బండి సంజయ్ త్వరలో బస్సుయాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు త్వరలో అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో బిజెపి రాష్ట్ర నాయకత్వం అందుకు అనుగుణంగా వ్యూహాలను పదును పెడుతోంది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా పార్టీని పూర్తిగా సన్నద్ధంగా ఉంచేలా పార్టీ శ్రేణులను సంసిద్ధం చేస్తోంది. ఇదే సమయంలో ముందస్తు ఎన్నికలొస్తే ప్రజా సంగ్రామ యాత్ర పరిస్థితి ఏమిటనే అంశంపైనా పార్టీ నాయకత్వం కసరత్తు చేస్తోంది. ఒకవేళ అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళితే... పాదయాత్రకు సమయం సరిపోయే అవకాశం లేనందున పాదయాత్రకు బదులుగా బస్సు యాత్ర చేపట్టే అంశంపై కమలదళం కసరత్తు మొదలు పెట్టింది. ముందస్తు ఎన్నికల నేపథ్యంలో బస్సు యాత్ర పేరుతో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేసేందుకు బిజెపి రాష్ట్ర నాయకత్వం కసరత్తు చేస్తోంది. బండి సంజయ్ అతి త్వరలో బస్సు యాత్రకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరోవైపు ఐదో విడత ప్రజా సంగ్రామయాత్ర ముగిసిన వెంటనే నాలుగు రోజులు విరామం ఇచ్చి 6వ విడత ప్రజా సంగ్రామ యాత్రకు బండి సంజయ్ సిద్ధమవుతారని పార్టీ వర్గాల సమాచారం. ఈసారి హైదరాబాద్ జంట నగరాల పరిధిలో పాదయాత్ర చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జంట నగరాల పరిదిలో 10 రోజుల పాటు పాదయాత్ర కొనసాగించేలా పాదయాత్ర ప్రముఖ్ గంగిడి మనోహార్‌రెడ్డి రూట్ మ్యాప్ ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. అనంతరం 7వ విడత పాదయాత్ర చేయకుండా ఈసారి బస్సు యాత్ర నిర్వహించాలని ఆలోచిస్తున్నారు. సంక్రాంతి తర్వాత బస్సు యాత్ర చేపట్టనున్నారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను చుట్టి రావడమే లక్ష్యంగా బస్ యాత్ర నిర్వహించేలా రూట్ మ్యాప్ రెడీ చేస్తున్నారు. 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగిసేలోగా ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖ్యనేతలతో బండి సంజయ్ సమీక్షలు పూర్తి చేయనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన సోమ,మంగళవారాల్లో బిజెపి జాతీయ పదాధికారుల సమావేశం జరుగనుంది. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి డికె అరుణ, ఎంపి లక్ష్మణ్, సీనియర్ నేతలు మురళీధర్‌రావు,పొంగులేటి సుధాకర్‌రెడ్డి హాజరు కానున్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్ బిజీగా ఉండటంతో ఈ సమావేశానికి హాజరు కావడం లేదు. ఇక గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ముగుస్తున్న నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలపై బిజెపి అధిష్ఠానం ఫోకస్ పెట్టింది. ప్రత్యేకంగా తెలంగాణ రాజకీయాల మీదే బిజెపి ఎక్కువ దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

> తెలంగాణలో బిజెపి ముందస్తు వ్యూహం
> 6వ సంగ్రామ యాత్ర జంటనగరాల్లోనే..

ఇస్లాంలోకి మారిన వ్యక్తిని

## హిందువుల్లోని బిసి కులంగా పరిగణించలేం

మద్రాస్ హైకోర్టు

**చెన్నై, డిసెంబరు 4:** ఇస్లాం మతం స్వీక రించిన వ్యక్తిని హిం దువులలోని వెనక‌బడిన కులానికి చెందిన వ్యక్తిగా పరి గణించలేమని మ ద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. అక్బర్ అలీ అనే వ్యక్తి 2008లో ఇస్లాంలోకి మారాడు. అతడు అప్పటి వరకూ హిందూ మతంలోని ఎంబిసి వర్గానికి చెందినవాడు. మతం మారడానికి ముందు అతని పేరు వేరుగా ఉండేది. ఇస్లాంలోకి మారిన తర్వాత అక్బర్ అలీగా మార్చుకున్నాడు.

అక్బర్ అలీ ఇటీవల తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 2 పోస్టుకు దరఖాస్తు చేశారు. అక్బర్‌అలీని ఎంబిసి(ముస్లిం)గా పరిగణించేందుకు కమిషన్ అంగీకరించలేదు. అతణ్ని ఓపెన్ కేటగిరీ కింద పరిగణించగా..ఉద్యోగానికి ఎంపిక కాలేదు. దాంతో, అలీ తనను ఎంబిసిగా పరిగణించకపోవడాన్ని సవాల్ చేస్తూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన జస్టిస్ జిఆర్ స్వామినాథన్ ధర్మాసనం తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయాన్ని సమర్థించింది. పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. ఇలాంటి పిటిషన్లు ఇప్పటికే సుప్రీంకోర్టు ముందు పెండింగ్‌లో ఉన్నాయని, తాము ఎలాంటి జోక్యం చేసుకోబోమని తెలిపింది.

## సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీల్లో కొత్త కోర్సులు

ఫ్యాషన్ డిజైనింగ్, పబ్లిక్ పాలసీ, బయోఇన్ఫర్మేటిక్స్ ప్రారంభం

ఒక్కోచోట ఒక్కో కోర్సు ప్రారంభించిన అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** డిగ్రీ స్థాయిలో కొత్త కోర్సులను ప్రారంభించాలంటే సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లోనే సాధ్యం. కొత్త కోర్సు ఏదైనా దానిని మొదటగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లో ప్రారంభించడానికి ఎక్కువ మక్కువ చూపుతారు. సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్శిగా మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నప్పుడు ఇటువంటి ప్రయోగాలను ప్రారంభించారు. ఆ తరువాత ఆయన వీఆర్ఎస్ తీసుకొని రాజకీయాల్లో వెళ్లారు. ఆయన ఉన్నప్పటి నుంచి కొనసాగిన ప్రయోగాలను తరువాత కూడా కొనసాగించారు. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న మహిళా డిగ్రీ కాలేజీల్లో ప్రతి ఏడాది ఏదో ఒక కొత్త కోర్సులను ప్రారంభిస్తున్నారు. ఇప్పటికే లా కోర్సును ప్రారంభించారు. ఫార్మసీ కోర్సులను ప్రారంభించారు. ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో అయితే ఏకంగా మూడు కొత్త కోర్సులను ప్రారంభించారు. బీఎస్సీలో ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సును, బీఏలో మరో కొత్త కోర్సు పబ్లిక్ పాలసీ ఇంటర్నేషనల్ రిలేషన్స్‌ను ప్రారంభించారు. ఇక బీఎస్సీలో అయితే బయోఇన్ఫర్మేటిక్స్‌ను ప్రారంభించారు. ఒక్కో కోర్సును ఒక్కో కాలేజీల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఇలాంటి కొత్త కోర్సులకు సంబంధించి కోర్సులో ఒక్కో కొత్త సబ్జెక్టును అమలు చేస్తున్నారు. అలా కొత్త సబ్జెక్టు బోధన కోసం ప్రత్యేకంగా సుశిక్షితులు అయిన ఫ్యాకల్టీని గెస్ట్ మోడ్‌లో తీసుకుంటారు. ఎప్పుడైతే ఆ కోర్సును మొదటి బ్యాచ్ విద్యార్థులు పూర్తి చేస్తారో.. అనంతరం ఆయా సబ్జెక్టులకు సంబంధించి ఫ్యాకల్టీ నియామక ప్రక్రియను అయితే కాంట్రాక్ట్ లేదా రెగ్యులర్ పద్ధతిలో తీసుకుంటారు. ఈ ఏడాది సిరిసిల్లలోని ఎస్సీ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలో ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(ఎన్ఐఎఫ్‌టీ) సహకారంతో కొనసాగిస్తున్నారు. అలాగే ఇబ్రహీంపట్నంలోని మహిళా డిగ్రీ కాలేజీల్లో బీఏ పబ్లిక్ పాలసీలో ఇంటర్నేషనల్ రిలేషన్స్‌ను కొనసాగిస్తున్నారు. హైదరాబాద్‌లోని మరొక కాలేజీలో బీఎస్సీలో బయోఇన్ఫర్మేటిక్స్‌ను ప్రారంభించారు.

### కొత్త కోర్సుల కోసం సర్వే..

వచ్చే ఏడాది నుంచి మరికొన్ని కొత్త కోర్సులను ప్రారంభించాలని గురుకుల సొసైటీ అధికారులు భావిస్తున్నారు. అయితే విద్యార్థులు ఎటువంటి కోర్సులు కావాలని కోరుకుంటున్నారో.. ఏ కోర్సులపై ఆసక్తి చూపుతున్నారో విద్యార్థుల నుంచి తెలుసుకోవాలనుకుంటున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది సుమారు 1000 మంది విద్యార్థులను సర్వే చేయాలని ఆలోచిస్తున్నారు. ఎటువంటి కోర్సులు ఉంటే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందో వారి మాటల్లోనే తెలుసుకుని వాటిని అమలు.. వాటి భవిష్యత్ అవసరాలు.. వాటి ద్వారా ఉండే ఉపాధి అవకాశలు అన్నింటిని పరిశీలించిన అనంతరం ఆయా కోర్సులను వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో ప్రారంభించేలా గురుకుల సొసైటీ అధికారులు కసరత్తు చేస్తున్నారు.



## ఎర్రచందనం స్మగ్లింగ్ మూలాలపై నిఘా పెట్టండి: రవిశంకర్

**తిరుపతి, డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శేషా చలం అడవుల్లో విస్తారంగా వ్యాపించి ఉన్న అంత ర్జాతీయ సంపద ఎర్రచందనం స్మగ్లింగ్ జరగకుండా మూలాలపై నిఘా ఉంచాలని, ఇంటెలిజెన్స్‌ను ఉప యోగించుకోవాలని రాష్ట్ర ఎస్ఐబి డైరెక్టర్(టాస్క్ ఫోర్స్), అదనపు డిజి (శాంతిభద్రతలు)ఏ.రవిశంకర్ సూచించారు. పోర్టులో ఏ విధంగా ఎర్రచం దనం రవాణా జరుగుతుందో తెలుసుకోవడానికి పో ర్టులను సందర్శించాలన్నారు. ఎర్రచందనం డిమాం డ్ ఉన్న చోట నుంచి పరిశోధించాలని తెలిపారు. దీంతోస్మగ్లర్ల రాకను నిరోధించడానికి చర్యలుతీసుకో వాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం తిరుపతికి విచ్చేసిన ఎస్ఐబి డైరెక్టర్(టాస్క్ ఫోర్స్)రవిశంకర్ కపిలతీర్థంలోని ఎర్రచందనం గోదాములను, టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్‌ను తనిఖీచేశారు. శేషాచలం అడవులనుంచి ఎర్రచంద నం దుంగలను తరలిస్తూ పట్టుబడిన వాటిని ఆయ న పరిశీలించారు.

కపిలతీర్థం కార్యాలయం ఆవ రణను నిశితంగా సందర్శించారు. బేస్‌క్యాంపులు, కూంబింగ్ ద్వారా స్మగ్లర్లను అడ్డుకుని ఎర్రచందనం పరిరక్షణపై మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తిరుపతికి విచ్చేసిన రవిశంకర్‌కు తిరుపతి టాస్క్‌ఫోర్స్ ఎస్పి చక్రవర్తి, ఆర్ఐ సురేష్ కుమార్ెడ్డి, సిఐలుచంద్రశేఖర్, రామకృష్ణ, బాల కృష్ణ, ఆర్ఎస్ఐలు, ఎఫ్ఆర్ఓలు స్వాగతం పలికి పలు అంశాలపై ఎస్ఐబి డైరెక్టర్(టాస్క్‌ఫోర్స్) రవిశం కర్‌తో చర్చించారు.

## డ్రోన్ల సాయంతో భారత్‌లోకి గంజాయి అక్రమరవాణా

- బిఎస్ఎఫ్ పంజాబ్ పోలీస్ జాయింట్ ఆపరేషన్‌లో కూల్చివేత



**ఛండీగఢ్, డిసెంబరు 4:** భారత్-పాకిస్థాన్ సరి హద్దుల్లో మూడు కిలోల గంజాయితో ఉన్న డోన్‌ను సరిహద్దు భద్రతాదళం అధికారులు గుర్తించారు. పంజాబ్‌లోని తరన్ తరన్ జిల్లాలో ఈ డ్రోన్ కనిపించింది. పంజాబ్ పోలీసులు, బిఎస్ఎఫ్ సంయుక్త ఆపరేషన్‌లో మొత్తం స్వాధీనం చేసుకున్నారు. సరిహద్దు స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లపై కేంద్ర,రాష్ట్ర బలగాలు సంయుక్త నిఘాను పెంచాయి. తరన్‌తరన్‌పోలీసులు, బిఎస్ఎఫ్‌లు పాకిస్తాన్‌వైపునుంచి వస్తున్న క్వాడ్‌కాప్టర్‌ను గుర్తించారు. అందులో మూడు కిలోల హెరాయిన్‌కూడా ఉన్నట్లు తేలింది. పిఎస్ వల్తోహ ప్రాంతంలో ఈ డ్రోన్ కనిపించిందని డిజిపి గౌరవ్ యాదవ్ అన్నారు. ఒకరోజుముందే బిఎస్ఎఫ్ దళాలు 25 కిలోల హెరాయిన్‌ను వైమానికమార్గంలో పాకిస్థాన్‌నుంచి వచ్చిన ఒక డ్రోన్ ఫజిల్కా జిల్లాలో విడిచిపెట్టడంతో ఆ మొత్తంకూడ ఆస్వాధీనంచేసుకున్నారు. భారత్ పాకిస్థాన్ సరిహద్దులో తరన్‌తరన్‌జిల్లాలోనే రెండు రోజుల క్రితం ఐదు కిలోల హెరాయిన్ జారవిడిచినట్లు పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. ఇక వారం ప్రారంభంలో రెండు పాకిస్థానీ డ్రోన్లు సుమారు పది కిలోల హెరాయిన్‌ను తీసుకురావడం గుర్తించిన బిఎస్ఎఫ్ దళాలు అమృత్‌సర్, తరన్‌తరన్‌ప్రాంతానికి రాగానే వాటిని కూల్చివేసి గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. అలాగే ఈవారంలోనే ఒక క్వాడ్ కాప్టర్ డ్రోన్‌ను తరన్‌తరన్‌జిల్లాలోని ఖర్లాప్రాంతంలో వన్‌తారాసింగ్ గ్రామం వద్ద దెబ్బతిన్న డ్రోన్‌ను గుర్తించి స్వాధీనంచేసుకున్నారు.

వార్త

అతిగా జాగ్రత్తపడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.

–సెసిల్

# జిన్‌పింగ్‌కు 'జీరోకొవిడ్‌పాలసీ' చిక్కులు!

ప్రపంచంలోనే శక్తివంతమైన రాజ్యంగా అవతరించే లక్ష్యంతో అనుక్షణం పావులు కదిపే చైనాలో ఇపుడు అంతర్గత సంక్షోభం ముదిరింది. గడచిన రెండేళ్లుగా అనుసరిస్తున్న జీరో కొవిడ్ పాలసీపై ప్రజలు ఉవ్వెత్తున నిరసన ప్రకటిస్తున్నారు. మరోపక్క శ్వేతకాగిత ప్రదర్శన పేరుతో నిరసనలు కూడా మిన్నంటాయి. వీటన్నింటినీ అణిచివేసేందుకు జిన్‌పింగ్ ప్రభుత్వం కంకణం కట్టుకున్నా ప్రజల్లో క్షేత్రస్థాయి నుంచి పెల్లుబుకుతున్న నిరసనను అంత తేలిగ్గా తీసుకోడానికి వీలులేదు. ముచ్చటగా మూడోసారి చైనా అధ్యక్షుడుగా ఎన్నికయిన తొలినాళ్లలోనే జిన్‌పింగ్‌కు ఈ గడ్డుసమస్య ఎదురయిందని చెప్పాలి. 1989లో తియనాన్‌మెన్‌స్క్వేర్‌లో జరిగిన భారీ నిరసనలు ఇప్పటి ఆందోళనతో పోలుస్తున్నారు. ఆనాడు ఉద్యమం అణిచివేతకు రెండురాత్రులపాటు ప్రభుత్వం కాల్పులకు తెగబడింది. ఫిరంగులు మోతమోగాయి. అధికారిక మృతుల వివరాలను నాటిచైనా ప్రభుత్వం వెల్లడించలేదు. ఇప్పటికీ మృతులసంఖ్యపై అధికారిక గణాంకాలు ప్రభుత్వం వెల్లడించదు. అయితే అంతర్జాతీయ సర్వేలప్రకారం సుమారు పదివేలమందికిపైగా చనిపోయి ఉంటారన్నది అంచనా. అదేతీరులో ఈనాడు కూడాఉద్యమం చైనాలో క్షేత్రస్థాయి నుంచి పెరుగుతోంది. వాయవ్య చైనాలోని జింజియాంగ్ ప్రాంతం రాజధాని ఉరుంక్విలో భారీఎత్తున నిరసన వ్యక్తమైంది. ప్రజలను ఎవ్వరినీ ఇళ్లనుంచి బయటికి రానీయకుండా కట్టడిచేయడం, ఆర్మీ విధుల్లోభాగంగా వీధులు నిర్మానుష్యం కావడంవల్ల ప్రజలకు నిత్యావసరాలు కూడా లభించడం కష్టంగా మారింది. ఉపాధి గండంతో అనేక మంది ఆకలితో అలమటిస్తున్నట్లు కూడా సర్వేలు చెపుతున్నాయి. ఇదంతా కేవలం జీరో కొవిడ్‌పాలసీ వల్లనే ఈ దుర్గతి తమకు పట్టిందన్న భావన ప్రజల్లో బలంగా నెలకొంది. లాక్‌డౌన్లు, సామూహిక పరీక్షలు, సుదీర్ఘ కాలం పాటు క్వారంటైన్‌లలో ఉంచడం వంటివి ప్రజలకు సుతరాము ఇష్టంలేదు. గతనెలలోనే జరిగిన అధికార కమ్యూనిస్టు కాంగ్రెస్ తర్వాత మొట్టమొదటిసారిగా చైనాలో ఆంక్షలను సడలించేందుకు అధికారంలోని జిన్‌పింగ్ ప్రభుత్వం దిగివచ్చింది. కొంతమేర ఆంక్షలుసడలింపు కాదని పూర్తిగా కొవిడ్ జీరోపాలసీ వ్యవస్థను ఎత్తివేయాలన్న డిమాండ్ ఊపందుకుంది. పత్రికల్లో సెన్సార్‌షిప్ కొనసాగించడం, భావప్రకటనాస్వేచ్ఛపై ఆంక్షలు ప్రకటించడం, అధికారం మొత్తం తన గుప్పిట్లోనే ఉంచుకొని ఎలాంటి ఉద్యమాన్ని అయినా కఠినంగా అణిచివేయడం వంటి చర్యలపై ఇపుడిపుడే చైనాలోనిరసనలు మిన్నంటుతున్నాయి. అయినా కూడా చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంలో ఎప్పుడూ ఇలాంటి నిరసనలను ఉపేక్షించలేదు. అత్యంత కఠినంగా అణిచివేసి నిరసనకారులను అదుపులోకి తీసుకోవడం రివాజే. సాధారణ దుస్తుల్లో పోలీసులు వీధుల్లో తిరిగి నిరసనకారులను అదుపులోనికి తీసుకుని రహస్యస్థావరాలకు తరలిస్తున్నారు. ఇపుడు చైనాలో నిరసనకారులకు ఉయ్‌ఘర్ ముస్లింలపై అనుసరించిన విధానాలనే అమలుచేసేందుకు జిన్‌పింగ్ సర్కారు వెనుకాడటంలేదు. ఇందుకోసం ఇప్పటికే అంతర్జాలంపై ఆంక్షలు ప్రకటించింది. ఎవరు అంతర్జాలంలో ఈ నిరసనలపై శోధనకు యత్నించినా వారికి అశ్లీల విడియోలున్న లింకులు వస్తున్నాయి. ఇదంతా చైనా సర్కారు పన్నాగమేనని ఆందోళనకారులు మరింతగా ఆక్రోశిస్తున్నారు. ముఖ్యంగా యువతనుంచే ఈ నిరసనలు ఎక్కువ పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. సహజంగానే చైనాలో నిరసనలు అత్యంత అరుదుగా కనిపిస్తాయి. ఎక్కడ నిరసన ఎదురైనా నిరంకుశంగా అణిచివేయడం చైనాపాలకులకు వెన్నతోపెట్టిన విద్య. ఇటీవలికాలంలో హాంకాంగ్‌లో వెల్లువెత్తిన నిరసనలను అణిచివేసిన విధానమే ఇందుకు నిదర్శనం. అయితే ఆనాడు 1989లో ప్రజాస్వామ్య సానుకూల ఆందోళనకారులు చేపట్టిన నిరసనవల్ల చైనా పాలకుల వైఖరిలో కొంత మార్పు కనిపించింది. లక్షలాదిమంది యువత తియనాన్‌మెన్‌వద్దకు చేరి ప్రభుత్వానికి బహిరంగంగానే సవాల్ విసిరారు. విద్యార్థులు, యువతలోనే ఆనాడు వెల్లువెత్తిన నిరసనలు ప్రభుత్వంలోని పునాదుల నుంచి కదలికకు బీజంవేసింది. ఆనాడు దేశంలో పెచ్చుమీరిపోయిన ద్రవ్యోల్బణం, అవినీతి, నిరంకుశపాలనపైనే నిరసన చెలరేగింది. సంస్కరణ వాదులను జైళ్లకు తరలించి భావప్రకటనాస్వేచ్ఛకుసైతం సంకెళ్లు వేసారు. చైనాలోని అతిపెద్ద కూడలి అయిన తియనాన్‌మెన్‌స్క్వేర్‌వద్ద చేరిన లక్షలాదిమందిపై ఎలా అణిచివేతను అమలు చేసిందో ఇపుడు జిన్‌పింగ్‌ప్రభుత్వం కూడా అదేవిధంగా ఈ నిరసనలను అణిచివేసేందుకు నడుం బిగించింది. అందువల్లనే ముందు ప్రభుత్వంపై మచ్చలేకుండా ఉండేందుకు కొవిడ్ ఆంక్షల్లో సడలింపులు ఇస్తున్నట్లు ప్రకటించింది. చైనాలోని బీజింగ్‌తోపాటు ఇతర వూహాన్, చెంగ్డు నగరాల్లోని విశ్వవిద్యాలయాల నుంచి కూడా నిరసనలు గణనీయంగా పెరుగుతుండటంతో జిన్‌పింగ్ ఇపుడు అణిచివేతపై దృష్టిసారించినట్లు ఆయన చర్యలు చెప్పకనే చెపుతున్నాయి. వాస్తవానికి చైనాలో నిరసనలు స్థానికంగా ఉన్న అధికారులు, వారి వ్యవహారశైలిపైనే ఉంటాయి. కానీ ఈసారి ఏకంగా కేంద్రపాలనపైనే నిరసనలు ఎక్కుపెట్టాయి. ఎక్కువగా పట్టణ యువత నిరసనలవైపే మొగ్గుచూపిస్తున్నారు. నిరుద్యోగ యువత అయితే తమ ఉపాధికి కొవిడ్‌జీరో పాలసీ గండంగా మారిందని ఉపాధి లేక ఇంటిపట్టునే ఉన్నందున ప్రభుత్వం ఉపాధికి సైతం చర్యలు చేపట్టడంలేదన్న ఉద్వేగం వారిలో పెరిగిపోయింది. అందువల్లనే ఇపుడు చైనావ్యాప్తంగా విశ్వవిద్యాలయాల నుంచి పుట్టుకువచ్చిన ఈ నిరసనను మరోసారి తియనాన్‌మెన్‌స్క్వేర్ తరహా నిరసనగా మారకముందే జిన్‌పింగ్ ప్రభుత్వపెద్దలు జోక్యంచేసుకోవాలి. లేనిపక్షంలో మరింతగా నిరసనలుపెరిగి ప్రభుత్వ సాయుధ అణిచివేతకు దారితీసి మరోసారి అంతర్గత సంక్షోభానికి దారితీస్తాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.



ఏంగెల్స్

నిజమైన మేధావిని గుర్తించడానికి ఒకే ఒక సూత్రం ఉంది. ప్రపంచంలోని పనికి మాలిన వాళ్లంతా సంఘటితంగా ఎవరినైతే వ్యతిరేకిస్తారో అతనే నిజమైన మేధావి.



జొనథన్ స్విఫ్ట్

## ప్రజావాక్కు

### జరిమానాలు విధించాలి!

ఇప్పటం రైతులు న్యాయస్థానానికి షోకాజ్ నోటీసు అందలేదని తప్పుడు సమాచారం ఇవ్వడంపై న్యాయమూర్తులు ఆగ్రహించి వారికి జరిమానా విధించారు. అలాగే కొంత మంది పిల్స్ వ్యాజ్యాలతో కోర్టు సమయం వృధా చేసినందుకు కూడా జరిమానా విధించారు. ఇక్కడ కోర్టు తీర్పులను తప్పుపట్టలేం. కానీచట్టాలు, నిబంధనలు తెలిసిన ప్రభుత్వ అధికారులు కోర్టు తీర్పులను అమలుపరచకుండా కోర్టు ధిక్కారానికి పాల్పడుతున్నారు. అలాఅమలు చేయకపోవడంతో బాధితులు మరల కోర్టు గుమ్మం ఎక్కుతున్నారు. ఆయాసందర్భాల్లో న్యాయమూర్తులు కోర్టు సమయం, బాధితులకు కలుగుతున్న నష్టాలపైనా ధిక్కారానికి పాల్పడిన అధికారులకు జరిమానా విధించాలి కదా? చట్టాలు, పర్యవసానాలు తెలియని పేద రైతులకు భారీ జరిమానా విధించిన న్యాయమూర్తులు భారీ వేతనాలు, సకల సౌకర్యాలు పొందుతున్న అధికారులను మందలించి వదిలేస్తున్నారు. న్యాయస్థానం చట్టం ముందు అందరూ సమానమే అన్న ధర్మాన్ని ఆచరణలో చూపాలి.

–గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు

### కరవు భత్యం ప్రకటించాలి

రాష్ట్రంలో పెరుగుతూ ఉన్న ధరల కనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరవుభత్యం మంజూరు చేయాలి. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరిగిన ధరలతో ఏది కొనాలన్నా ఇబ్బందిగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే డి.ఏలు కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేసింది. జూన్ 2021 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డి.యేలు రావాలి. తక్షణమే పెడింగ్‌లో ఉన్న డి.ఏను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మంజూరు చేస్తారని లక్షలాది మంది వేయి కళ్లతో ఎదురుచూస్తూ ఉన్నారు. ప్రభుత్వం డి.ఏ పెంపు మీద తక్షణం నిర్ణయం తీసుకోవాలి.

–కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అంతరార్థం ఏమిటి?

జనసేన అధినేత తాజాగా నా యుద్ధం నేనే చేస్తాను అంటున్నారు. అలాగే ప్రధానితో ఏమిమాట్లాడింది కూడా బహిర్గతం చేయడం లేదు. రోడ్ మ్యాప్ విషయం కూడా అటకెక్కించారు. మరోవైపు వైకాపా విషయంలో కేంద్రం వైఖరి కూడా జనసేన పార్టీకి మింగుడుపడని వ్యవహారంగా మారింది. నిజానికి బిజెపి వ్యవహారశైలి కూడా నమ్మదగినదిగా లేదు. ఈరాజకీయ క్రీడకు నీతినియమాలు లేకుండాపోయాయి. జనసేన బిజెపితో జతకట్టే పరిస్థితి లేదు. రాష్ట్రంలో బహుముఖ పోటీ తప్పవు.

–జి. భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### కొరవడుతున్న భద్రతా ప్రమాణాలు

రాష్ట్రంలో గత కొన్నిసంవత్సరాలుగా జరుగుతున్న ప్రమాదాలు పారిశ్రామిక భద్రతపై అనేక అనుమనాలు కలిగిస్తున్నాయి. పెద్ద ఎత్తున సంభవిస్తున్న ఆస్తి, ప్రాణ నష్టాలు ఈ అంశంలో మెరుగైన ప్రమాణాలను పాటించాలని సూచిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారం ప్రకటించడం, హడావిడిగా దర్యాప్తు కమిటీలు నియమించడం, ఈ కమిటీలు తూతూ మంత్రం చందాన దర్యాప్తు ముగించడం జరుగుతోంది. ఇప్పటివరకు భద్రతా ప్రమాణాలు పాటించని కారణంగా కనీసం ఒక్క పరిశ్రమపై చర్యలు తీసుకున్న దాఖలాలులేవు. ప్రమాదం తర్వాత మొక్కుబడి రీతిన భద్రతా ఆడిట్ సమ్మతి నివేదికను అధికారులకు సమర్పించి తిరిగి తమ కార్యకలాపాలను కొనసాగించేందుకు అనుమతులు తెచ్చుకుంటున్న వైనం చూస్తుంటే తమ పరిశ్రమలలో భద్రతా ప్రమాణాల మెరుగుదల పట్ల సింహభాగం యాజమాన్యాలకు చిత్తశుద్ధి కరవైందని స్పష్టమవుతోంది.

–సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

### రాష్ట్ర ప్రజలందరినీ మోసం చేస్తున్నారు!

మూడు రాజధానులు నిర్మించి తీరుతాం, అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం అంటూ రాష్ట్రమంత్రులు రోజూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. మరి 42 నెలలుగా వీళ్ల చేసిన అభివృద్ధి ఏమైనాఉందా? విభజనలో అని విధాలా నష్టపోయాం, ఆపైన కేంద్ర పాలకుల దుర్నీతితో విభజన హామీలకు గ్రహణం పట్టింది. మోసపూరిత ప్రకటనలతో ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించి తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే కుయుక్తి తప్పితే మూడు రాజధానులు లేవు, అభివృద్ధి లేదు. అభివృద్ధి వికేంద్రీకరణ అంతకంటే లేదు. నెలనెలా ఉద్యోగుల జీతాలకే దిక్కు లేదు. వీరి మాటలు విశ్వసించని ప్రజానీకం బతుకుతెరువు కోసం ఊళ్లకు ఊళ్లే వలసబాటపట్టారు.

–జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### జంప్ జిలానీలు

కొన్ని దశాబ్దాలపాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు కాని ఏంటి ఉపయోగం? పార్టీపై విశ్వసనీయత కలిగించలేకపోయారు. పార్టీని ఎన్నికలలో గెలిపించలేకపోయారు. అధికారంలోకి తీసుకురాలేకపోయారు. పదవులను అనుభవించారే కానీపార్టీకిపి విధంగాను ఉపయోగపడలేకపోయారు. ఇలాంటినాయకులు ఇప్పుడు మరో పార్టీలోకిపోయి ఏంచేయగలరు? ఏమీ చేయలేరు. వీరిది ఐరన్‌లెగ్. వీరుఏపార్టీలోఉంటే ఆపార్టీకినష్టంజరగడం గ్యారంటీ.

–మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కలుషితాహారం నుంచి కాపాడలేమా?

*గత ఏడెనిమిది నెలలుగా ప్రభుత్వ ఫుడ్ ప్రొవిజన్స్ బిల్లులను క్యాటరింగ్ కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడం, ఫలితంగా ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న సదరు కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన ఫుడ్ మెటీరియల్ సప్లయ్ చేయలేకపోతున్నారు. అవసరమైన వంటగ్యాస్ అరువుపై లభించే అవకాశం లేనందున నెలనెలా తమ జీతం మొత్తం వంటగ్యాస్ కొనుగోలు కోసం వెచ్చించాల్సి వస్తుంది. దీనికితోడు అంతర్గత తనిఖీ, నియంత్రణ లోపాలు, ఆకస్మిక పర్యవేక్షణ అసలే లేకపోవడం, హాస్టళ్ల నిర్వహణ కోసం ప్రత్యేకంగా కేర్ టేకర్ల సర్వీసులు అందుబాటులో లేకపోవడమే.*



నీలం సంపత్

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు యాభై శాతం విద్యార్థుల విద్యావసరాలను తీరుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో రెసిడెన్షియల్ సౌకర్యాలతో కూడిన కె.జి.బి.విలూ, మోడల్ స్కూళ్లు, గురుకులాలలో మొన్నటికి మొన్న మహబూబ్‌బాద్‌లో, భూపాలపల్లిలో, ఆదిలాబాద్‌లో, కుమ్రం భీం ఆసిఫాబాద్‌లో నిన్న మహబూబ్‌నగర్‌లో రాష్ట్రంలో రోజూ ఏదో ఒక చోట విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ బారినపడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా విద్యార్థులే కాదు వారి తల్లిదండ్రులు ఆయా విద్యాసంస్థల్లో తమ పిల్లలను చేర్పించడానికే జంకుతున్నారు. మధ్యతరగతి, నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు హాస్టల్ వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే ప్రభుత్వాల లక్ష్యం గొప్పదే. కాని ఆచరణే అధ్వాన్నంగా ఉందని చెప్పక తప్పదు. పెరుగుతున్న ధరల కనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, సదరు బడ్జెట్ కేటాయింపులతో కనీస పోషక విలువలతో కూడిన ఆహారపదార్థాలు సమకూర్చలేని స్థితి తోపాటు, అరకొర జీతాలతో వంట చేసే సిబ్బంది వెతలు, అద్దె భవనాలలో అరకొర వసతులతో సరైన వంటశాలలూ లేక గురుకుల విద్యాసంస్థలు, హాస్టళ్లు కొనసాగుతున్న వైనం అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. వేల సంఖ్యలో హాస్టల్ విద్యార్థుల భోజన అవసరాలను తీరుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టళ్లలో కంటికి కనపడని ఈ ఫుడ్‌పాయిజనింగ్ సమస్య ప్రభుత్వ విద్యాసంస్థల హాస్టళ్లలోనూ, ఈ మధ్యకాలంలో ప్రారంభమైన ఐఐటిల్లోనే ఎందుకు స్వైర విహారం చేస్తుందో లోతుగా అధ్యయనం చేయాల్సిందే. విశ్వ విద్యాలయాలలోనూ వేలమంది విద్యార్థులు హాస్టళ్లలో జీవితాలను గడుపుతున్నవారికి సైతం ఈ ఫుడ్ పాయిజనింగ్ సమస్య ఎదురుకావడం లేదు. వంటశాలలో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తయారు చేయబడి పరిశుభ్రమైన వాతావరణంలో సదరు ఆహార పదార్థాలు విద్యార్థులకు అందించేవరకూ చీఫ్‌కుక్‌తోపాటు చికెన్, గుడ్లు, కూరగాయల ధరలకు సంబంధించి టెండర్ల ద్వారా నిర్ణయించే ధరలు వారికి గిట్టుబాటుగా లేకపోవడం. ఫలితంగా నాణ్యమైన ఆహార పదార్థాలను కాంట్రాక్టర్లు విద్యాసంస్థలకు పంపిణీ చేయలేకపోతున్నారు. మరోపక్క పొరుగు సేవల ప్రాతిపదికనే క్యాటరింగ్, వైద్యసదుపాయాల కల్పన, అరకొర జీతాలతో కుకింగ్ సిబ్బంది సేవల వినియోగం, శానిటేషన్ సదుపాయాల కల్పన మృగ్యంగా మారుతోంది. నెలల తరబడి సిబ్బందికి జీతాలు చెల్లించడం లేదు. గత ఏడెనిమిది నెలలుగా ప్రభుత్వ ఫుడ్ ప్రొవిజన్స్ బిల్లులను క్యాటరింగ్ కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడం, ఫలితంగా ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న సదరు కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన ఫుడ్ మెటీరియల్ సప్లయ్ చేయలేకపోతున్నారు. అవసరమైన వంట గ్యాస్ అరువుపై లభించే అవకాశం లేనందున నెలనెలా తమ జీతం మొత్తం వంటగ్యాస్‌కొనుగోలు కోసం వెచ్చించాల్సి వస్తుంది. దీనికితోడు అంతర్గత తనిఖీ, నియంత్రణ లోపాలు, ఆకస్మిక పర్యవేక్షణ అసలే లేకపోవడం, హాస్టళ్ల నిర్వహణ కోసం ప్రత్యేకంగా కేర్ టేకర్ల సర్వీసులు అందుబాటులో లేకపోవడంతోపాటు, ప్రతి విద్యాసంస్థలో వైద్యసదుపాయాలను అందించడం కోసం సింగిల్ ఏ.యన్.యమ్.ని కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమాకం చేసినప్పటికీ సదరు ఏ.యన్.యమ్ 24గంటలు వైద్య సేవలను అందించడం కష్టంగా మారడం. సర్కార్ దవాఖానల్లో రెసిడెన్షియల్ విద్యాసంస్థల, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన వైద్యసేవలతోపాటు అవసరమైన మందులు అందుబాటులో లేకపో



వడం. వెరసి కర్ణుడిచావుకు వెయ్యి కారణాలన్నట్లు ఇటీవల రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో విద్యార్థుల అనారోగ్యాలకు, ఆకస్మిక మరణాలకు ఇవన్నీ కారణాలుగా అంగీకరించక తప్పదు. ఇటీవల రాష్ట్రంలో వివిధ సంక్షేమ వసతిగృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో విద్యార్థులు అనారోగ్యానికి, అకాల మృత్యువాతపడుతుండడానికి కారణం ఆయా విద్యాసంస్థలలో హౌస్ మాస్టర్లు, ఏ.యన్ఎమ్‌లూ, ప్రిన్సిపాల్‌లూ, ప్రత్యేకాధికారులను బాధ్యులను చేస్తూ సదరు నేరాలకు శిక్షగా శాశ్వత ఉద్యోగులైతే గరిష్ఠంగా ఆరు నెలలపాటు విధుల నుండి సస్పెన్డ్ చేయడం, అదే కాంట్రాక్ట్ అధికారులైతే వారిని శాశ్వతంగా విధుల నుండి తొలగించడాన్ని ఒకే నేరానికి రెండు రకాల శిక్షలు విధిస్తున్న ప్రభుత్వ ద్వంద్వ వైఖరివల్ల అసలే ఉద్యోగ భద్రత కొరవడి, ప్రతియేటా తమతమ ఉద్యోగ సర్వీసుల రెన్యూవ్ అనివార్యమైన పరిస్థితులలో దినదిన గండం నూరేళ్ల ఆయుష్షుగా బతుకుతున్న సదరు ప్రత్యేక అధికారులూ, ఉద్యోగుల పాలిట వంద శాతం వివక్షగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. దీనికితోడు బాధిత కుటుంబాలకు జీవనాధారంగా ఆ కుటుంబాలలోని సభ్యులకొకరికి ప్రభుత్వ ఉద్యోగాల్ని కల్పించడంతోపాటు అవసరమైన తక్షణ ఆర్థిక సహాయాన్ని నష్టపరిహారం రూపంలో చెల్లించకపోవడం శోచనీయమే. వివిధ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని తమ కుటుంబాల బాగోగులను చూసుకోవాల్సిన విద్యార్థుల్లో కొంతమంది విద్యార్థులు అనారోగ్యంతో అకాలమరణాల పాలవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ సందర్భంగా తమ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ రాజకీయ పార్టీల, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ఆయా కుల సంఘాల నాయకులూ, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులూ సైతంఆయా సంఘటనల్లో మరణిస్తున్న విద్యార్థుల మరణాలకు కారణంగా క్షేత్రస్థాయి అధికారులను బాధ్యులను చేస్తూ వారిని శిక్షించాల్సిందేనని గొంతెత్తుతుండడం అభినందనీయమే. ఈ నేపథ్యంలో ఒత్తిడికి లోనైన జిల్లాస్థాయి అధికారులు తక్షణ స్పందనగా సదరు వ్యవస్థ పనితీరుని లోతుగా విశ్లేషించి పైస్థాయిలో పనిచేస్తున్న అధికారుల లోపాలను పరిశీలించకుండా ఆ వ్యవస్థలో చివరిఅంచెలో ఉద్యోగులుగా కొనసాగుతున్న వారినే శిక్షించడం బాధాకరం. నిజానికి సదరు విద్యార్థుల దురదృష్టకర మరణాలకు కారణమవుతున్న ప్రభుత్వ విధానాల లోపాలను శాస్త్రీయంగా పరిశీలించాలి. అరకొర బడ్జెట్ కేటాయింపులూ అద్దెభవనాలలో అరకొర వసతులతో జీవనం విద్యాభ్యాసం, శాశ్వత ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం, తాత్కాలిక ఉద్యోగులపై తీవ్రమైన ఒత్తిళ్లు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో శాశ్వత వైద్యవ్యవస్థను ఏర్పాటు చేయకపోవడం లాంటి అనేక విషయాలపై పూర్తిచిత్తశుద్ధితో ముందుకు సాగని ప్రభుత్వాల వైఖరి వల్లే ఇలాంటి దురదృష్టకర మరణాలు జరుగుతున్నాయనే ప్రజాస్వామ్య వాదుల ఆవేదన ప్రశ్నించే గొంతుకలకు అర్థమైతే బాగుంటుందేమోననిపిస్తోంది. ప్రాణం విలువ వెలకట్టలేనిది. నేరస్తులకు శిక్ష పడాల్సిందే. వందమంది దోషులు తప్పించుకొన్నా పర్వాలేదు కాని ఒక్క నిర్దోషి కూడా శిక్షింపబడడానికి వీల్లేదనే భారత శిక్షాస్మృతి స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందే. కాని దశాబ్దాల తరబడి ఉద్యోగపరమైన అభద్రతా భావంతో కాంట్రాక్ట్ ఉద్యోగ విషవలయంలో విలవిల్లాడుతూసైతం ఎన్ని వ్యతిరేక పరిస్థితులు ఎదురైనా నెలల తరబడి జీతాలు లేకున్నా ఆరు నెలలుగా ఆఖరుకు పిల్లలకు ఫుడ్‌ప్రొక్యూర్‌మెంట్ లోపాల్ని సరిదిద్దడానికి అత్యవసర సరుకైన వంటగ్యాస్‌ని సమకూర్చడానికి నెల నెలా తమ జీతాలను ఖర్చుపెట్టాల్సివచ్చినా వెనుకంజ వేయకుండా వారి ఆకలిని తీరుస్తున్న ప్రత్యేక అధికారులు, ప్రిన్స్‌పాల్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి మరణాలకు ఎందుకు కారణమవుతారో అర్థంకావడం లేదు. నిజానికి సమగ్ర విచారణతో సమస్య మూలాలను శోధించకుండా అసలు వారునేరం చేసినారనే నిర్ధారణ జరగకుండానే ఏకపక్షంగా నిర్ణయంతో వారిని ఉద్యోగాలనుండి తొలగించడం ద్వారా దశాబ్దాల వారి త్యాగాలను విస్మరించినట్లవుతుంది. ఒక మరణానికి పరిష్కారంగా ఉద్యోగం నుండి తొలగించబడిన వారికుటుంబాలను వీధులపాలు చేసి మరిన్ని మరణాలకు దారితీసే విపత్కర పరిస్థితులను సృష్టించినట్లవుతుంది. ●

# భాషాపండితులకు ఏవీ పదోన్నతులు!

**యాడవరం చంద్రకాంత్ గౌడ్**

సుప్రీం కోర్టు తీర్పుప్రకారం పనికి తగిన వేతనం ఇవ్వాలి. కాని భాషా పండితులకు, పి.ఇ.టిలకు వర్తించలేదు. భాషా పండితులు, పిఇటిలు ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ప్రాథమిక పాఠశాల జీతాలు తీసుకుంటూ వెట్టిచాకిరికి గురవుతున్నారు. మిగతా ఉద్యోగుల ముందు చులకనగా చూడబడుతున్నారు. ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న భాషా పండితులకు, పి.ఇ.టిలకు మూడు దశాబ్దాలుగా పదోన్నతులు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇది ముమ్మాటికీ పండితుల పట్ల సవతి ప్రేమ. భాషా పండితులకు గౌరవంగా పదోన్నతులు ఇస్తామని ప్రపంచ తెలుగు మహాసభల్లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ప్రపంచ తెలుగు ప్రతినిధుల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అయినప్పటికీ పదోన్నతులు రాలేదు. గ్రాడ్యుయేట్, టీచర్ల శాసనమండలి ఎన్నికల ముందు భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వనున్నట్లు హడావుడిగా రాష్ట్ర ప్రభుత్వం జి.వోలు విడుదల చేసింది. అన్ని ప్రముఖ పత్రికలలో భాషాపండితుల పదోన్నతులు అనే శీర్షికతో పతాక శీర్షికలతో వార్తలు ప్రచురింబడ్డాయి. కాని అసలు విషయానికి వస్తే ఆశలన్నీ అడియాశలు అయ్యాయి. ప్రాథమిక పాఠశాల జీతాలు తీసుకుంటూ శ్రమదోపిడీకి గురవుతున్నారు. భాషా పండితులుగా ఉద్యోగంలో చేరి భాషా పండితులుగా పదవీ విరమణ చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి తగిన వేతనం ఇవ్వాలి. కాని భాషాపండితులకు, పి.ఇ.టిలకు



ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ప్రాథమిక పాఠశాల జీతాలు తీసుకుంటూ వెట్టిచాకిరికి గురవుతున్నారు. భాషా పండితుల దగ్గర చదువుకున్న వారు స్కూల్ అసిస్టెంట్లుగా, ప్రధానోపాధ్యాయులుగా, విద్యాశాఖ పర్యవేక్షణ అధికారులుగా వస్తున్న, భాషా పండితులకు మాత్రం పదోన్నతులు లేనేలేవు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకారం ఒక ఉద్యోగంలో చేరిన వారికి కనీసం మూడు పదోన్నతులు ఇవ్వాలి అని ఉంది. ఆచరణలో భాషా పండితుల విషయంలో ఒక్క పదోన్నతి రావడం లేదు. తెలంగాణ ప్రభుత్వం పదోన్నతులకు మూడు సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాలకు తగ్గించి జీ.వో 10.11 విడుదల చేసింది. భాషా పండితులకు మూడు సంవత్సరాలు కాదు ముప్పై సంవత్సరాలు గడిచినా పదోన్నతులు రావడం లేదు. భాషా పండితుల జీతాలు స్కూల్ అసిస్టెంట్ జీతాలు దగ్గరలోనే ఉన్నాయి. ఆర్థికంగా కాకుండా ఆత్మగౌరవం కోసం పదోన్నతులు అడుగుతున్నారు. ఎస్జీటీలకు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశాల్లో ఎస్జీటీలకు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు ఇస్తామని ప్రకటించారు. వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ మొదలు పెట్టాలి. ఉపాధ్యాయులకు పదోన్నతులు బదలీలు చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోకాలంగా పదోన్నతులు, బదలీల కోసం ఎదురు చూస్తున్నారు. బదలీలు, పదోన్నతులకు మార్గదర్శకాలు విడుదల చేయాలి. భాషా పండితుల కల సాకారం చేయాలి.

# హింస-ప్రతిహింసల చట్రం దాటలేమా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఛత్తీస్‌గడ్‌లోని బీజాపూర్ జిల్లాలో రాజ్యాంగ దినోత్సవమైన నవంబర్ 26న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. కొందరు గాయపడ్డారు. భద్రతా బలగాల గాలింపు సందర్భంగా హల్లూరు అడవుల్లో తారసపడిన సాయుధ మావోలకు జవాన్లకు మధ్య కాల్పు లు జరగ్గా మొత్తం ఆరుగురు మావోయిస్టులు మరణించారు. ఇద్దరి శవాలను వారుతీసుకెళ్లారని, మిగిలిన నాలుగు మృతదేహాలను సంఘటనాస్థం నుంచి స్వాధీనం చేసుకున్నామని బస్తర్‌రేంజి ఐజి సుందర్ రాజన్ ఆ జిల్లా ఎస్పీ ఆంజనేయ వైష్ణవ్ తెలిపారు. ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం వారోత్సవాల పేర మవోలు అడవుల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలుసుకుని గాలింపు జరపగా ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నదని వారు వివరించారు. మృతుల్లో డివిజన్ కమిటీ సభ్యుడు మోహన్‌కడ్తి, తుట్వారా, ఎల్‌ఓసి సభ్యుడు రమేశ్, మహిళా మావోయిస్టు సుమిత్ర మృతదేహాలు లభ్యంకాగా మరోరెండు మృతదేహాలను సాయుధ మావోలు మోసుకువెళ్లారని చెప్పారు. మరికొందరు గాయపడినట్లు తెలుస్తోంది. ఇదిఇలా ఉంటే గత నెల నవంబరు 21న సుకుమా జిల్లాలోని దబ్బకొంట పోలీసు బేస్ క్యాంప్‌పై మావోలు రాకెట్ లాంఛర్లతో భీకర దాడిచేశారు. తాము బేస్ క్యాంపుల ఏర్పాటుకు వ్యతిరేకమని పలు సందర్భాలలో వారు ప్రకటించారు. ఇటీవల జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కమాండర్లు వివిధ కమిటీల కీలక నాయకులు దర్శన్‌పెద్దా, జగేష్‌లు మరణించడంతో ఆగ్రహంతో మావోలు నవంబర్ 22న నారాయణపూర్, కాంకేర్, కొండగావ్ జిల్లాల బంద్‌కు పిలుపునిచ్చి మెరుపుదాడులకు దిగారు. రాకపోకలకు ఆటంకం కలిగిస్తూ పెద్ద చెట్లను నరికి రహదారులకు అడ్డంగా వేశారు. అంతేగాక ఓ ప్రైవేట్ బస్సు, ట్రాక్టర్, టిప్పర్, జెసిబీ ఇతర వాహనాలను దగ్ధం చేశారు. దీని కొనసాగింపుగా బేస్ క్యాంప్‌పై రాకెట్ లాంఛర్లతో దాడిచేసి బీభత్సంసృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లో వారం, పదిరోజుల వ్యవధిలోనే భారీ హింస- ప్రతిహింస స్పష్టంగా కనిపిస్తోంది. దశాబ్దాలుగా మావోయిస్టులు భద్రతా బలగాల మధ్య కొనసాగుతున్న ఈ హింసలో ఎందరో అసువులు బాశారు. మరెంతో ఆస్తినష్టం జరిగింది. ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. ఉద్రిక్త వాతావరణం, అలజడి-ఆందోళనల కారణంగా అభివృద్ధి స్తంభించిపోతోంది. దశాబ్దాలుగా ఇదే దృశ్యం పునరావృతమవుతూ ఉంది. దీనివల్ల ప్రతికూల పరిస్థితులే తప్ప సానుకూల స్థితిగతులు కానరావు. మరి ఏమిటి ప్రయోజనం? అన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. ఛత్తీస్‌గఢ్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వలస వచ్చిన గుత్తికోయలు, మావోయిస్టుల భావజాలంతో ఎంతోకొంత ప్రభావితమైనవారు ఇటీవల చంద్రుగొండ అటవీ అధికారి శ్రీనివాసరావును దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణలోనూ హింస- ప్రతిహింస



పరంపర దశాబ్దాలుగా కొనసాగుతున్న విషయం విదితమే. ఎవరైనా దీన్ని ఎలా ఆహ్వానిస్తారు? ఓవైపు నింగిలోకి ప్రైవేట్ ఉపగ్రహాలను పంపుతూ ఉంటే, ఇలా హత్యలు, అత్యాధునిక ఆయుధాలతో దాడులు, రాకెట్ లాంఛర్లతో విరుచుకుపడడం, విధ్వంసాలకు తెగపడటం విడ్డూరంగా కనిపిస్తుంది. తమ రాజకీయ దృష్టికోణం, సిద్ధాంతం ఆధారంగానే పేదలకున్యాయం జరగాలని, వారికి రాజ్యాధికారం దక్కాలని ఈ పంథా ఎంచుకున్నామని మావోయిస్టులు హింసను ఎంత సమర్థించుకున్నా విశాలప్రజానీకం దాన్ని అంగీకరించే పరిస్థితి లేదు. ఆ విషయం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. మరి వారివాదన ఎలా ఆమోదనీయం. వర్తమానంలో హక్కులు, బాధ్యతలు, రాజ్యాంగం కల్పిస్తున్న రక్షణలు, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్న సాధికారత చైతన్యం చుట్టూనే ప్రజలు పరిభ్రమిస్తున్నారు తప్ప అరణ్యాల వెంట ఆయుధాలు పట్టుకుని తిరగాలని భావించడం లేదు. ఆ మార్గానికి కాలం చెల్లిందని ప్రపంచ పరిణామాలు చాటి చెబుతున్నాయి. మావో ఆలోచన, ఆయన పంథా చైనాలోనే వీగిపోయింది. అక్కడ దశాబ్దాల క్రితమే వారి ప్రధాన నాయకులే ప్రపంచంతో కలిసి నడవడం ముఖ్యమని ప్రకటించి అంతవరకు తీవ్రంగా వ్యతిరేకించిన విధానాలను అక్కున చేర్చుకుని, శరవేగంగా అభివృద్ధి బాటపట్టారు, సాధించారు. ఆ దూకుడుకు ప్రపంచమే నిర్ఘాంతపోయింది. మరి భారత మావోయిస్టులు మాత్రం ఆ కీలక పరిణామాన్ని, మార్పును, సాంకేతిక సామాజిక రంగాల్లో చోటు చేసుకున్న విప్లవాత్మక, గుణాత్మక పద్ధతుల్ని పట్టించుకోకుండా ఇలా హింసావృత్తంలో చట్రంలో తిరుగుతూ, విధ్వంసాలకు పాల్పడుతూ పేదప్రజల సంక్షేమం, రాజ్యాధికారం గూర్చి మాట్లాడటం పరస్పర విరుద్ధఅంశం. వర్తమానంలో ప్రపంచమంతటా ప్రజాస్వామిక పవనాలు బలంగా వీస్తున్న విషయాన్ని వాస్తవాల్ని విస్మరించి వందేళ్ల క్రితపు మావో ప్రతిపాదనలను తలకెత్తుకోవడమంటే చదివేస్తే ఉన్న మతిపోయిందన్న చందంగాఉంది. భారత రాష్ట్రపతిగా దౌప్రది ముర్ము ఎన్నిక అనంతరం, ఆదివాసీల సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి పెద్దపీటవేసిన, వేస్తున్న విషయం తెలిసిందే. ఆదివాసీల్లోనూ ఉత్సాహం, తెలివిడి, చైతన్యం పెరిగింది. ఈ విషయాన్ని అనేక సామాజిక మాధ్యమాల ద్వారా ప్రపంచానికి తెలుస్తోంది. రాజ్యాధికారం వారిచేతికి వస్తేనే నిజమైన అభివృద్ధి జరుగుతుందనేది కేవలం నినాద ప్రాయమైనమాట. ఆధునిక యుగంలో వ్యక్తులు, సమూహాలు సంపూర్ణంగా వికాసం చెందాలంటే వారు సమకాలీన జ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించినప్పుడే అది సాధ్యమవుతుందని అనుభవం చెబుతోంది. ఆ రుజువులు అంతటా కనిపిస్తున్నాయి. దీన్ని విభేదించే నిపుణులు మేధావులు ఎవరూ లేరు. స్వప్రయోజనాలు ఆశించే వారు తప్ప! మరి ఈ మార్గాన్ని విద్య, విజ్ఞాన, చైతన్య అవగాహన మార్గాన్ని విస్మరించి తమ సౌకర్యార్థం ఆ పద్ధతిని తులనాడుతూ, అది పాలకులకు పనికొచ్చేదే తప్ప పాలితులకు కాదని కుతర్కంతో వాదనలతో ఇతరుల నోళ్లు మూయించే విధానం ఎంత కాలం మనగలుగుతుంది? భేషజాలకు పోకుండా కొంతమంది నాయకులకు విధేయతను ప్రకటించాలని, కొనసాగించాలని, నమ్మిన సిద్ధాంతం సతతం హరితమన్న సంకుచిత విశ్వాసం వల్ల ఒరిగేది శూన్యం. ఎప్పుడైనా ఎక్కడైనా ప్రజల సంక్షేమం, సాధికారత ముఖ్యం. ఆ జీవనాడి మావోయిజంలో లేదని దశాబ్దాలుగా పదే పదే రుజువవుతున్నా హింస- ప్రతిహింస చట్రంలోనే కూరుకుపోవడం, ఇరుక్కుపోవడం ఎవరికీ ఆమోదయోగ్యంకాదు. దాన్నుంచి బయటపడడమే శ్రేయస్కరం. ●

# రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ ఐక్యంగానే ఉంది

## భారత్ జోడోయాత్ర రాష్ట్రంలో విజయం సాధిస్తుంది



## కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్‌పైలట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో ఐక్యంగా ఉందని, భారత్ జోడో యాత్రను మిగతా రాష్ట్రాల్లో కన్నా ఎక్కువగా రాజస్థాన్‌లో విజయవంతం చేసేదిశగా దృష్టి పెడుతున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సచిన్‌పైలట్ ఆదివారం అన్నారు. పార్టీలో నెలకొన్న అంతర్గత కుమ్ములాటల ప్రభావం భారత్ జోడో యాత్రపై పడుతుందన్న భయాందోళనలను ఆయన తోసిపుచ్చారు. పార్టీ అధిష్ఠానంతో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోట్‌కు విభేదాలున్నాయంటూ బిజెపి చిలువలు పలువలు చేస్తున్నదని పైలట్ దుయ్యబట్టారు. తమ పార్టీలో కుమ్ములాటల సంగతేమిటో కానీ, బిజెపిలో ముఖ్యమంత్రి పదవి కోసం కనీసం ఓ డజను మంది కాచుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపిలో అనైక్యత చాలా ఎక్కువని, అందువల్లనే గత నాలుగేళ్ల నుంచి ఆ పార్టీ వారు రాజస్థాన్‌లో సరైన ప్రతిపక్షంగా ఉండలేకపోయారని రాజస్థాన్‌లో భారత్ జోడో యాత్ర ప్రవేశించిన రోజు ఓ ఇంటర్వ్యూలో సచిన్‌పైలట్ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. భారత్ జోడోయాత్ర స్థితి రాజస్థాన్‌లో ఎలా ఉండబోతున్నదని, అశోక్‌గెహ్లోట్ ఎన్‌డిటివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పార్టీపై చేసిన విమర్శల గురించి పైలట్ స్పందిస్తూ.. అటువంటి భయాందోళనలు అవసరమే లేదని మీడియాలో వచ్చిన కథనాలను తోసిపుచ్చారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విషయంలో పార్టీలో పూర్తిస్థాయిలో ఏకాభిప్రాయం ఉందని ఆయన అన్నారు. అలాగే యాత్ర విజయవంతం కావడానికి తామంతా శ్రమిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీలో వ్యక్తిగత అంశాలకు ప్రాధాన్యత లేదని, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికే తామంతా కృషి చేస్తున్నామన్నారు. ఆ దిశగా రాహుల్‌గాంధీ యాత్ర పార్టీకి మరింత ప్రోత్సాహాన్ని, ఊతాన్ని ఇస్తుందని, రాష్ట్రంలో వచ్చే 12 నెలల కాలంలో ఎన్నికలు రాబోతున్నాయని రాజస్థాన్ మాజీ డిప్యూటీసిఎం సచిన్‌పైలట్ అన్నారు. గత వారం రోజులుగా జైపూర్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి కెసి వేణుగోపాల్‌తో భారత్ జోడోయాత్రతోపాటు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించామని పైలట్ అన్నారు.
అలాగే అవసరమైన జనసమీకరణకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. ఆ దృష్ట్యా.. రాష్ట్రంలో యాత్ర విజయవంతం విషయంలో ఎటువంటి భయానికి తావు లేదన్నారు.
ప్రజల్లో కావాలనే వివాదాలు సృష్టిస్తున్నారని, అలాగే మీడియాలో కథనాలు వండివారుస్తున్నారని, అంతే కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో ఐక్యంగా ఉందని, మిగతా రాష్ట్రాల్లో కన్నా రాజస్థాన్‌లో యాత్ర మరింత ఎక్కువగా సక్సెస్ అవుతుందని సచిన్‌పైలట్ స్పష్టం చేశారు. రాజస్థాన్‌లో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చరిత్ర సృష్టిస్తుందని, అఖండ విజయం సాధిస్తుందని సచిన్‌పైలట్ ధీమా వ్యక్తం చేశారు.

# భారత్‌లో జి 20 సదస్సు నిర్వహణపై




# నేడు అఖిలపక్ష సమావేశం

## పార్టీల అధ్యక్షులను ఆహ్వానించిన కేంద్రం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 4 :** వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌లో జరిగే జి 20 సదస్సు నిర్వహణపై సోమవారం కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నది. ప్రధాని మోడీ హాజరయ్యే ఈ సమావేశానికి దాదాపు 40 పార్టీల అధ్యక్షులను పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ సమావేశానికి విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ కూడా హాజరు కానున్నారు. సదస్సు నిర్వహణకు సంబంధించిన వ్యూహం, చర్చల విషయంలో అఖిలపక్ష నేతల నుంచి కేంద్రం సూచనలు, సలహాలు స్వీకరించనున్నది. భారత్‌కు అధికారికంగా జి 20 అధ్యక్ష బాధ్యతలను ఈ ఏడాది డిసెంబర్ 1న అప్పగించారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ 9,10 తేదీల్లో ఢిల్లీలో జి 20 సదస్సు జరగనుంది. ఈలోగా దేశవ్యాప్తంగా ఈ సదస్సు విషయంలో 200 సమావేశాలను నిర్వహించనున్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ సమావేశాలు నిర్వహిస్తారు. ఢిల్లీలో జరిగే సదస్సుకు జి 20 సభ్య దేశాల అధినేతలు, ప్రతినిధులు రానున్నారు. అఖిలపక్ష సదస్సుకు హాజరయ్యేందుకు తాను ఆదివారమే ఢిల్లీ చేరుకుంటున్నానని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. తాను బెంగాల్ ముఖ్యమంత్రిగా కాకుండా, తృణమూల్ కాంగ్రెస్ ఛైర్‌పర్సన్‌గా ఈ సమావేశంలో పాల్గొంటానని మమత తెలిపారు. జి 20 అనేది ప్రపంచంలోని అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల ఉమ్మడి వేదిక. ఇందులో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, చైనా, ఫ్రాన్స్, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్,రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యుకె, అమెరికా, యూరోపియన్ యూనియన్ సభ్యదేశాలుగా ఉన్నాయి.

# 65 కోట్లకు చేరువగా కరోనా బాధితులు

## 66.46 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, డిసెంబరు 4:** ప్రపంచ వ్యాప్తంగా కరోనా కేసులు క్రమేపీ పెరుగుతూ పోతున్నాయి. రోజురోజుకూ కొత్తకేసులు నమోదవుతుండటమే ఇందుకు కారణం. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 64.98 కోట్లమందికిపైగా కరోనా బారినపడితే వారిలో 66.46 లక్షలమందిచనిపోయారు. మరో 37,081 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.71 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.61 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.92 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.64 లక్షలమంది చనిపోయారు. మరో 7689 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.65 లక్షలమందిచనిపోయారు. మరో 8724 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.50 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20కోట్లకుపైగా కేసులు వెలుగులోకి రాగా వారిలో 14.99 లక్షలమందిచనిపోయారు. మరో 9516 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 76.30 లక్షలమందితో వైరస్ చెలగాటం ఆడుతోంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.53 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 13.36 లక్షలమంది చనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.32కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,90,728 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,121 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,35,292 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.31కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 22,359 మంది చనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,10,793 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలుప్రకటించాయి.

# రెండో దశలో విపక్షాలను తొక్కేస్తూ బిజెపి ప్రచారం

## ఓటర్ల జాబితాలో ఒక్కోపేజీకి ఒక్కో ఇన్‌ఛార్జి

## నియోజకవర్గానికి 300 వాట్సాప్‌గ్రూపులు



**అహ్మదాబాద్, డిసెంబరు 4:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల రెండోదశకుగాను బిజెపి అన్ని పార్టీలకంటే ప్రచారంలో అగ్రగామిగా నిలిచింది. బూత్‌స్థాయి నేతలను సమన్వయం చేయడంతోపాటు రెండో విడతకోసం సుమారు బూత్‌స్థాయినుంచి 300కుపైగా వాట్సాప్‌గ్రూపులు ఓటర్లను ప్రభావితంచేస్తూ ప్రచారంచేసాయి. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీలకంటే బిజెపి ప్రచారంలో కొత్తకొత్త విధానాలతో ముందుకుదూసుకుపోయింది. బూత్‌మేనేజర్లస్థాయినుంచే ప్రచారాన్ని కట్టుదిట్టంచేసింది. ప్రధాని నరేంద్రమోడీ, ఆప్ లీడర్ ఢిల్లీసీఎం అరవింద్‌కేజ్రీవాల్‌లు తుదివిడతప్రచారంలో అత్యంత బిజీగా గడిపారు. కాంగ్రెస్ మాత్రం తన తక్కువస్థాయి ప్రచారంతోనే ముగించిందని చెప్పాలి. బిజెపికి చెందిన 300 బూత్ వర్కర్లలో ఒకరైన రమేష్‌భాయ్ ఓటర్లకు పార్టీ రిస్ట్‌బ్యాండ్లను పంపిణీచేసారు. ఎన్నికల జాబితాలపై గదద్ద నిఘాను ఉంచుతూ ఎక్కడికక్కడ వ్యూహం అమలుచేసారు. దనిలిందా వాస్తవానికిముస్లింలు అత్యధికంగా నివసించే ప్రాంతం. కాంగ్రెస్‌కు మంచి పట్టున్న ప్రాంతం. అయితే క్షేత్రస్థాయిలో బిజెపిని ఎక్కడా కాంగ్రెస్ కట్టడిచేయలేకపోయింది. ఎన్నికల ఓటర్ల జాబితాలో ఒక్కోపేజీకి ఒక ఇన్‌ఛార్జిని ప్రకటించారు. పన్నాప్రముఖ్‌గా అక్కడ రమేష్‌భాయ్‌ని పిలుస్తారు. బిజెపి పన్నాకమిటీ ఒక్కొక్క కమిటీలోను 30 మంది ఓటర్లు వారి పరిధిలో కేటాయించారు. నావరకూ నాకు ఆరుగురు ఓటర్లు ఉన్నారని, ప్రతి బూత్‌కు పన్నాప్రముఖ్ ఉంటారని, ఆరు బూత్ వర్కర్లు ప్రతి ఎన్నికల పేజీ కమిటీలో ఉంటారని చెప్పారు. దనిలిందలో 14వేల మంది కార్యకర్తలు ఇదేవిధంగా పనిచేస్తున్నట్లుతెలిపారు. ఇంటింటికివెళ్లి ప్రచారంచేసి ఓటర్లను పోలింగ్‌రోజు కేంద్రాలకు తరలించడం వీరి బాధ్యత. బిజెపి కేంద్ర కార్యాలయంవద్ద జనసమూహాలతో అత్యంత రద్దీగా కనిపిస్తుంటే కాంగ్రెస్ కార్యాలయం వద్ద అసలు ఎలాంటి రద్దీకూడా కనిపించలేదు. కాంగ్రెస్ బూత్ అధ్యక్షుడు తమ పార్టీ ప్రచార సరళిని సమర్థించారు. మేం కూడా ప్రచారంచేస్తున్నామని, అయితే మాసొంత విధానంలో వెళ్లామన్నారు. అందుకే ప్రధాని కాంగ్రెస్ నిశ్శబ్దప్రచారంచేస్తోందని చెప్పారని అదేచేస్తున్నట్లు బూత్ అధ్యక్షుడు తెలిపారు. సుమారు రెండువేలమంది కాంగ్రెస్ కార్యకర్తలు ఓటర్లను కలుసుకుంటున్నారని, అంతే కాకుండా లక్షలాది వర్కర్లను సైన్యం తరహాలో నియమించిందన్న వార్తలను కూడా ఆయన ఖండించారు. ఇక ఆప్ కార్యాలయంలో డజన్లకొద్దీ బూత్ వర్కర్లు కనిపించారు. వీరంతా బిజెపి లేదా కాంగ్రెస్‌లనుంచి వచ్చినవారే. ప్రజలకు ప్రత్యామ్నాయం అవసరమని తాము ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఉచితాలపై వివరణ ఇచ్చామని విద్యుత్ బిల్లులు, వాటర్ బిల్లు, మహిళలఖాతాల్లో నగదుజమ వంటివి చూపించినట్లు తెలిపారు. సోషల్‌మీడియాలోకూడా బిజెపి ప్రత్యర్థులకంటే ముందంజలో ఉంది. 300కిపైగా వాట్సాప్‌గ్రూపులను సృష్టించింది. ప్రతినిజయోజకవర్గంలోను భారీ సంఖ్యలో వాట్సాప్‌గ్రూప్‌లు ఏర్పాటుచేసి విస్తృత ప్రచారంచేసింది. అదే కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీలు నియోజకవర్గానికి 20చొప్పున ఏర్పాటుచేసాయి. వాట్సాప్‌గ్రూపుల్లో వందలాదిగా బిజెపి బూత్ వర్కర్లు ఓటర్లకు అనునిత్యం తమతమ పార్టీ ప్రణాళికలపై చెపుతూ వచ్చారు. పాకిస్థాన్‌నుంచి యాంటిసిక్కు దాడులు, కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా ప్రచారంకొనసాగించారు.

# మహిళామార్చ్‌తో ప్రియాంక ఇక నేరుగా ఎంట్రీ!

## జోడోయాత్ర ముగింపుతోనే మహిళా మార్చ్ షురూ



**న్యూఢిల్లీ,డిసెంబరు 4:** ఇక కాంగ్రెస్ ప్రత్యక్షరాజకీయాల్లోకి ప్రియాంక గాంధీ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. రాహుల్‌గాంధీ భారత్‌జోడోయాత్రతో మంచి బిజీగా పార్టీ కార్యక్రమాల్లోకొనసాగుతున్న తరుణంలో రాహుల్‌సోదరి ప్రియాంక కూడా పార్టీకోసం ఇక ప్రజల్లోకిరావాలనినిర్ణయించుకున్నారు. వాస్తవానికి ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలసమయంనుంచీ పార్టీకోసం క్రియాశీలకంగా మారిన ప్రియాంక ఇపుడు 2024 ఎన్నికలే లక్ష్యంగా కొత్తనిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం అన్ని రాష్ట్రాల్లోను పాదయాత్రకు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ముహూర్తం నిర్ణయించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కన్యాకుమారిలోప్రారంభించి కాశ్మీర్‌వరకూ వెళుతున్న యాత్ర ఏడు రాష్ట్రాల్లో పూర్తిచేసారు. మధ్యప్రదేశ్‌లో ప్రస్తుతం కొనసాగుతోంది. రాహుల్ యాత్రకు అన్ని రాష్ట్రాలనుంచి మంచి స్పందన ఉంది. రాహుల్ యాత్రలో పార్టీ కీలకనేతలు కూడా పాల్గొంటున్నారు. ఇప్పటికే సోనియా గాంధీతోపాటు ప్రియాంకసైతం తన సోదరుడి యాత్రలోపాల్గొని సంఘీభావంప్రకటించారు. ఇక ఇప్పుడు తన సోదరుడి పాదయాత్రముగుస్తూనే తాను కూడా యాత్రచేయాలనినిర్ణయించారు. వచ్చే ఏడాది రెండునెలలపాటు పార్టీపరంగాప్రియాంక మహిళామార్చ్‌ను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. జనవరి 26 నుంచి మార్చి 26వరకూ పాదయాత్ర కొనసాగుతుందని అన్ని రాష్ట్రాలరాజధానుల్లోను ఇదిజరుగుతుందని ఆయన వివరించారు. కాగా రాహుల్ భారత్‌జోడో యాత్ర ముగింపురోజునే ప్రియాంక మహిళామార్చ్ ప్రారంభం కానుంది. ఈనెల 7వ తేదీనుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలకు రాహుల్ గైర్హాజరుకానున్నారు. పార్టీ అధ్యక్షపదవిసైతం కాదనుకున్న రాహుల్‌ప్రస్తుతం ఈ జోడోయాత్రపైనే ఫోకస్‌పెట్టారు. ప్రియాంక ఈ యాత్ర తర్వాత తెలంగాణప్రాంత పార్టీ వ్యవహారాలపై ఫోకస్‌పెడతారని సమాచారం.

# ఒకే వ్యక్తిని పెళ్లాడిన కవలలు!

## మహారాష్ట్రలో విచిత్ర వివాహంపై ఆశ్చర్యం

**సోలాపూర్(మహారాష్ట్ర), డిసెంబరు 4:** మహారాష్ట్రకు చెందిన ఇద్దరు ఐటి నిపుణులు అందులోనూ కవలలుగా పుట్టిన ఇద్దరు యువతులు ఒకే వ్యక్తిని వివాహం చేసుకోవడం ఆప్రాంతంలో ఆశ్చర్యానికి గురిచేసింది. శుక్రవారం మల్‌షిరాస్ తహసీల్‌లోజరిగిన ఈ వివాహానికి సంబంధించిన విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ఐపిసి సెక్షన్ 494 కింద పోలీసులు కూడా వారిపై కేసులునమోదుచేసారు. అక్లుజ్‌పోలీస్‌స్టేషన్‌కు అందిన ఫిర్యాదుమేరకు వీరిపై కేసులునమోదయ్యాయి. జీవితకాలంలో భర్త లేదా భార్య బతికుండగానే మళ్లీపెళ్లి సెక్షన్‌ను వీరికి వర్తింపచేసారు. ఫిర్యాదుప్రకారం 36 ఏళ్ల వ్యక్తి కవలసోదరీలను పెళ్లిచేసుకున్నట్లు ఉంది. వీరిద్దరూ కూడా ఐటి రంగంలో పనిచేస్తున్నవారు కావడం విశేషం. పెళ్లికుమార్తెలకుటుంబాలు, పెళ్లికుమారుడి కుటుంబం కూడా ఈ విచిత్ర వివాహానికి అంగీకరించారు. ఈ బాలికలు వారి తల్లితోకలిసి ఉంటున్నారు. వారి తండ్రి కొన్నిరోజులక్రితమే కన్నుమూసినట్లు కూడా తేలింది. తన తల్లికి భారం కాకూడదని భావించారో ఏమోకానీ ఇద్దరూ కూడా ఒక్కరినే పెళ్లిచేసుకోవాలనినిర్ణయించుకని 36 యేళ్లున్న వారు ఒకేవ్యక్తిని పెళ్లాడారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 226, మృతి ఒక్కరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,73,392

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 226 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,392 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,38,235 మంది కోలుకోగా 4529 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,628కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,937కి చేరగా,79,87,202 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,571కి చేరింది.అందులో 67,53,453 మంది కోలుకున్నారు.71,500మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,362కి చేరింది.అందులో 40,29,425మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,186కి చేరింది.అందులో 35,55,994 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# పివోకెపై భారత్ కలలు కంటోంది.. పాక్ ఆర్మీ చీఫ్

**ఇస్లామాబాద్, డిసెంబరు 4:** పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న భారత్ కల ఎప్పటికీ కలగానే మిగిలిపోతుందని పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ సయ్యద్ అసీం మునీర్ పేర్కొన్నారు. ఇటీవలే ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన మునీర్ పివోకెలో పర్యటించారు. ఈ సందర్భంగా లైన్ ఆఫ్ కంట్రోల్ దగ్గర పరిస్థితులను పర్యవేక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పాక్ భూభాగంలో ఒక్క ఇంచు జాగాను కూడా వదులుకోబోమని స్పష్టం చేశారు. మాతృభూమిని కాపాడుకోవడానికి పాక్ సైనికులు ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటారని వివరించారు. శత్రువుకు ధీటుగా జవాబు చెబుతారని మునీర్ పేర్కొన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ వ్యవహారంపై భారత ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఇటీవల మీడియాతో మాట్లాడారు. పివోకెను స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలిస్తే వెంటనే అమలు చేయడానికి భారత సైన్యం సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ స్పందించారు. తమ దేశ భూభాగాన్ని కాపాడుకోవడం పాక్ సైనికులకు తెలుసని చెప్పారు.



# గ్యాంగ్‌స్టర్ హత్యకేసులో ఐదుగురు నిందితులు పట్టివేత

**సికార్,(రాజస్థాన్),డిసెంబరు 4:** గ్యాంగ్‌స్టర్ రాజుథేట్ హత్యకు సంబంధించిన కేసులో పోలీసులు 24 గంటల్లోనే ఐదుగురుసభ్యులను అరెస్టుచేసారు. రాజుతోపాటు మరో వ్యక్తి ఈ ప్రత్యర్థి గ్యాంగ్‌జరిపిన కాల్పుల్లో చనిపోయిన సంగతి తెలిసిందే. నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నించడంతో వారు కాల్పులుజరిపారు. ఎదురుకాల్పులు జరపగడంతో వారిలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. థెట్ అప్పటికే ఒక వాంటెడ్ గ్యాంగ్‌స్టర్. చనిపోయినవారిలో తన కుమార్తెను కలిసేందుకు వెళుతున్న తారాచంద్ కద్వాసారాకూడా కాల్పులకు చనిపోయాడు. కాల్పుల్లోబుల్లెట్లు ఆతనికి కూడా తగలడంతో ఆయన కూడా చనిపోయాడు. నిందితులు రాజుథేట్‌వైపు కాల్పులుజరుఇపారు. ఆతడితోపాటు రాజు సన్నిహితుడేమోనని భావించి అమాయక పౌరునిపైనా కాల్పులకు తెగబడ్డారు. కద్వాసారా కారు తాళాలు లాక్కుని అక్కడినుంచి పారిపోయారు. థేట్ గ్యాంగ్‌స్టర్‌గా ఇపుడు 30 క్రిమినల్‌కేసులు ఎదుర్కొంటున్నాడు. మరోక్రిమినల్ ఆనంద్‌పాల్‌సింగ్‌తో ఎప్పుడూ శతృత్వం నడుస్తోంది. సింగ్‌పోలీస్ కాల్పుల్లో2017 జూన్‌లో చనిపోయాడు. ప్రస్తుతం రాజు బెయిల్‌పై విడుదలయి విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. రాజకీయాల్లోకి రావాలని చూస్తున తరుణంలోనే ఆతన్ని మాటువేసి కాల్పులుజరిపి హతమార్చారు. డిజిపి ఉమేష్‌మిశ్రా మాట్లాడుతూ పోలీసులు సికార్ నివాసితులు మనిష్‌జాట్, విక్రమ్ గుర్జార్, హర్యానాకుచెందిన సతీష్‌కుమార్; జతిన్ మేఘ్‌వాల్,నివీన్ మేఘ్‌వాల్‌లను అరెస్టుచేసినట్లు తెలిపారు.ఆయుధాలతోపాటే ఐదుగురు నిందితులను ఈకేసుకు సంబంధించి అరెస్టుచేసినట్లు సిఎం గెహ్లోత్‌కూడా తెలిపారు. నిందితులకు సత్వరమే కఠినశిక్షలుపడేవిధంగా విచారణ వేగవంతంచేయాలనికోరారు. తేట్ చనిపోయిన వెంటనే మరో వ్యక్తి రోహిత్ గోదారా అనేవ్యక్తి తనకుతాను లారెన్స్ బిష్ణోయి గ్యాంగ్‌సభ్యుడిగా పేర్కొంటూ ఈ హత్యకు తామే బాధ్యులమని చెప్పాడు. ఆనంద్‌పాల్‌సింగ్, బల్బీర్ బనుడా హత్యలకు ప్రతీకారంగానే ఈ హత్యలుచేసినట్లు తెలిపారు. ఆనంద్‌పాల్‌సింగ్ గ్యాంగ్ సభ్యుడయిన బానుడాను బికనీరుజైలులోనే 2014 జులైలో హతమార్చారు. ఈ హత్యవెనుక రాజు హస్తం ఉందని అందరూ భావించారు. ఆ తర్వాత గోదారా మరో ఫేస్‌బుక్‌పోస్టును వదుదలచేసారు. తమకు రాజుథేట్‌తోనే ప్రతీకారమని, అమాయక పౌరుడు కద్వాసారా చనిపోవడం దురదృష్టకరమని, ఆయన కుటుంబానికి క్షమాపణలు చెప్పాడు.నాగౌర్‌ప్రాంతానికి చెందిన రైతు కావడంతో ఆయన కులస్తులు, రైతు కులానికి మొత్తం క్షమాపణలుచెప్పాడు. కద్వాసారా కుటుంబాన్ని ప్రతి అంశంలోను అండగా ఉంటానని ప్రకటించారు. సిసిటివి ఫుటేజిలో కనిపిస్తున్న దానిప్రనకారంచూస్తే ఐదుగురు మనుషులు రాజుతో కలిసి ఆయన ఇంటివద్దగేటుబయట నిలుచున్నారు. ఒక ట్రాక్టర్ ట్రాలీతోసహా ఇంటిముందుకు వచ్చిన ఆగగానే హంతకులు రాజుకు గురిపెట్టి కాల్పులుజరిపారు. ట్రాక్టర్‌డ్రైవర్‌కూడా ఈ హత్యలోపాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరో విడియోక్లిప్‌లో నిందితులు హత్యానంతరం వెళ్లిపోతున్నట్లు కనిపించింది.




# నిరసనలతో దిగివచ్చిన ఇరాన్ పెద్దలు

## నైతిక పోలీస్ విభాగాన్ని రద్దు చేసిన ఇరాన్

## వెల్లడించిన అటార్నీ జనరల్ మొహమ్మద్ జాఫర్ మోంతజేరి

**టెహ్రాన్, డిసెంబరు 4:** రెండు నెలలకు పైగా కొనసాగుతున్న హిజాబ్ ఆందోళనల క్రమంలో ఇరాన్ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. అమీని మృతికి కారణమైందని ఆరోపణలు ఉన్న నైతిక పోలీసు విభాగాన్ని రద్దు చేసింది. నైతిక పోలీసు విభాగానికి న్యాయవ్యవస్థతో సంబంధం లేదు. దాన్ని రద్దు చేశాం అని దేశ అటార్నీ జనరల్ మొహమ్మద్ జాఫర్ మోంతజేరి ప్రకటించినట్లు ఓ వార్తా సంస్థ తెలిపింది. హిజాబ్ చట్టాన్ని మార్చాల్సిన అవసరం ఉందా? అనే అంశంపై పార్లమెంటు, న్యాయవ్యవస్థలు కలిసి సమాలోచనలు జరుపుతున్నాయంటూ అటార్నీ జనరల్ వెల్లడించిన మరుసటి రోజే ఈ ప్రకటన వచ్చింది. ఈ యేడాది సెప్టెంబరులో అమీని అనే యువతి హిజాబ్‌ను సరిగా ధరించలేదన్న అభియోగంపై అక్కడి నైతిక విభాగం పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే వారి కస్టడీలో తీవ్రంగా గాయపడి ఆమె మరణించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో అమీని మృతిపై సెప్టెంబరు 17న నిరసనలు మొదలయ్యాయి. క్రమంగా ఉధృతంగా మారి రాజధాని టెహ్రాన్‌తో సహా దేశవ్యాప్తంగా అనేక చోట్లకు వ్యాపించాయి. రెండు నెలలకు పైగా ఇప్పటికీ ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. మరోవైపు స్థానిక భద్రతా బలగాలు ఈ నిరసనలను కర్కశంగా అణచివేస్తోన్నయన్న విమర్శలు వస్తున్నాయి. ఇరాన్‌లో షరియా చట్టం ప్రకారం ఏడేళ్లు దాటిన బాలికలు, మహిళలు తప్పనిసరిగా డ్రెస్‌కోడ్ పాటించాలి. తమ జుట్టును పూర్తిగా కప్పి ఉంచేలా హిజాబ్ ధరించాలి. హిజాబ్ చట్టాన్ని ఉల్లంఘించే మహిళలను అరెస్టు చేసేందుకు కూడా వీలు కల్పించారు. ఆ చట్టం అమలును పర్యవేక్షించేందుకు 2005లో నైతిక పోలీసు విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇది ఇరాన్‌లో ఒక ప్రత్యేక పోలీసు విభాగం.




# ఉత్తరాఖండ్: అంకిత హత్యకేసులో నిందితులకు నార్కో అనాలిసిస్ పరీక్షలు

**డెహ్రాడూన్, డిసెంబరు 4:** ఉత్తరాఖండ్‌లో రిసార్టు రిసెప్షనిస్టు అంకితా భండారి హత్యకేసు ఆరాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రధాన నిందితుడు రిసార్టు యజమాని పులకిత్‌ఆర్య భారతీయ జనతాపార్టీ నాయకుడు వినోద్ ఆర్యకుమారుడు కావడంతో రాజకీయ దుమారం కూడా రేగింది. ఈకేసులో పులకిత్‌సహా ముగ్గురునిందితులకు నార్కోపరీక్షలను చేస్తున్నారు. ఈ కేసులో పులకిత్ ఆర్యతోపాటు ఆతని స్నేహితులు సౌరభ్ భాస్కర్, అంకిత్ గుప్తాను పోలీసులు అరెస్టుచేసారు. ప్రధాన అభియోగాలు ఎదుర్కొంటున్న ఈముగ్గురికీ నార్కో అనాలిసిస్ పరీక్షలునిర్వహించాలని దర్యాప్తు బృందం కోర్టులో దరఖాస్తుచేసింది. కోర్టునుంచి అనుమతి వచ్చిన వెంటనే వీరికి పరీక్షలునిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. నార్కో పరీక్షల అనంతరమే దర్యాప్తు బృందం కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేయనుంది. సాక్ష్యాధారాలను పటిష్టంచేసేందుకు నిందితులను కఠినంగా శిక్షించేందుకు నార్కోపరీక్షలుచేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రిషికేష్ సమీపంలోని పులకిత్ ఆర్య నడుపుతున్న రిసార్టులో రిసెప్షనిస్టుగాపనిచేస్తున్న 19 ఏళ్ల అంకిత భండారి సెప్టెంబరు 18న అదృశ్యం అయింది. వ్యభిచారం చేయడానికి నిరాకరించడంతో అంకితాను హత్యచేసి తొలుత ఆమె తప్పిపోయిందంటూ పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నంచేసారు. సెప్టెంబరు 24న అంకిత మృతదేహం లభించింది. ఈకేసులో పులకిత్‌పేరు రావడంతో ఆతని తండ్రి వినోద్ ఆర్యను బిజెపినుంచి బహిష్కరించారు. ఆ రిసార్టునుకూడా అధికారులు అక్రమకట్టంగా ప్రకటించి కూల్చివేసారు.

# దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నా విదేశీ టీకాల అనుమతికి జిన్‌పింగ్ నో



**బీజింగ్, డిసెంబరు4:** చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మొండిపట్టుదల ఆ దేశ ప్రజల ప్రాణాలమీదకి తెస్తోంది. దేశంలో కరోనా కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. లాక్‌డౌన్‌లు, ఆంక్షలు ఎత్తివేయాలంటూ దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తు తున్నాయి. అధ్యక్ష పదవి నుంచి జిన్‌పింగ్ తప్పుకోవాలంటూ ప్రజలు గొంతెత్తుతున్నారు. ప్రజలు ఇలా రోడ్డెక్కడం కమ్యూనిస్ట్ పార్టీ ప్రభుత్వానికే కాక, జిన్‌పింగ్‌కు వ్యక్తిగతంగానూ ప్రభావం చూపే అవకాశం ఉంది. దేశంలో పరిస్థితి ఇలా ఉంటే కరోనాపై సమర్థంగా పనిచేసే పాశ్చాత్య టీకాలను అంగీకరించే విషయంలో జిన్‌పింగ్ మొండిగా వ్యవహరిస్తున్నారని నేషనల్ ఇంటెలిజెన్స్ అమెరికా డైరెక్టర్ అవ్రిల్ హైన్స్ అన్నారు. దేశంలో కరోనా కేసులు ఆల్‌టైం హైకి చేరుకుంటున్నాయి. జీరో కొవిడ్ విధానాన్ని అనుసరిస్తున్న చైనాలో ఇది ఆర్థిక వ్యవస్థ మందగమనానికి కారణమైంది. లాక్‌డౌన్‌లు, ఆంక్షలు ప్రజల్లో అశాంతిని రేకెత్తించాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో లాక్‌డౌన్, పరీక్షల నిబంధనలను సడలించారు.

## అక్రమాలకు అడ్డాగా ప్రగతిభవన్

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అక్రమాలకు అడ్డాగా ప్రగతి భవన్ మారిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిబిఐ, ఈడి, ఏసిబి నోటీసులు అందుకున్న వారు తప్పు చేసిన వారు, టెండర్లు కావాలనుకునేవారు అక్రమాలు చేయాలనుకునేవారు, టర్మినేట్ అయిన అధికారులు, భూదందాలు, ల్యాండ్, శాండ్ మాఫియాకు ప్రగతి భవన్ కేంద్రంగా మారిందన్నారు. ప్రగతి భవన్ అంటేనే నేరాలకు అడ్డాగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రానైట్ కంపెనీలకు సంబంధించిన నోటీసులు అందుకున్న వ్యక్తులు సిఎం కెసిఆర్‌తో కేసులునుంచి ఎలా తప్పించుకోవాలనే చర్చలు జరిపేందుకు ప్రగతిభవన్‌లో వినియోగిస్తున్నారు. ఇది సరైన విధానం కాదన్నారు.

ఎమ్మెల్యేలకు ఎర విషయంలో నలుగురు ఎమ్మెల్యేలు 20 రోజులు పాటు ప్రగతి భవన్‌లోనే దాక్కున్నారు. సిబిఐ నోటీసులు అందుకున్న ఓ మహిళ భవిష్యత్తు కార్యాచరణపై అనేక నిర్ణయాలు తీసుకునే నిలయడం ప్రగతి భవన్‌లో మారిందన్నారు. మియాపూర్, హాఫీజ్‌పేట భూములకు సంబంధించిన వివాదం సమీయంలో కూడా ఇలాగే చేశారు. శాఖ పాలనాపరమైన సమీక్షలను పక్కన పెట్టేశారు. సామాన్యులు ప్రగతిభవన్‌లో వెళ్లాలన్నా, ముఖ్యమంత్రిని కలవాలన్న అవకాశం లేకుండా పోయిందన్నారు. సామాన్యులను కలవని కెసిఆర్...అవినీతి, తప్పులు చేసిన వారిని ఎలా కలుస్తాన్నారు. అన్ని రకాల అనైతిక కార్యక్రమాలు, కుట్రలు, కుతంత్రాలకు ప్రగతిభవన్‌కు అడ్డాగా మారిందన్నారు.

## మహిళలు, బాలికలకు భద్రత కల్పించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలు, బాలికలపై లైగింక దాడులు పెరిగిపోతున్నాయని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. మహిళలు, బాలికలపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, మహిళా కమిషన్ వెంటనే స్పందించి బాధితులకు భద్రత కల్పించడమే కాకుండా భరోసా కల్పించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయంలో విద్యార్థినిపై ప్రొఫెసర్ లైగింకదాడికి పాల్పడ్డాడని, వరంగల్ లా విద్యార్థినిపై లైగింకదాడి జరగడం, హైదారబాద్‌లోని ఒక ప్రైవేటు స్కూల్‌లో నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం చేయడం, మహబూబ్‌నగర్ జిల్లా బాలనగర్ మండలం లోని తండాలో 15 యేళ్ల బాలికపై సాముహిక అత్యాచారం,హత్య ఘటనలు సభ్యసమాజాన్ని నివ్వెర పరుస్తు న్నాయని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ రాష్ట్రంలో మహిళలపై ఏదో ఒక మూల ఇలాంటి నేరాలు జరుగుతున్నాయని .. వెలుగులోకి రాని ఘటనలు కూడా ఉంటున్నాయన్నారు. బాలికలు, మహిళలపై పెరుగు తున్న హింసను అరికట్టడానికి నిందితులకు వెంటనే శిక్షలు పడేలా చూడాలని.. షీటీమ్స్‌ను రాష్ట్రమంతటి విస్తరింప చేసి పకడ్బందీగా అమలు చేయాలని తమ్మినేని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో లైగింక వేధింపులను అరికట్టడానికి ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన హెల్ప్‌లైన్ నెంబర్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని, స్త్రీ స్థాయిని దిగజార్చే అంశాలు, వ్యాఖ్యానాల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహారించాలని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-7

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతు న్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,41,130 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4,111 వరకు చేరింది. ఒక్క రోజులో 3,605 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,38,910 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు కరోనా నుంచి 8,36,963 మంది కోలుకోగా (99.50శాతం) ఆదివారం నలుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 56కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో4 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

## దూరవిద్య వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ రాంరెడ్డికి నివాళులు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** దేశంలోనే మొట్టమొదట దూర విద్యను ప్రవేశపెట్టిన ఘనత ప్రొఫెసర్ రాంరెడ్డికి దక్కిందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎవిఎన్ రెడ్డి కొనియాడారు. దూరవిద్య పితామహుడిగా పేరొందిన ప్రొఫెసర్ జి రాంరెడ్డి 93వ జయంతిని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ 93వ జయంతి సందర్భంగా యూనివర్సిటీ క్యాంపస్‌లో రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. 1980లో దూర విద్యను ప్రారంభించాలని ఆలోచన చేయడమే కాకుండా.. దానిని అమలు చేయించేలా ప్రభుత్వాలను ఒప్పించి దూరవిద్యను సామాన్యులకు అందు బాటులోకి తీసుకొచ్చిన ఘనత ఆయనదేనని జయంతి సందర్భంగా ప్రొఫెసర్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇఎంఆర్‌ఆర్‌సి డైరెక్టర్ ప్రొఫెసర్ వడ్డాణం శ్రీనివాస్, విద్యార్థి సేవల విభాగం డీన్ డాక్టర్ బానోత్ లాల్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పరాంకుశం వెంకటరమణ పలు విభాగాల అధిపతులతోపాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. యూనివర్సిటీలో ఉన్న అన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరై ప్రొఫెసర్ జి రాంరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.



కార్యక్రమంలో పాల్గొన్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, కళావిఎస్.జనార్ధన్‌మూర్తి తదితరులు

## ప్రజలు ప్రేమించిన గాయకుడు ఘంటసాల

### బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

### ఘనంగా శతజయంతి వేడుకలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఘంటసాలకు ఏ బిరుదులు అవసరం లేదని ఆయన పేరే ఒక బిరుదు అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. ఘంటసాల కేవలం గాయకులు మాత్రమే కాదని గొప్ప స్వాతంత్ర్య సమర యోధులు కూడా అని, జైలులో శిక్ష కూడా అనుభవించారని గుర్తు చేశారు. ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఆదివారం గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన అమరగాయకులు ఘంటసాల శతజయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఘంటసాల చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ ఘంటసాల జీవించింది తక్కువ కాలమే అయినా ఆయన పాటలు చిరకాలం నిలిచి ఉంటాయని అన్నారు. ఆయన స్థానం ఎవరూ పూరించలేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్, సాహితీవేత్త డాక్టర్ బి.జయరాములు, గాయకుడు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికార మార్పిడి ఖాయం

## కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయమంత్రి రామ్‌దాస్ అథవాలే



కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయమంత్రి రామ్‌దాస్ అథవాలే

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని తరలిమికొట్టి ఇక్కడ బిజెపి పార్టీ అధికారంలో రావడం ఖాయమని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయమంత్రి రామ్‌దాస్ అథవాలే అన్నారు. ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసి కళాభవన్‌లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'బహుజన రాజ్యాధికార చైతన్య సభ' రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రజా యుద్దనౌక గద్దర్, ఆర్‌పిఐ రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్, రత్నప్రసాద్, ఉపాధ్యక్షులు ఎ.శివరాజ్, రవికుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, మహిళా విభాగం అధ్యక్షురాలు స్నేహలత, రోజారాణి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికార టిఆర్‌ఎస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా మహిళలకు భద్రత కరువైందని, అత్యాచారాలు పెరిగిపోయాయని, అర్హులైన పేదలకు, ప్రధానంగా దళితులకు సహాయ సహకారాలను అందడం లేదని అన్నారు. 2023 నాటికి రాష్ట్రంలో రిపబ్లికన్ పార్టీని రాష్ట్రంలోని గ్రామగ్రామాన విస్తరించడానికి కార్యకర్తలు, నాయకులు అంకితభావంతో పనిచేయాలని ఆయనపిలుపునిచ్చారు. రేపు రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా అధికారమార్పిడి జరిగేంతవరకు విశ్రమించకూడదన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కల్పించిన హక్కులు, అధికారాలను అర్హులైన వారికి అందించే విధంగా తన శాఖ పక్షాన కృషి చేస్తున్నామని అన్నారు. కేంద్రంలో మోదీ అధికారంలో అన్నివర్గాలవారు సంతోషంగా ఉన్నారని అన్నారు.

# ఎస్‌బిఐ నికర లాభం రూ.13,265 కోట్లు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** దేశంలో తొలిసారిగా ఏ బ్యాంకు నమోదు చేయనటువంటి అత్యధిక లాభాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నమోదు చేసింది. ఎస్‌బిఐ ఇటీవల త్రైమాసిక ఫలితాల్లో ఎన్నడూ లేనంత లాభాలను సంపాదించింది. మొత్తం నికర లాభం 13,265 కోట్ల రూపాయలుగా నమోదైంది. గత ఏడాదితో దీన్ని పోల్చి చూస్తే 74 శాతం ఎక్కువ కావడం విశేషం.

ఈ మేరకు దీనికి సంబంధించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ దినేష్‌ఖరా మీడియాతో మాట్లాడుతూ భారత్ ఇప్పటికే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినందున 2027 నాటికి, పరిమాణం పరంగా దేవం మూడవ అతి పెద్దదిగా ఉంటుందన్నారు. ఇదే సమయంలో స్టేట్ బ్యాంక్ భారత ఆర్థిక వ్యవస్థక ఉప్రాక్సీ అని ఆయన వ్యాఖ్యానించారు. భారత్‌లో 47 కోట్ల మంది ఖాతాదారుల ప్రోత్సహం తమకు ఉందని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఖాతాదారుల ఎంపికలను పరిగణలోకి తీసుకుని ప్రతీ ఇంటికి బ్యాంక్ సేవలు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెల్లడించారు. ఖాతాదారులకు అందించే సేవలను మరింత మెరుగుపర్చాలని, ఈ నేపథ్యంలోనే ఎస్‌బిఐ నిరంతర సేవలు అందించేందుకు డిజిటల్ మోడ్‌కు వెళుతోందని చెప్పారు. ఇందులో భాగంగానే యానో వంటి యాప్ సులభమైన సేవలను అందించడంలో సహాయపడిందని తెలిపారు. తమ బ్యాంకు ఆర్థిక పనితీరు పట్ల పలువురు విశ్లేషకులు, ఆర్థిక వేత్తలు, బ్రోకింగ్ హౌస్‌లు ప్రశంసిస్తున్నట్లు చెప్పారు.

# పాలమూరు జిల్లాలో పచ్చి అబద్ధాలు మాట్లాడిన కెసిఆర్

- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** వాల్మీకి బోయాలకు ఎస్టీలో కలపడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన అని చెప్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్, కేంద్రానికి పంపిన తీర్మానం పత్రాన్ని విడుదల చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ డిమాండ్ చేశారు. ఆదివారం పాలమూరు జిల్లాకు వచ్చిన ప్రసంగించిన ముఖ్యమంత్రి అన్ని పచ్చి అబద్దాలు మాట్లాడారని డికె అరుణ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటనపై ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఎనిమిదిన్నర ఏళ్లు గడుస్తున్నా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్న విషయం మరిచిన కెసిఆర్, ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కమీషన్లకు అలావాటు పడి లక్షల కోట్లు పందికొక్కులా మెక్కారన్నారు. కృష్ణా జలాల విషయంలో ఏపి ముఖ్యమంత్రితో లాలూచి పడి తెలంగాణ వాటాను అమ్ముకున్నారని డికె అరుణ ఆరోపించారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన లేని కెసిఆర్, కేంద్రం అడ్డంకులు పెడుతుందని చెప్పి, బిజెపి జాతీయ నాయకత్వాన్ని బదనాం చేసే కుట్ర చేస్తున్నాడని అన్నారు. ముఖ్యమంత్రికి కేవలం తన కుటుంబ సభ్యులను అవినీతి కేసుల నుంచి ఎలా తప్పించాలనే ఆలోచన తప్ప మరొకటి లేదని, అవినీతికి ప్పాలడితే సొంత బిడ్డను కూడా విడిచి పెట్టానని స్వయంగా అసెంబ్లీ సాక్షుగా చెప్పిన కెసిఆర్ తన కూతురి విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు. పాలమూరు జిల్లాలో వలసలు లేవని ముఖ్యమంత్రి గొప్పలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. మంత్రి మల్లారెడ్డి గురించి కెసిఆర్ ఎంతో గర్వంగా పాలమూరు సభలో మాట్లాడటం పట్టి చూస్తే, ముఖ్యమంత్రి టిఆర్‌ఎస్ నాయకులను అవినీతికి ప్రోత్సాహిస్తున్నారని స్పష్టంగా అర్థమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పారదర్శకంగా వైద్యుల బదలీల ప్రక్రియ

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఎంతో కాలంగా బదలీల కోసం ఎదురు చూస్తున్న పబ్లిక్‌హెల్త్ డాక్టర్ల బదలీలు పారదర్శకంగా నిర్వహించారని తెలంగాణ పబ్లిక్‌హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ తెలిపింది. సుదీర్ఘకాలంగా బదలీల కోసం వేచి చూస్తున్న పబ్లిక్‌హెల్త్ డాక్టర్స్ వినతి మేరకు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వైద్యులం దరికీ కోరుకున్న చోట పోస్టింగ్ ఇచ్చి బదలీల ప్రక్రియను 100 శాతం పారదర్శకంగా నిర్వహించారని అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షులు డాక్టర్ కత్తి జనార్ధన్ చెప్పారు. డాక్టర్ల కుటుంబాల సంతోషానికి కారణమైన తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును ఆదివారం అసోసియేషన్ నేతలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి హరీష్ రావు కమిట్‌మెంట్‌తో ఆరోగ్య శాఖలో శరవేగంగా మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు సుదీర్ఘ కాలంగా ప్రభుత్వ వైద్యులు మరియు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించారని కత్తి జనార్ధన్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. ఆరోగ్య సేవల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లో త్వరలో చేపట్టబోయే సివిల్ అసిస్టెంట్ సర్జన్ నియామకాల్లో కూడా వైద్యులకు అనుకూలమైన ప్రదేశాల్లో పోస్టింగ్ ఇచ్చినట్టయితే వారి కుటుంబానికి దగ్గరగా ఉంటూ ఎలాంటి వ్యక్తిగత ఒత్తిడి లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సకాలంలో అందు బాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించగలుగుతారని తెలిపారు.

**పబ్లిక్‌హెల్త్‌లోనూ ఇలానే బదలీలను చేపట్టాలి**

**మంత్రి హరీశ్‌రావుకు పబ్లిక్ హెల్త్ డాక్టర్ల సంఘం కృతజ్ఞతలు**

# కెసిఆర్ నుంచి నాకు ప్రాణహాని ఉంది

- చేతిలో హైకోర్టు ఆర్డర్ ఉన్నా, అనుమతివ్వడం లేదు
- షర్మిల పాదయాత్రపై సందిగ్ధం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** పాదయాత్రకు సంబంధించి తమ చేతిలో హైకోర్టు ఆర్డర్ ఉన్నా... పోలీసులు అనుమతి ఇవ్వకుండా నోటీసులు ఇచ్చారని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. పాదయాత్రకు వస్తున్న విశేష స్పందన చూసి ఓర్వలేకే ఆపాలని చూస్తున్నారని షర్మిల విమర్శించారు. లోటస్‌పాండ్‌లోని వైఎస్సార్‌టీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నుంచి తనకు ప్రాణహానీ ఉందని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణలో కెసిఆర్‌కు తానే ప్రత్యామ్నాయం కాబట్టి అందుకే పాదయాత్రను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో తన పాదయాత్రతో కెసిఆర్‌కు వణుకు పుడుతోందని వ్యాఖ్యానించారు. మిగతా పార్టీల నేతల పాదయాత్రలకు అనుమతిస్తూ తన పాదయాత్రకు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. టిఆర్‌ఎస్ అవినీతిని, వైఫల్యాలను ఎత్తిచూపితే తట్టుకోలేకే... దాడులకు పాల్పడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. వ్యక్తిగత దూషణలకు ఎప్పుడూ దిగలేదని షర్మిల స్పష్టం చేశారు. ఒక మహిళను పట్టుకొని మరదలు,వ్రతాలు అనడం వ్యక్తిగత దూషణ కాదా ఇప్పుడు టిఆర్‌ఎస్ నాయకులు చేస్తుంది ఏంటీ అని ప్రశ్నించారు. నా పాదయాత్రే కెసిఆర్ పాలనకు అంతిమ యాత్ర అని కెసి ఆర్‌కు స్పష్టగా అర్థమైందని, అందుకే నా పాదయాత్రను ఎలాగైన ఆపాలని కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. పోలీసుల భుజాన తుపాకిపెట్టి మా పాదయాత్రను ఆపివేయాలని కెసిఆర్ చూస్తున్నారని పేర్కొన్నారు. పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని హైకోర్టు చెబుతున్నా కూడా పోలీసులు అనుమతి ఇవ్వడం లేదన్నారు. కాగా, ఆదివారం నుంచి పునఃప్రారంభం కానున్న షర్మిల పాదయాత్రకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,లింగగిరి నుంచి తిరిగి పాదయాత్ర ప్రారంభించేందుకు అమె సిద్ధమయ్యారు. దీంతో పాదయాత్రకు అనుమతి కోరుతూ వరంగల్ పోలీసులకు లేఖ రాశారు. ఆ లేఖను ఎందుకు తిరస్కరించకూడదో చెప్పాలని తిరిగి షర్మిలకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఒకసారి అనుమతి ఇస్తేనే వ్యక్తిగత దూషణలకు దిగి శాంతి భద్రతల సమస్యకు కారణమయ్యారని నోటీసులో పేర్కొన్నారు. దానిపై వివరణ ఇచ్చాకే అనుమతి ఇస్తామని పోలీసులు పేర్కొన్నారు. దీంతో ఆదివారం పాదయాత్రను వాయిదా వేసుకున్నామని వైఎస్‌ఆర్‌టీపీ వర్గాలు ప్రకటంచాయి. ఆమె పాదయాత్ర కొనసాగించాలా లేదా అనే విషయంలో సందిగ్ధంలో పడ్డారని సమాచారం. పోలీసుల తీరుపై పై కోర్టుకు వెళ్లాలనే యోచన చేస్తున్నారని సమాచారం.

## పెరిగిన గుడ్ల ధరలు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కోడి గుడ్ల ధరలు పెరిగాయి. పేద వర్గాల వారు గుడ్లు కొనాలంటే ఆలోచిస్తున్నారు. ఇప్పటి వరకూ డజను గుడ్లు 65 రూపాయల ఉండగా, ప్రస్తుతం 80 రూపాయలకు చేరింది. రిటైల్‌గా అయితే 84 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు. కేవలం వారం రోజుల వ్యవధిలో డజను గుడ్లుకు 15 రూపాయలు పెరిగింది. దీంతో గుడ్డు ధర ప్రస్తుతం 7 రూపాయలుగా ఉంది. ముఖ్యంగా గుడ్లు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడం, ఇదే సమయంలో తెలంగాణలో వాటి వినియోగం పెరగడంతో రేట్లు పెరగడానికి కారణమయ్యాయని వ్యాపారులు చెబుతున్నారు. వచ్చే రోజుల్లో గడ్లు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో గుడ్ల ఉత్పత్తి ఆశాజనకంగా ఉన్నా వీటిని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. దీనికి తగినట్లుగా చలి కాలం కావడంతో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయి చలికి తట్టుకోలేక కోళ్లు చనిపోతున్నాయని పౌల్ట్రీ యజమానులు అంటున్నారు. అదేవిధంగా కొత్త కోళ్లు ఇంకా ఉత్పత్తికి రాకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు.

## వ్యవసాయ డేటా పాలసీకి కసరత్తు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలోని వ్యవసాయ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుగాను అగ్రికల్చర్ డేటా మేనేజ్‌మెంట్ పాలసీని రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. వ్యవసాయం, భూ పరిపాలన, నీటిపారుదల, ప్రణాళిక విభాగా లతోపాటు, వ్యవసాయ యూనివర్సిటీ వంటి విభాగాల సమాచారం ఒకేచోట లభించేలా ఈ పాలసీ విధివిధా నాలు ఉంటాయి. వివిధ ప్రభుత్వ విభాగాల భాగస్వామ్యంతో రైతులు, భూములు వివరాలు, వాతావరణం, భూసారం, చీడపీడలు తదితర అన్ని అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చేలా అగ్రికల్చర్ డేటా మేనేజ్‌మెంట్ పాలసీ ఉంటుందని అధికారవర్గాలు వెల్లడించాయి.



సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

## గ్రామాల్లో బ్యాంకుల పరిస్థితి అధ్వాన్నం

### రిటైర్డ్ ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 4, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకుల పరిస్థితి దారుణంగా మారుతున్నాయని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ కార్మిక నేత ఆశీష్ సేన్ శతజయంతి సభ ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌ఆర్‌బి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, గ్రామీణ రుణ వ్యవస్థను పటిష్టం చేయడానికి, జాతీయ గ్రామీణ బ్యాంకు ఏర్పాటు అంశంపై జరిగిన సభకు కేంద్రీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ హరగోపాల్ ప్రసంగించారు. తమ సమస్యల పరిష్కారం కోసం పంజాబ్‌లో రైతులు చేసిన పోరాటాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకుల పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యావంతులు ఈ విషయాలను రైతులతో పాటు అన్నివర్గాలకు వివరించాలన్నారు. ఈ సభలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎస్వీ.సత్య నారాయణ, ఆలిండియా ఆర్‌ఆర్‌బి ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, ఎపి-టిఎస్ రీజనల్ రూరల్ బ్యాంక్‌ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్, బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(టిఎస్)సెక్రటరీ వెంకటరామయ్య, ఆర్‌బిఐ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యనిర్యాహక కార్యదర్శి గోపి, నాబార్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎడి రాజేందర్‌ను సస్పెండ్ చేయకపోతే

## ఆమరణ దీక్ష చేస్తా

### కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** అంధ వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, ఏడి రాజేందర్‌ను సస్పెండ్ చేయాలని లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర కమిషనర్, చైర్మన్ సమస్యలను పరిష్కారం చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ప్రభుత్వం అంధ విద్యార్థులపై ఉక్కుపాదం మోపడం దారుణం అన్నారు. డిపార్ట్‌మెంట్‌కి సంబంధం వ్యక్తి డిప్యూటేషన్‌పై తేవడం, ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే అతన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## టిఆర్‌టి నోటిఫికేషన్ తక్షణమే జారీ చేయాలి

### 16వేల ఉద్యోగాలకు అనుమతివ్వాలి

### డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం వెంటనే టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ) నోటిఫికేషన్‌ను జారీ చేయాలని తెలంగాణ డీఎడ్.. బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)ను నిర్వహించి 6 నెలలు దాటినప్పటికీ ఇప్పటి వరకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి విమర్శించారు. టీఆర్‌టీ అనుమతిపై ఆర్థిక శాఖ నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. రెండు రోజుల్లో 16 వేల ఉద్యోగాలకు అనుమతి ఇస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ప్రకటించి వారం రోజులు దాటినా.. ఇప్పటి వరకు అనుమతి ఇవ్వకపోవడం ఎమిటని ప్రశ్నించారు. మిగిలిన ఉద్యోగాల్లో ఉపాధ్యాయ పోస్టులు ఉన్నందున వాటి భర్తీ కోసం డీఎడ్.. బీఎడ్ అభ్యర్థులు ఎదురు చూస్తున్నారని రాంమోహన్‌రెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికే టెట్ ముగిసి 6 నెలలు దాటిపోయిందని.. కాబట్టి వెంటనే టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేసి ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురు చూస్తున్న వారికి శుభవార్త చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బిజెపి నోటీసులు.. టిఆర్‌ఎస్ డ్రామా నడుస్తోంది

- మాజీ మంత్రి షబ్బీర్‌అలీ


**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** బిజెపి నోటీసులు, టిఆర్‌ఎస్ సమన్ల డ్రామా నడుస్తుందని మాజీ మంత్రి షబ్బీర్ అలీ మండిపడ్డారు. ఆదివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఇద్దరి డ్రామాల మధ్యక ప్రజల సమస్య పక్కదారి పట్టిస్తున్నారన్నారు. రైతుల ఇబ్బందులో ఉన్నారని, రోజు అత్యాచారాలు అవుతున్నాయన్నారు. వీటిమీద అసలు సమీక్షలే లేవన్నారు. బిజెపి ఒక్కహామీ నెవరేర్చలేదన్నరు. పెట్రో ధరలు పెరిగితే పట్టించుకునే నాథడే లేదు అన్నారు. టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను కొంటున్నారని అని కెసిఆర్ సిట్ వేశారన్నారు. బిజెపి వేసిన ఎరలో ముగ్గురు ఎమ్మెల్యేలు మా పార్టీ నుంచి కొన్నవారే అన్నారు. 47 ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కెసిఆర్ కొన్నాడని, సిట్ విచారణలో కెసిఆర్ కొన్న ఎమ్మెల్యేల అంశం కూడా చేర్చాలన్నారు. లిక్కర్ కేసులో కవిత పేరు వస్తే విచారణకు పోవాలన్నారు విచారణలో దోషి అయితే జైలుకు పోతుందన్నారు. లేకుంటే ఇంటికి వస్తుందన్నారు. దానికి ప్రజలకు వచ్చే ఇబ్బంది ఏంటి టిఆర్‌ఎస్, బిజెపి భార్యభర్తల మాదిరిగా ఇంట్లో బాగానే ఉంటున్నారు. వీధిలోకి వచ్చి గొడవ చేస్తున్నారు.

ధరణిలో నాదే రెండున్నర ఎకరాలు గాయబ్ అయింది సెట్ చేస్తాం అని అధికారులు అంటున్నారు. పేదోల పరిస్థితి ఏమిటన్నారు. ఇట్లేనే చేస్తే నక్సలైట్లలను ఆశ్రయించే పరిస్థితి వస్తుందన్నారు. ఇడి నోటీసులు ఇస్తే రాహుల్, సోనియాగాంధీ విచారణకు వెళ్లారన్నారు. బిజెపి నోటీసులు వస్తే భయం ఎందుకు అన్నారు. మరి బిఎల్ సంతోష్ సిట్ విచారణకు వస్తే తప్పు ఏమిటన్నారు. విచారణకు వచ్చి నిజాయితీ నిరూపించుకోవాలన్నారు. కవిత ఇంటికి వస్తాం అని అనడం ఏమిట న్నారు. అందరిని ఆఫీసుకు పిలిచి కవితను ఎందుకు పిలువరూ ఇదే డ్రామా అన్నారు.



# జారిపడ్డ పుతిన్.. విరిగిన తుంటి ఎముక?

**మాస్కో, డిసెంబరు 4 :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన మాస్కోలోని తన అధికార నివాసంలో మెట్లు దిగుతుండగా పడిపోయారని, దాంతో తుంటి ఎముక




విరిగిందని న్యూయార్క్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. ఈ సంఘటన అనంతరం ఆయన తనకు తెలియకుండానే మలమూత్ర విసర్జన చేసుకుంటున్నట్లు ఆ కథనం తెలిపింది. ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించిందనేందుకు ఇది నిదర్శనమని పేర్కొంది. పుతిన్ రక్షణ సిబ్బందితో సన్నిహితంగా ఉండే ఓ టెలిగ్రామ్ ఛానల్ చెప్పిన విషయాలను న్యూయార్క్ పోస్ట్ ఉటంకించింది. ఇటీవల క్యూబా అధ్యక్షుడు మిగుయేల్ డియాజ్‌తో ద్వైపాక్షిక భేటీ సందర్భంగా వారిద్దరూ కరచాలనం చేసుకుంటున్నపుడు తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఫోటోలో పుతిన్ చేతులు పర్పుల్ రంగులో కనిపించాయి. చేతులపై ఇంజెక్షన్ సూదులు గుచ్చడం వల్ల చేతులపై రంగు మారినట్లు వైద్య నిపుణులు విశ్లేషించారు. మరోవైపు పుతిన్ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు మరో కథనంలో పేర్కొన్నారు. మొత్తమ్మీద పుతిన్ ఆరోగ్య పరిస్థితి బాగోలేదన్న అభిప్రాయం బలపడుతోంది.

# ప్రపంచానికే ఆదర్శం

≫ తప్పక నేరవేరుస్తాడన్నారు.జాతీయోద్యంలో తెలుగు వీరు వీరోచిత పోరాటాలు జాతికి స్ఫూర్తిదాయకలన్నారు. అల్లూరి సీతారామరాజు,గురజాడ అప్పారావు,కవయిత్రి మొల్ల,మహిళాభ్యుదయానికి కృషిచేసిన దురా ్గబాయ్ దేశముఖ్ తదితరులు పేర్లను రాష్ట్రపతి ముర్ము ప్రస్తావిస్తూ,వారి ప్రతిభను ప్రశంసించారు.మొల్ల రచించిన రామాయణానికి చరిత్రలో విశిష్ట ప్రాధాన్యత ఉందని చెప్పారు. తెలుగు ఆడపడుచు దురా ్గబాయ్ దేశ్‌ముఖ్,కొడలు సరోజిని నాయుడులను మరులేమన్నారు.మహాత్మాగాంధీ ఆధ్వర ్యంలో జరిగిన చారిత్రాత్మక ఉప్పు సత్యాగ్రహంలో సరోజిని దేవి పాత్ర ప్రశంసనీయమన్నారు.స్వాతంత్ర ్యం అనంతరం ఆమె తొలి మహిళా గవర్నర్ విశిష్ట గుర్తింపు పొందారన్నారు.తాను గవర్నర్‌గా వ ్యవహరించిన జార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న సందర్భంలో సరోజిని నాయుడిని గుర్తు తెచ్చుకుని,వారు చూపిన ఆదర్శాలను పాటించాలని,ధైర్యంగా ప్రజాసేవలో పాల్గొనాలని నిశ్చయించుకున్నానన్నారు.తనకు భారత తొలి ఉపరాష్ట్రపతి,రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ మాటలు ఆదర్శనీయమన్నారు,ఆయన తన మాటల్లో కొన్ని విషయాల్లో అదృష్టవంతులం, మేం సంప్రదాయవాదంగా అంత బలమైన వారిమి కాకపోయినప్పటికి ఔదర్యం విషయమంలో,మా భావాలను వెల్లడించే విషయంలో స్పష్టతతో ఉంటాం,అందుకే మా మహిళలు ఇతరులతో పోలు ్చకుంటే సే ్వచ్ఛగా ఉంటారు" అన్న ఆయన మాటలు తనను ఎంతగానో ప్రభావితం చేసాయన్నారు.ఇక్కడ నుంచి రాష్ట్రపతులైన వారంతా తనకు అత్యంత ఆదర్శనీయులన్నారు.ఆనాటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా, ముఖ్యంగా నాటి మహిళలకు జరుగుతున్నా దురాన్యాయాని ్క వ్యతిరేకంగా గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకం అభ్యుదయానికి నాంది పలికిందన్నారు.నేటికి ఆయన రచనలు ఆదర్శనీయమన్నారు.జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య,రాష్ట్రపతులుగా బాధ్యతలు నిర్వహించిన తెలుగువారు సర్వేపల్లి రాధాకృష్ణన్.వివి గిరి,నీలం సంజీవరెడ్డిలను మనం మరువలేమన్నారు.వారి మేధో సంపత్తి దేశానికే ఆదర్శనీయంగా నిలిచిందన్నారు.కూచిపూడి నృత్యరీతులు విశ్వవ్యాప్తంగా తెలుగువారికి ఖ్యాతిని తెచ్చాయన్నారు.గోదావరి. కృష్ణా,పెన్నా,వంశధార, నాగావళి నదులు రాష్ట్రాన్ని పునీతం చేసాయన్నారు.నాగార్జున కొండ,అమరావతి ఆధ్యాత్మిక కేంద్రాలుగా విలసిల్లుతున్నాయన్నారు.ఏపీలో ప్రజా ్రవంతుడైన గవర్నర్ హరిచందన్ మార్గదర్శనంలో సీఎం జగన్ నేతృత్వంలో మంచి అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలకు మరింతగా సంక్షేమాన్ని అందించాలని సూచించారు.అందరి అభిమానానికి రాష్ట్రపతి ధన్యవాదులు తెలిపారు. బయెకెమిస్ట్రీ రంగంలో అత్యంత ప్రయోగాత్మ ఫలితాలు సాధించిన ఎల్లాప్రగడ సుబ్బారావును ఆమె తన ప్రసంగంలో ప్రస్తావించారు.శ్రీహరికోటలో ఇస్రో అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు.

ఆధునీక సాంకేతికతను తెలుగువారు అందిపుచ్చుకుంటున్నారు.అవకాశం ఉన్న చోట తెలుగువారు విశ్వవ్యాప ్తంగా తమ సాంకేతిక ప్రజును,సత్తాను చాటుకుంటున్నారన్నారు.రాష్ట్రపతి ముర్ము ప్రసంగం ఆద్యంతం అత్యంత సరళంగా, ఉత్తేజపూరితంగా సాగింది.ఆమె దేశ భాషలందు తెలుగు లెస్స అనగానే సభికులు ఉత్సాహంతో చప్పట్లు కొట్టారు.జై భారత్,జై ఆంధ్ర ప్రదేశ్ అని నినాదం చేస్తూ రాష్ట్రపతి తన ప్రసంగాన్ని ముగించారు.ఈ సభలో రాష్ట్ర గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ తమ రాష్ట్రం చాలా వైవిధ్యమైందన్నారు. సాహిత్యం,నృత్యం,నాటకం,కళలు తెలుగువారి జీవన విధానాన్ని ప్రతిబిస్తాయన్నారు. రాష్ట్ర అధికార భాషగా ఉన్న తెలుగు ఆరు సాంప్రదాయక భాషల్లో ఒక్కటిగా ఉందన్నారు.రాష్ట్రం వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు.అన్ని రంగాల్లో ఆం ధ్రప్రదేశ్‌లోని కీలకమైన అభివృద్ధి రంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు.ఈ సభలో రాష్ట్రపతిని గవర్నర్ హరిచందన్ ఘనంగా సత్కరించారు.సీఎం జగన్ ఆమెను సన్మానించి శ్రీ వెంకటేశ్వరుని చిత్రపటాన్ని అందించారు.ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి ద్రౌపడి ముర్ము రాజభవన్‌లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఇచ్చిన గౌరవ విందులో పాల్గొన్నారు.ఇక్కడ ఆమెకు సీఎం జగన్,భారతీ దంపతులు రాష్ట్రపతి ముర్మును సత్కరించారు.జా ్రపికను అందించారు.తెలుగు వారి సంప్రదాయక పద్ధతిలో వస్త్రాలను పెట్టి గౌరవించారు.సీఎం జగన్ దంపతులను రాష్ట్రపతి ద్రౌపది సత్కరించారు.వారికి జ్ఞా ్షపికను అందించారు,





ఓషన్ శాట్ ఉపగ్రహం పంపించిన ఛాయాచిత్రాలు. హిమాలయాలు, గుజరాత్‌లోని కచ్, ఆరేబియా సముద్రం ఫొటోలు

# అంతరిక్షం నుంచి ఓషన్ శాట్ ఉపగ్రహం తీసిన అద్భుతాలు

## హిమాలయం, కచ్, అరేబియా సముద్రాల ఫొటోలు స్పష్టంగా తీసిన ఓషన్ శాట్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 4 ప్రభాతవార్త:** అంతరిక్షం నుంచి ఓషన్ శాట్ ఉపగ్రహం అద్భుతమైన ఛాయాచిత్రాలు తీసి ఇస్రోకు పంపించింది. నవం బర్ 26న శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవే శపెట్టారు. ఇఓఎస్-6 పేరుతో రూపొందించిన ఈ ఉపగ్రహాన్ని ఓషన్‌శాట్-3ఎగాకూడా ఇస్రో పేర్కొం ది. ఇది స్పష్టమైన పనితనాన్ని చూపించింది. ఉప గ్రహంలోని శక్తివంతమైన కెమెరాలు హిమాల యంతోపాటు గుజరాత్‌లోని కచ్‌ప్రాంతం, అరే బియా సముద్రంల చిత్రాలను ఇస్రో ప్రధాన కేంద్రా లయానికి పంపించింది. ఇస్రో శాస్త్రవేత్తలు వీటిని తమ అధికారిక ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు.

ఓషన్ శాట్ 3ఎ ఉపగ్రహం సముద్ర పరిశీలన కోసం ప్రయోగించారు. సముద్రంతో పాటు మరి కొన్ని ప్రాంతాలను కూడా ఈ ఉపగ్రహం కెమెరాలో బంధించింది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, యుఆర్ రావు స్పేస్‌సెంటర్ డైరెక్టర్ ఎం.శంకరన్, ఎన్ఆర్ ఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్‌లు వర్చువల్ మోడ్‌లో వీటిని విడుదల చేశారు. సముద్ర ఉపరితల గాలులు మరియు సముద్ర ఉపరితల పొరలను అధ్యయ నం చేయడం, సముద్రంలోని అవశేషాలను గుర్తించడం, ఒకచోట ఉన్న మత్స్యసంపద సమాచారం అందించడం వంటి పరిశోధనల కోసం ఇస్రో ఈ ఉపగ్రహాన్ని రూపొందించి ప్రయో గించింది. ఓషన్‌శాట్ సిరీస్‌లో మూడవత రం ఉపగ్ర హంగా అత్యంతఆధునిక పరికరాలతో రూపొందిం చిన ఓషన్‌శాట్ ఇంత స్పష్టంగా తన పనితీరు కన బరిచి ఇస్రోశాస్త్రవేత్తల అంచనాలను అందుకోవడం తో ఈప్రయోగానికి వేదికఅయిన శ్రీహరికోట లోనూ శాస్త్రవేత్తలు సంబరపడుతున్నారు.

# యుద్ధం ఆగదు.. మందగిస్తుంది: అమెరికా ఇంటెలిజెన్స్

**వాషింగ్టన్, డిసెంబరు 4:** ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆగదని అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనా వేశాయి. అయితే, శీతాకాలంలో దాడుల వేగం మందగిస్తుందని అమెరికా ఇంటెలిజెన్స్ డైరెక్టర్ ఆవ్రిల్ హెయిన్స్ తెలిపారు. యుద్ధం తొమ్మిదో నెలకు చేరుకున్నది. ఇప్పటికీ ఉక్రెయిన్ మౌలిక వసతులపై రష్యా దాడులు చేస్తూనే ఉంది. యుద్ధంలో ఇప్పటివరకు రష్యా స్వాధీనం చేసుకున్న భూభాగాల్లో సగానికిపైగా తిరిగి ఉక్రెయిన్ ఆధీనంలోకి వెళ్లాయి. ప్రస్తుతం యుద్ధం తూర్పు ఉక్రెయిన్‌లోని బక్మమట్, దొనెట్స్క్ వద్ద కేంద్రీకృతమైంది. పశ్చిమ ఖేర్సాన్ వద్ద రష్యా తమ దళాలను ఉపసంహరించిన తర్వాత యుద్ధం వేగం కొంత తగ్గింది. తమ సైన్యానికి ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని పుతిన్ ఊహించి ఉండరని హెయిన్స్ అన్నారు. రష్యన్లు ప్రస్తుతం మందుగుండు సమస్య, లాజిస్టిక్ సమస్య, దెబ్బతిన్న నైతిక స్థైర్యంలాంటి సమస్యలనెదుర్కొంటున్నారని హెయిన్స్ విశ్లేషించారు. మరోవైపు రష్యాపై మరింత ఒత్తిడి పెంచేదిశగా పాశ్చాత్య దేశాలు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగా రష్యా తమకు ఎగుమతి చేసే చమురు ధర విషయంలో కోతకు డిమాండ్ చేశాయి. రష్యా సరఫరా చేసే చమురుకు బ్యారెల్‌కు 60 డాలర్లకన్నా అధికంగా చెల్లించకూడదని నిర్ణయించాయి. అయితే, ఈ నిర్ణయం రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయలేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అభిప్రాయపడ్డారు. కాగా, తాము చమురును 60 డాలర్లకంటే తక్కువ ధరకు ఇచ్చేదిలేదని రష్యా స్పష్టం చేసింది.

# ఒక్క యేడాదిలో పేదల..

≫ పాల్పడుతున్నారన్నారు. ఒక సంవత్సరం కాలంపాటు మాకు టైం ఇయండి పేదల బతుకులు మారుస్తామన్నారు. తెలంగాణ గడ్డమీద బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిచ్చారు. వేల కోట్లు దోచుకున్న కేసీఆర్ కుటుంబం 3 నెలలుగా ఆగిపోయిన ఆసరా పింఛన్లు, ఇప్పటికే రెండు నెలల పింఛన్‌ను కట్‌చేసిన పేదలు అరిగోస పెడుతున్నా పట్టించుకోని నియంత కేసీఆర్ అని మండిపడ్డారు. ఫాంహౌజ్‌లో సాగుచేసిన కేసీఆర్ కోటీశ్వరుడు ఎట్లా అయ్యారు? అని ఆరుగాలం పండించిన రైతులు బికారీలు ఎందుకు అవుతున్నారు అని ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని 5 లక్షల కోట్లు అప్పుచేసి దోచుకుంటున్నది సీఎం కేసీఆర్ పాలనపై నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఏ పరిస్థితులున్నాయో... రాష్ట్రం ఏర్పడ్డాక కూడా అవే పరిస్థితులు కొనసాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారకు. తెలంగాణ వచ్చాక కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. ఈ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కేసీఆర్ బిడ్డకు లిక్కర్ స్కాంలో నోటీసులిస్తే తెలంగాణ ప్రజలు ఎందుకు ధర్నా చేయాలన్నారు. కోట్లు దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని తరిమి కొడదామని అన్నారు. కేసీఆర్‌కు తాగుడు,ఫాంహౌజ్‌లో పండుడు తప్పా ఏమీ తెలియదు. ఈ టైంకి కూడా 90 ఎంఎల్ తాగి ఉంటాడని ఎద్దేవ చేశారు. కేసీఆర్ బిడ్డ లిక్కర్ దందా చేసింది. కేసీఆర్ బిడ్డకు నోటీసులిస్తే తెలంగాణ ప్రజలు ధర్నా చేయాలంటా. కేసీఆర్ బిడ్డ ఢిల్లీలో లిక్కర్, క్యాసినోలో పెట్టుబడులు పెట్టింది నిజమా కాదా అని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ చేయలేదు. దళితబంధు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగభృతి లేదు, మహిళలకు రుణాలు ఇవ్వలేదు, ఇక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కంప్లీట్ చేయలేదు. రోడ్లు లేవు.. చదువుకుందామంటే కాలేజీలు లేవు... చదువుకున్న వాళ్లకి ఉద్యోగాలు లేవు అని కేసీఆర్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కేసీఆర్‌ను అభివృద్ధి చేయమంటే పైసలు లేవంటున్నాడు. వేల కోట్లు దండుకోవడానికి మాత్రం పైసలు ఉంటాయని అన్నారు. లిక్కర్ దందా, డ్రగ్స్, స్యాండ్ ఇలా అన్ని దందాలు కేసీఆర్‌వే అని తెలిపారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడు, గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులకు కూడా కేసీఆర్ పైసలు ఇవ్వడం లేదు. తెలంగాణకు మోడీ 2,40,000 ఇండ్లను మంజూరు చేస్తే.. కేసీఆర్ ఇక్కడ ఎన్ని ఇళ్లు కట్టించాడు? అని ప్రశ్నించారు. చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు లేక, కనీసం పెళ్లికి పిల్లనివ్వని పరిస్థితి నెలకొంది. రైతులను బికారీలుగా మార్చిండు. వరి వేస్తే ఉరి అంటాడు. సన్నవడ్లు, దొడ్డు వడ్లు అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను ఆగం చేసిండని అన్నారు. సన్నవడ్లు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతులకు ఈ ఎనిమిదేళ్లలో ఒక్కపైసా కఊడా పంటనష్టం కింద పరిహారం ఇవ్వలేదని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వమంటే రైతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్‌ది అని మండిపడ్డారు. ఎరువులపై సబ్సిడీ ఇస్తున్నది మోడీ ప్రభుత్వమే, కిసాన్ రైతు సన్మాన్ నిధి కింద ఎకరానికి రైతులకు రెండు వేల రూపాయలు ఇస్తున్నాడన్నారు. కేసీఆర్ మాత్రం రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల అప్పులు చేసిండు. పుట్టబోయే బిడ్డ పేరుపై కూడా లక్ష రూపాయల అప్పు పెట్టిండు. బీసీల కులవృత్తులను నాశనం చేసిండు. ఎస్టీలకు పోడు భూముల సమస్యలు పరిష్కరించలేదు. నేను చెప్పే లెక్కలు తప్పయితే.. నన్ను ఏమైనా చేయండి అని సవాల్ విసిరారు. తెలంగాణ వచ్చాకా కూడా.. అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 37 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. 12 మంది స్వర్ణకారులు ఆకలితో ఆత్మహత్య చేసుకున్నారు. లిక్కర్ స్కామ్‌లో ఇరుకున్న తన బిడ్డ కవితను కాపాడేందుకు కేసీఆర్ మహిళ అనే సెంటిమెంట్‌ను రగిలిస్తున్నాడు. కేసీఆర్ ఉచ్చులో పడకండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. పేదోళ్లు కొట్లాడితే వచ్చిన తెలంగాణలో.. పెద్దోడు రాజ్యమేలుతున్నాడు అని ఆవేదన వ్యక్తం చేశారు.

మహారాష్ట్రలో ఇక్క సంవత్సరంలో లక్ష ఇండ్లు కట్టించి, దసరా రోజే లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించిన ఘనత బిజెపితే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలనను అంతం చేయడానికి వచ్చిన పార్టీ భారతీయ జనతాపార్టీ అని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని కేసీఆర్ మోసం చేశాడన్నారు. ట్రిపుల్‌ఐటీలో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడన్నారు. తిండికోసం విద్యార్థులు ధర్నా చేస్తే వారి ధర్నాను అణచివేయాలని కేసీఆర్ చూశాడన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను బండిసంజయ్ యువతకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను టీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర పథకాలను పక్కదోవ పట్టించాడని మండిపడ్డారు. ఇప్పుడు ఎలక్షన్‌లు లేవు.. ఓట్లకోసం రాలేదు.. నేను ఇక్కడ పోటీ చేసే వ్యక్తిని కాదు.. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తే ఉచిత విద్య, వైద్యం, ఫసల్‌భీమా యోజన అమలు చేస్తాం అని తెలిపారు. తెలంగాణలో బిజెపి ఏర్పడ్డ తర్వాత ఇదే చౌరస్తాకు నేను వస్తా అని ప్రజలకు హామీనిచ్చారు. బండి సంజయ్ వెంట ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావు, నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, బీజేపీ నాయకులు పెద్దపల్లి బిజెపి ఇంచార్జి రావుల రాంనాథ్, అప్పాల గణేష్ చక్రవర్తి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహోద్భుతం నేవీ విన్యాసం

## జనసంద్రమైన సాగరతీరం

## రాష్ట్రపతి ముర్ము సాక్షిగా వేడుకలు

**విశాఖపట్నం (జ్ఞానాపురం), డిసెంబరు 4, ప్రభాతవార్త:** బీచ్ జనసంద్రమైంది. రక్షణదళ అద్భుత దృశ్యాల ఆవిష్కరణకు విశాఖ వేదికైంది. ఆకాశం నుంచి త్రివర్ణపతాక రెపరెపలతో భారతదేశ రాష్ట్రపతికి గౌరవ వందనాన్ని నేవీ అందజేసింది. గగనతలం నుంచి నేవీ సైనికులు నిర్వహించిన ఈ విన్యా సాన్ని ముర్ము ఆసక్తిగా తిలకించి త్రివర్ణపతాకానికి వందన స్వీకారాన్ని చేశారు. దేశ ప్రధమ పౌరురాలు ద్రౌపది ముర్ము సాక్షిగా నేవీతన ప్రతాభా పాటవాలు ప్రదర్శించారు. ఆదివారం ఉప్పొంగిన జనసాగరంలో ముర్ము పాల్గొని నేవీ ప్రదర్శనను తిలకించారు. నౌకాదళ విన్యాసాలను ద్రౌపది ముర్ము తిలకించారు. రాష్ట్రపతికి రక్షణ సహాయ మంత్రి అజయ్‌భట్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపి గవర్నర్ హరిచందన్, నౌకాదళ చీఫ్ హరికుమార్, ఏపి రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లు ఘనంగా స్వాగతం పలికారు. తూర్పు నావికాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన నేవీ దినోత్సవం అబ్బురపరిచింది. ఈ సందర్భంగా నేవీ రూపొందించిన ప్రత్యేక బ్రోచర్‌ను రాష్ట్రపతి ముర్ము ఆవిష్కరించారు. సిందువీర్ జలంతార్గామి ద్వారా నేవీ చీఫ్ అడ్మిరల్ హరికుమార్ రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. నేవీ విన్యాసాల్లో రాష్ట్ర మంత్రి విడుదల రజని, స్పీకర్ తమ్మినేని సీతారామ్‌లు కూడా ముర్ముతో పాటు నేవీ ఉత్సవాలను తిలకించారు. ఉగ్రవాద నిరోదక విన్యాసాలు తూర్పు తీరంలో అత్యంత పటిష్టంగా నిర్వహించారు. క్లిష్టపరిస్థితిలో ఉగ్రవాదులపై భారత సైన ్యం ఎలా స్పందిస్తుందన్న ప్రదర్శన ఉక్కిరిబిక్కిరి చేసింది. మూడు చేతక్ హెలికాప్టర్లు ఒకదానితో మరొకటి పోటీ పడేలా గగనతలంలో విహారిస్తూ దేశ త్రివర్ణపతాకంతో రాష్ట్రపతి ముందు నుంచి ప్రయాణించే సన్నివేశం ఎంతో ఆసక్తి రేకెత్తించింది. హెలికాప్టర్లు రింగుమని తిరుగుతూ ప్రదర్శికులు గుండెలదిరేలా చేయడం ఎంతో సుందరంగా ఉంది. బీచ్‌లో ఒక్కసారిగా బాంబుల మోత ... ఎందుకో అనుకున్న క్షణకాలంలోనే రెప్పపాటు వేగంతో జెమిని బోట్లతో అత్యంత వేగంగా సముద్రతీరంలోకి చేసిన మెరైన్ కమోండోలు. ఉగ్రవాదులను మట్టుబెట్టే సన్నివేశాలు ఆహుతులు గగుర్పాటుకు గురయ్యేలా మారింది. సముద్రం మధ్యలో చిక్కుకున్న వారిని హెలికాప్టర్ సహాయంతో ఎలా రక్షించాలో అనే ప్రదర్శన ఆకట్టుకుంది. సముద్రం మధ్యలో విగ్రమూకలు ఏర్పాటు చేసుకున్న ఆయిల్‌రిగ్స్‌ను ఎలా తుదముట్టించాలనేది కూడా గొప్పగా ఉంది. యుద్ధ ట్యాంకులతో సైనికులు సముద్రంలో నుంచి దూసుకురావడం గుండెలు అరచేతిలో పెట్టుకోవాల్సి వచ్చింది. నాలుగు శక్తివంతమైన యుద్ధ నౌకలు ఒక వరుసలో ఏర్పాటు చేసి వాటిని సముద్రం మధ్యలో నడిపించే సన్నివేశాన్ని ముర్ము ఎంతో ఆశక్తిగా తిలకించారు. బీచ్‌లో బీకరదాడులు జరుగుతున్నాయా అనే మాదిరిగా బాంబుల మోత వినబడటంతో బీచ్ దద్దరిల్లింది. సాగరతీరం జనసాంద్రమైంది. నేవీకి ప్రత్యేకంగా సీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, యుద్ధ నౌకలు ఇలా అనేక ప్రదర్శనలు ఆహుతుల చప్పట్లతో మారుమ్రోగాయి. ముస్కరులు తీరాన్ని చేరితే ఎలా తుదముట్టించాలనే దానిని మన రక్షణదళం చేసి చూపించింది. ఏటా 1971 సంవత్సరంలో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన విజయంతో ఏటా నేవీ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో తూర్పు నావికాదళ అడ్మిరల్, వైస్ అడ్మిరల్స్, రియర్ అడ్మిరల్స్ ఇలా భారత నేవీకి చెందిన వేలాది మంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీరికి స్టేజి ఎడమవైపు సీట్లను ఏర్పాటు చేశారు. నేవీ విన్యాసాలు తిలకించేందుకు రాష్ట్రపతితో పాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రక్షణశాఖ సహాయ మంత్రి, ఏపి గవర్నర్ హరిచందన్, నౌకాదళ చీఫ్ హరికుమార్ తదిరులు ఆశీనులయ్యారు. చీకటిపడే సరికి నడిసముద్రంలో ఏర్పాటు చేసిన యుద్ధ నౌకలు ఆకర్షితంగా కనిపించేందుకు విద్యుత్ దీపాలతో అలంకరించేలా చేసి కనువిందు చేశారు. ఆదివారం జరిగిన నేవీ దినోత్సవంలో చివరగా బ్యాండ్ ఆద్యంతం అలరించింది.



ఆదివారం విశాఖలో నేవీడే వేడుకలను తిలకిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్‌ఆయిల్ ధరల పతనం

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలు పెట్టగానే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు భగ్గుమన్న నేపథ్యంలో గత మార్చి, ఏప్రిల్ నెలల మధ్యన కేంద్రం పెట్రో ధరలను అనూహ్యంగా పది రూపాయలకు పైగా పెంచడం తెలిసిందే. అప్పట్లో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు దాదాపు 110 డాలర్లను దాటింది. ఒక దశలో ఇది 115 డాలర్లను దాటే అవకాశం వుందన్న వార్తలు వచ్చినా పెరుగుదల ఆగిపోయింది. ఈ నేపథ్యంలోనే భా రత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకడంతో వాహనదారులు విలవిలలాడారు. పెట్రో ధరల పెరుగుదల ప్రభావం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లక్షల కోట్ల రూపాయల ఆదాయం సమకూరాయి. ఇక ప్రస్తుత విషయానికి వస్తే ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకున్న అనేక పరిణామాల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు మరోసారి భారీగా పతనం అవుతున్నాయి. ఆదివారం నాడు సాధారణ క్రూడ్ ఆయిల్ ధరలు 79.98 డాలర్లుగా వుండగా బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు 85.57 డాలర్లుగా వుంది. శీతాకాలం నేపథ్యంలో వీటి ధరలు మరింత పతనం అయ్యే వీలుందని నిపుణులు అంటున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ వరకు పెట్రో ధరలను పెంచుతూ పోయిన కేంద్రం నాలుగు నెలల తరువాత పది రూపాయల వరకు తగ్గించింది. భవిష్యత్తులో క్రూడ్ ఆయిల్ ధరలు పతనమైతే మరింత తగ్గిస్తామని హామీ ఇచ్చింది. కేంద్రం చెప్పినట్లుగా ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో వీటి ధరలు భారీగా తగ్గగా భారత్‌లో వీటి ధరలను తగ్గించాల్సిన విషయంలో మోడీ సర్కారు ఎలా వ్యవహరిస్తుదనేది ఆసక్తికరంగా మారింది.

అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు మరోసారి నేలచూపులు చూస్తుండడం భారత్ సహా అభివృద్ధి చెందుతున్న దేశాలకు కలిసివచ్చే అంశంగా మారింది. అ యితే దీనివల్ల సామాన్య ప్రజలకు ఎప్పుడు మేలు జరుగుతుందనేది తెలియడం లేదు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు కొన్ని రోజులుగా 82 డాలర్లలోపే వుండడం గమనార్హం. ఆదివారం నాడు ఇది మరింత దిగజారి 79.98కి చేరింది. నెల రోజుల వ్యవధిలో క్రూడ్ ఆయిల్ ధరలు పది డాలర్లకు పైగా తగ్గడం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారి కావడంతో దీని ప్రభావం భారత్ వంటి దేశాలకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించడంతో పాటు విదేశామారకద్రవ్యాన్ని భారీగా మిగిల్చింది. అయితే ఈ వెసులుబాటు వాహనదారులకు అందక పోవడం చెప్పుకోదగ్గ అంశం. ఉక్రేయిన్‌పై రష్యా దాడుల సమయంలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో తప్పనిసరి పరిస్థితుల్లోనే పెట్రో ధరలను పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించడం తెలిసిందే. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గగానే దేశంలో పెట్రో ధరలను తగ్గిస్తామని, వాహనదారులకు ఊరట ఇస్తామని అప్పట్లో కేంద్రం ప్రతిపక్షాల ఆందోళనలకు జవాబుగా చెప్పడం గమనార్హం. అయితే

## ఇంధన ధరల్లో తగ్గుదల ఎప్పుడు?

## పన్నుల పేరిట వాహనదారులను గుల్ల చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

నెల రోజుల వ్యవధిలోనే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పది డాలర్లకు పైగా తగ్గడం వల్ల ఒనగూరిన ఆర్థిక ప్రయోజనాలను కేంద్రంతో పాటు రాష్ట్రాలు వాహనదారులకు అందించక పోవడాన్ని ఆర్థిక నిపుణులు తప్పుప డుతున్నారు.


దేశంలో పెట్రో ధరలను అంతర్జాతీయ మార్కెట్‌కు అనుసంధానం చేసిన తరువాత అక్కడ జరిగే పరిణామాలు దేశంలోనూ అమలవుతున్న నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా తగ్గిన తరుణంలో ఇక్కడ వీటి ధరలు తగ్గించక పోవడం ఒక రకంగా లూటీలాంటిదేనని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అంత ర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధర 79.98 డాలర్లు వుండగా దీని ప్రకారం దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు కనీసం ఆరు రూపాయల వరకు తగ్గాల్సి వుందని ని పుణులు అంటున్నారు. బ్రెంట్ ఆయిల్ ధర లు 85.57 డాలర్లు వుండడంతో వీటి ధరలు ఇంకాస్త తగ్గించే వీలుందని వారంటున్నారు. రష్యా నుంచి భారీ సబ్సిడీలో 60 డాలర్లకే భారత్‌కు క్రూడ్ ఆయిల్ దిగుమతి అవుతున్న నేపథ్యంలో పెట్రో ధరలను మరింత తగ్గించే వీలుందని నిపుణులు చెబుతున్నారు. అయితే కేంద్రంతో పాటు రాష్ట్రాలు పెట్రో పన్నుల పేరిట లక్షలాది కోట్ల రూపాయ లు వసూలు చేస్తుండడం, వీటిని ఉన్న పళంగా తగ్గించుకోవడం కష్టమైనందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పె ట్రో ధరలను తగ్గించే విషయంలో వెనుకంజ వేస్తున్నాయని నిపుణులు అంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన క్రమంలో దేశంలో పెట్రో ధ రలు తగ్గాల్సి ఉందేనని, అయితే ఇలా చేస్తే కేంద్రంతో పాటు రాష్ట్రాలకు పన్నుల వసూలు అనూహ్యంగా తగ్గిపోయే ప్రమాదం వుండడంతోనే వాహనదారులకు మేలు జర గడం లేదని నిపుణులు అంటున్నారు. ఈ సమస్య ఈ ఒక్కసారి జరిగిందే కాదు ఇంతకు ముందు కూడా అనేకసార్లు జరిగినట్లు వారు ఉదహరిస్తున్నారు. మూడేళ్ల క్రితం కరోనా సమయంలో లాక్ డౌన్ కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు 20 డాలర్ల వరకు పడిపోయిన సమయంలోనూ కేంద్రంతో పాటు రాష్ట్రాలు పన్నుల రూపంలో సర్దుబాటు చేసి, దేశంలో పెట్రో ధరల మంటలను యధావిధిగా కొనసాగించిన విషయాన్ని నిపుణులు చెబుతున్నారు. క్రూడ్ ఆయిల్ చరిత్రలోనే ఇం త తక్కువ ధరలు వున్న సమయంలోనే దేశంలో పెట్రో ధరలను తగ్గించని కేంద్రం ఇప్పుడు 79.98 డాలర్లు వున్న సమయంలో వీటిని తగ్గిస్తుందని అనుకోవడం అత్యా శే అవుతుందని వారంటున్నారు. అయితే దేశంలో పెట్రో ధరలు ఇంతటి స్థాయిలో వుండడం వల్ల రవాణా రంగం ఇప్పటికే కుదేలయ్యిందని, ఆర్టీసీ లాంటి సంస్థలు టికెట్ల ధరలను పెంచాయని, బల్క్ కొనుగోళ్లకు స్వస్తి చెప్పాయని, ఇది మంచి పరిణామం కాదని, దీనివల్ల భారమంతా ప్రజలపై పడి నిత్యావసర ధరలు మండుతు న్నాయని, చివరకు ప్రజల కొనుగోలు శక్తి క్షీణించి దాని ప్రభావం దేశ ఆర్థిక రంగంపై తీవ్రంగా వుండే ప్రమాదం వుందని నిపుణులు హెచ్చరించారు. ఈ విషయంలో కేంద్రం వెంటనే దిద్దుబాటు చర్యలు చేబట్టి పెట్రో ధరలను తగ్గించాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా పెట్రోల్ ధరలు 105 రూపాయల నుంచి 120 రూపాయల వరకు వుండగా, డీజిల్ ధరలు కూడా కాస్త అటు ఇటూగానే వున్నాయి. వీటిని ఐదారు రూపాయల వరకు తగ్గిస్తే వాహనదారులను ఊరట ఇచ్చినట్లవుతు ందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఢిల్లీ కార్పొరేషన్‌కు పోలింగ్ పూర్తి

## 250 వార్డులకు ఎన్నికలు, 50 శాతం ఓటింగ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 4 :** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 250 వార్డులకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. సాయంత్రం 5..30 వరకు 50శాతంమేర పోలింగ్ నమోదైనట్లు ఆ రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎంసిడికి జరిగిన ఈ ఎన్నికల బరిలో మొత్తం 1349మంది అభ్యర్థులు నిలిచారు. కోటీ 45 లక్షలమంది ఓటర్లు ఎంసిడి పరిధిలో ఉన్నారు. ఓటర్ల కోసం 13,638 పోలింగ్ స్టేషన్లను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసింది. గతంలో ఈస్ట్, సౌత్, నార్త్ పేర్లతో మూడు కార్పొరేషన్లుండగా..ఇప్పుడు వాటిని ఒకే కార్పొరేషన్ కిందికి తెచ్చి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల కోసం ఇవిఎంలను ఉపయోగించారు. ఎంసిడి ఎన్నికల్లో బిజెపి, ఆప్, కాంగ్రెస్ మధ్య ముక్కోణపు పోటీ జరిగింది. 15 ఏళ్లుగా మూడు కార్పొరేషన్లలోనూ బిజెపి విజయం సాధిస్తూ వచ్చింది. 2017 ఎన్నికల్లో బిజెపికి 36 శాతం, ఆమ్ ఆద్మీ పార్టీకి 26 శాతం, కాంగ్రెస్‌కు 21 శాతం ఓట్లు పోలయ్యాయి. తాజా ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ నెల 7న జరగనున్నది.

# యుఎస్‌లో 1మిలియన్ దిశగా...



అడివి శేష్ హీరోగా నటించిన తాజా చిత్రం హిట్ 2. మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రానికి శైలేష్ కొలను తెరకెక్కించారు.. అయితే ఈచిత్రం శేష్ కెరీర్‌లోనే భారీ ఓపెనింగ్స్ అందుకుంది.. ఈ వారాంతంలో కూడ అదరగొట్టింది.. ఈచిత్రం యుఎస్‌లో అదిరేటి స్థాయిలో ప్రీమియర్స్, డే1తోనే హాఫ్ మిలియన్ మార్క్‌కు వచ్చేసింది. కాగా అనంతరం మూడు రోజుల్లో వసూళ్లతో 1 మిలియన్ మార్క్ దిశగా ఈచిత్రం దూసుకెళ్తోందని మేకర్స్ అంటున్నారు.

# 200 కోట్ల క్లబ్ దిశగా 'దృశ్యం-2'

ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరో అజయ్‌దేవగన్ దృశ్యం-2 విడుదలై మూడో వారంకు బాక్సాఫీసు వద్ద సంచలనం రేపుతోది.. స్టార్ హీరో అజయ్‌దేవగన్ మరసారి బాక్సాఫీసు వద్ద తన సత్తాచాటుకున్నారు. తాజా వసూళ్లతో ఈచిత్రం రూ.175 కోట్ల మ్యాజికల్‌మార్క్‌ను అధిగమించి



రానున్న రోజుల్లో కొత్త రికార్డులను రాయనుందని తెలుస్తోంది.. ఈచిత్రం రూ.200 కట్లో క్లబ్‌లోకి చేరే అవకాశాలున్నాయని తెలిసింది.. కాగా మోహన్‌లాల్ దృశ్యం-2కి అధికారిక రీమేక్ అయిన ఈసినిమాలో శ్రియాశరణ్, టబు, అక్షయ్‌ఖన్నా, ఇషితా దత్తా , మృణాల్ జాదవ్, రజత్ కపూర్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రానికి అభిషేక్ పాఠక్ దర్శకత్వం వహించిన ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన సంగతి విదితమే.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు సిద్ధం



విజయ్ దేవరకొండ హీరోగా నటించిన స్పోర్ట్స్ డ్రామా 'లైగర్'.. ఈ పాన్‌ఇండియా మూవీ భారీ అంచనాల మధ్య దేశవ్యాప్తంగా విడుదలై డిజాస్టర్‌గా నిలిచింది.. ఈచిత్రానికి ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం.. ఈచిత్రం వరల్డ్ టెలివిజన్న ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకుల ముం దుకు రాబోతోంది.. డిసెంబర్ 11న సాయం త్రం 6గంటలకు స్టార్‌మాలో ప్రసారం కానుంది.. బాలీవుడ్ బ్యూటీ అనన్యపాండే ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.. ఈచిత్రంలో విజ య్‌కు తల్లిపాత్రలో ప్రముఖ నటి రమ్యకృష్ణ నటిం చారు. బాక్సింగ్ దిగ్గజ ఛాంపియన్ మైక్‌టైసన్ గెస్ట్ రోల్‌లో కన్పించిన సంగతి విదితమే. చార్మీ కౌర్, కరణ్‌జోహార్, పూరి జగన్నాథ్, అపూర్వ మెహతా కలిసి ఈచిత్రాన్ని నిర్మించారు.




# హోంబలే ఫిల్మ్స్ తొలి తమిళ చిత్రం



ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ తన తొలి తమిళ చిత్రం వెంచర్‌ను కన్ఫర్మ్ చేసింది.. సుమన్ కుమార్ రచన, దర్శకత్వం వహించిన ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. విప్లవాత్మకమైన డ్రామాగా తెరకెక్కుతున్న ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభంకానుంది. ఎమ్మెస్ భాస్కర్ కూడ ఈచిత్రంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈచిత్రానికి సీన్ రోల్డన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ ఉత్తమ నటి అవార్డు గ్రహీత కీర్తి సురేష్ హీరోయిన్‌గా, రఘు తథా అనే టైటిల్‌తో హోంబలే ఫిల్మ్స్ తమిళ చిత్రాన్ని ప్రకటించింది.




# పవర్‌స్టార్, సుజీత్ సెన్సేషనల్ ప్రాజెక్టు

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ప్రస్తుతం చేస్తున్న భారీ ప్రాజెక్టులపై తాజాగా భారీ అంచనాలు నెలకొంటున్నాయి.. ఆదివారం దిగ్గజ నిర్మాణ సంస్త డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి భారీ అనౌన్స్‌మెంట్ రానుంది అని తెలవటంతోపాటు పవన్, యంగ్ డైరెక్టర్ సుజీత్ సినిమా నుంచే అని టాక్ రావటం కూడ జరిగింది.. ఈ క్రేజీ ప్రాజెక్టు అధికారికంగా అనౌన్స్ అయ్యింది. దీనికి సంబంధించి ఇంట్రెస్టింగ్ పోస్టర్‌తో అనౌన్స్ అయ్యింది.. ఈచిత్రాన్ని సుజీత్ రచన, దర్శకత్వం అందిస్తున్నట్టు మేకర్స్ కన్ఫర్మ్‌చేశారు. పవన్ నిల్చొని ఉన్న పోస్టర్‌ను చూస్తుంటే ఓ గన్ కన్పించటం క్రేజీగా మారింది..ఈ ప్రాజెక్టు గురించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

**మన జీవితంలోని మొదటి ప్రేమ మ్యాజిక్, అందమైన రొమాంటిక్ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేం.. అలాంటిజ్ఞాపకాలను మరోసారి గుర్తుచేస్తూ యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'గుర్తుందా శీతాకాలం' .. చినబాబు, ఎంఎస్‌రెడ్డి సమర్పణలో శ్రీ వేదాక్షర, నాగశేఖర్ మూవీస్, మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై యంగ్, టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్, పాన్‌ఇండియా యాక్ట్రెస్ తమన్నా భాటియా, మేఘా ఆకాష్, కావ్యశెట్టి, ప్రియదర్శి, సుహాసిని నటిస్తున్నారు. కన్నడ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ నాగశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు ఈచిత్రాన్ని చింతపల్లి రామారావు, భావన రవి, నాగశేఖరన సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. డిసెంబర్ 9న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా డైలాగ్ రైటర్ లక్ష్మీభూపాల్ మీడియాతో ముచ్చటించారు.. ఆయన మాటల్లోనే.. మీకోసం..**

11 ఏళ్ల క్రితం అలా మొదలైంది.. సినిమాచేశాను. ఆ తర్వాత చందమామ కథలు వంటి లవ్‌స్టోరీరాశాను.. తర్వాత ఫ్యామిలీ, విలేజ్ స్లాంగ్ వంటి సినిమాలు, పొలిటికల్ ఇలా డిఫరెంట్ సబ్జెక్టు కథలతో చాలా సినిమాలకు రాశాను.. అయితే నా కెరీర్ స్టార్టింగ్ నుంచి ఇప్పటి వరకు రాసిన జోనల్ మళ్లీ రాయలేదు.. నేను ఏసినిమాకైనా కథ రాయాలి అంటే ఆ కథ నాకు ఇన్‌స్పిరేషన్ కల్గించాలి.. అలాగే ఆ కథలోని కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉండాలి... లవ్ స్టోరీ గానీ, పొలిటికల్ స్టోరీ గానీ ఫ్యామిలీ డ్రామాగానీ,, యాక్షన్‌గానీ, ఏదైనా గానీ చూసే ఆడియెన్స్



## ప్రతిఒక్కరికీ కనెక్ట్ అవుతుంది

ఎమోషన్‌గా కనెక్ట్ అయినపుడే మనం సక్సెస్ అయినట్టు. ఈసినిమా గీతాంజలి జోనర్‌ను టచ్ చేసినా కంప్లీట్ ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు ఎమోషన్ కల్గించే ఫీల్‌గుడ్ మూవీగా ఉంటుంది. ఈసినిమా చూసే ప్రేక్షకులకు వారి మనసుల లోతుల్లోకి తీసుకెళ్లే విధంగా ఈ కథ ఉంటుంది.. ఈ సినిమాలో మూడు వేరియషన్స్ ఉంటాయి. చాలా నాచరుల్ త్రీ ఏజ్ గ్రూప్స్ కలిపిన ఒక మంచి లవ్‌స్టోరీనే గుర్తుందా శీతాకాలం.. గతంలో మనం చూసిన నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమోరీస్, ప్రేమమ్ వంటి సినిమాలు10 సంవత్సరాల కోసారి కూడ రావు.. ఇలాంటి సినిమాలకు కరెక్ట్‌గా ప్రొగెక్ట్‌చేసే ఆర్టిస్టులు దొరకాలి.. ఈసినిమా లో సత్యదేవ్ అద్భుతంగా నటించా డు..సత్యదేవ్ నాకు తన చిన్నప్పటి నుంచి తెలుసు. తను మా ఇంట్లో మనిషిలా ఉంటాడు.. తనకు 90 ఇయర్స్ క్యారెక్టర్ ఇచ్చినా , 19 ఇయర్స్ క్యారెక్టర్ ఇచ్చినా కూడ చాలా చక్కగా చేయగలడు.. ఈ మధ్య ప్రేక్షకులు రిమేక్ చిత్రాలే ఎక్కువ చూస్తున్నారు.. ఆర్టిస్టులు కూడ రీమేక్ సినిమాలను ఛాలెంజ్‌గా తీసుకుని పోటీపడి నటిస్తున్నారు. ఎందుకంటే రీమేక్‌లో ఆర్టిస్టులు నటించిన దానికంటే ఇంకా బెటర్‌గా చేయాలని ట్రైచేస్తారు. అపుడు సినిమా బాగా వస్తుంది.. అలా చేసిన ఈసినిమా కూడ 90శాతం ఒరిజినల్ ఉండేలా సినిమాను రెడీ చేశాం.. ఈసినిమాకు చాలా బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో షూట్ చేశారు. ఈసినిమాలో అందరూ చాలా చక్కగా నటించారు. మ్యూజిక్, కెమెరా పనితనం ఇలా ప్రతిఒక్కటీ ఈసినిమాకు చక్కగా కుదిరాయి.. సెన్సిబుల్ హార్ట్ ఉన్న ప్రతి ప్రేక్షకుడికి ఈసినిమా కచ్చితంగా కనెక్ట్ అవుతుంది.. ఇపుడున్న ఆడియెన్స్‌కు నచ్చేవిధమైన సినిమా తీయాలంటే స్ట్రాంగ్‌కంటెంట్ ఉండాలి. అలాగే మనం చూపించే దాంట్లో ఎమోషన్ ఫేక్ ఉండకుండా హానెస్ట్‌గా ఉంటే ఆడియెన్స్ సినిమాను చూడగలుగుతారు.. అపుడే మనం సక్సెస్ అయినట్టు..నన్ను చాలా మంది పెద్ద నిర్మాతలు డైరెక్టర్ చేయమని అడిగారు. కానీ నాకు డైరెక్షన్ చేయాలని థాట్ వచ్చినపుడే నేనుచేస్తాను. ఆ టైం ఎపుడు వస్తుందోచూడాలి.. చిరంజీవిలాంటి స్టార్‌కి డైలాగులు రాస్తున్నపుడు నాకు ఎక్కువ ప్రెజర్ ఉండదు కానీ, ఎగ్జయిట్ మెంట్ ఉంటుంది. ఎందుకంటే నేను రాసిన డైలాగులు చిరంజీవిగారి నోటి నుంచి వస్తేఎలా ఉంటుందనే ఎగ్జయిట్‌మెంట్‌తో రాస్తాను. ప్రతి మనిషికి ఒక లక్ష్యం ఉంటుందని అంటారు. కానీ నాకు జీవితంలోఎటువంటి గోల్స్ లేవు.. కానీ నాకు మంచి సినిమాలకు కథలు రాయాలి , నేను వెళ్లిపోయిన తర్వాత కూడ ఆ సినిమాలు ప్రేక్షకులకు గుర్తుఉండాలని కోరుకుంటాను.. అయితే నేను ఏ సినిమా చేసినా డెడికేటెడ్‌గా 100శాతం ఎఫర్ట్‌పెట్టి వర్క్ చేస్తాను.. అంతే తప్ప నాకు ఎటువంటి లక్ష్యాలంటూ ఏమీ లేవు. అందరూ ఈచిత్రం టైటిల్ గురించి అడుగుతున్నారు. అయితే ఎండాకాలంలో ప్రేమికులకు లవ్‌స్టోరీ బాగోదు. వానాకాలం, లవ్ అనేది పెళ్లైనవాళ్లకు మాత్రమే బాగుంటుంది.. శీతాకాలంలో లవ్‌స్టోరీ మాత్రం ప్రేక్షకులకు పర్ఫెక్ట్ ఉంటుంది. కాబట్టి ఈసినిమాకు ఈ టైటిల్ పెట్టారు. నెక్ట్స్ ప్రొడక్షన్‌లో నేను వేరే వాళ్లు కలిసి మరీచిక సినిమా చేస్తున్నాను.. ఈ సినిమా షూటింగ్ అయిపోయింది.. పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది.. ఇందులో అనుపమ, రెజీనా, విరాజ్ అశ్విన్, ఇలా ఇందులో ఇద్దరు హీరోలు, ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ వారి బ్యానర్‌లో అన్నీ మంచి శకునములే సినిమా చేస్తున్నారు. అలాగే నందినిరెడ్డి చేసే ప్రతిసినిమాకు కూడ రాస్తున్నాను.


# 'ఏ జర్నీ టు కాశీ' ట్రైలర్

వారణాసి క్రియేషన్స్ పతాకంపై చైతన్యనరావు, అలెగ్జాండర్ సాల్నికోవ్, ప్రియా పాల్వాయి, ఖ్యాతిలీన్ గౌడ్ ముఖ్యతారాగణంతో మునికృష్ణ దర్శకత్వంలో రొరడ్ల బాలాజీ , శ్రీధర్ వారణాసి సంయుక్తంగా నిర్మించిన చిత్రం ఏ జర్నీ టు కాశీ... ఈచిత్రం డిసెంబర్ 17న విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈ చిత్రం ట్రైలర్‌ను ఆదివారం మేకర్స్ విడుదల చేశారు.. అనంతరం హీరో చైతన్యరావు మాట్లాడుతూ, ఈచిత్రం నా కెరీర్ ప్రారంభంలో చేసిన చిత్రం అన్నారు. చాలా మంచి కథ అని చెప్పారు. నాకు ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శకుడు మునికృష్ణగారికి నిర్మాతలు బాలాజీగారికి శ్రీధర్‌గారికి ధన్యవాదాలు అని తెలిపారు. ఇది చాలా అరుదైన చిత్రమన్నారు. మంచి కంటెంట్ ఉన్న చిత్రమని, ఇలాంటి చిత్రాలు ఇంకా రావాలన్నారు. కంటెంట్ ఉన్న చిత్రాలను ప్రేక్షకులు బాగా అదరిస్తారని అన్నారు. చాలా రియలిస్టిక్‌గా నాచురల్‌గా ఉంటుందన్నారు. ఈచిత్రం పనోరమా ఫిల్మ్‌ఫెస్టివల్‌లో టాప్25 లిస్ట్‌లో నిలిచిందన్నారు. కోలీవుడ్ ఫిలిం ఫెస్టివల్‌లో విన్నర్‌గా నిలిచిందని తెలిపారు. అందరూ చాలా బాగా నటించారన్నారు. డిసెంబర్ 17న విడుదల అవుతుందని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ, ఈచిత్రం చాలా అరుదైన చిత్రమన్నారు. మంచి సినిమా నిర్మించామనే తృప్తి మాకుందని అన్నారు. అందరూ ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు ముని కృష్ణ, హీరోయిన్ ఖ్యతిలీన్ తదితరులు మాట్లాడారు.



# 'కాంతారా' లవర్స్‌కు శుభవార్త

కన్నడ ప్రముఖ నటుడు రిషబ్‌శెట్టి హీరోగా నటిస్తూ స్వయంగా నిర్మించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'కాంతారా'.. కన్నడలోసూపర్‌హిట్ అందుకుని అనంతరం తెలుగుతోపాటు ఇతర భాషల్లో కూడ గ్రాండ్‌గా రిలీజై అద్భుత విజయాలు రాబట్టుకుంది.. వరల్డ్‌వైడ్‌గా ఏకంగా రూ.1400 కోట్లకు పైగా కలెక్షన్ సొంతం చేసుకుంది.. ఈచిత్రం ఆడియెన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది.. ఇటీవల ఈచిత్రం ఓటిటి లోకి వచ్చేసింది.. కాగా ఓటిటిలో రిలీజ్ అయిన తొలి రోజు నుంచి 'వరాహ రూపం ఒరిజినల్ వెర్షన్ సాంగ్ కోసం ఆడియెన్స్, అభిమానులు సోషల్ మీడియా మాధ్యమాల్లో కామెంట్స్ చేస్తున్నారు. చివరగా వీరందరికీ మంచి బూస్ట్‌ఇచ్చేలా వరాహరూపం సాంగ్‌పై దర్శ కుడు,నటుడు రిషబ్‌శెట్టి స్పందించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవుడి దయవల్ల కోర్టు కేసు గెలిచామి, అతి త్వరలోనే ఒరిజినల్ వెర్షన్ వరాహరూపం సాంగ్‌ను ఓటిటిలో కూడ యాడ్ చేస్తామంటూ ఆయన క్లారిటీ ఇచ్చారు. దీంతో ఆడియెన్స్, అభిమానుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది.



# సుకు పూర్వాజ్ 'ఏ మాస్టర్ పీస్'

శుక్ర, మాటరాని మౌనమిది చిత్రాలతో ప్రతిభగల దర్శకుడిగా పేరుతెచ్చుకున్నారు. సుకు పూర్వాజ్.. కమర్షియల్‌గా రెండు చిత్రాలు విజయవంతం అయ్యాయి.. ఈ యంగ్‌టాలెంటెడ్ దర్శకుడు తాజగా తన మూడో చిత్రం ఏ మాస్టర్ పీస్‌కు శ్రీకారం చుట్టారు. సూపర్‌హీరో బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించనున్న ఈచిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల నిర్మిస్తున్నారు.. ఆదివారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్, టైటిల్‌ను ప్రకటించారు. ఈ దర్శకుడి గత రెండు చిత్రాల్లాగే ఈసినిమా కూడ సరికొత్త కంటెంట్ ప్రెజెంటేషన్‌తో రూపొందను న్నట్టు తెలుస్తోంది.. లైఫ్ ఈజ్ ఏ మస్టార్ పీస్ దట్ యూ క్రియేట్. యూ ఆర్‌ఏ మాస్టర్ పీస్.. బట్ హూ ఆర్ యూ.. వెల్‌కమ్ టు ది వరల్డ్ అఫ్ ఏ సూపర్ హీరో మిస్టర్ వి.. అంటూ ఈ అనౌన్స్‌మెంట్ సందర్భంగా కోట్ చేశారు.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈసినిమాలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.



# 'సంతోషం' ఈవెంట్‌లో బాలీవుడ్ బ్యూటీ స్టెప్పులు...!



సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డులు 2022కు రంగం సిద్ధమవుతోంది. 20 ఏళ్ల నుంచి ఏటా సినీ పరిశ్రమలో ది బెస్ట్ చిత్రాలను గుర్తించి ఆయా సినిమాల్లో భాగమైన వారికి అవార్డులు ఇస్తూ సత్కరిస్తూ వస్తోంది.. సౌత్ ఇండియన్ సినీ పరిశ్రమలు అన్నింటికీ అవార్డు ఇస్తూ సత్కరిస్తూ వస్తోంది సంతోషం. కరోనా సమయంలో మినహా ఏటా మిస్ కాకుండా ఈఅవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్న సురేష్ కొండేటి ఈసారి ఈ కార్యక్రమాన్ని మరో లెవల్‌కు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఓ టాలీవుడ్ సెన్సేషన్ టాలీవుడ్ అవార్డు వేడుకల్లో డాన్స్ చేయబో తోందని ముందుగానే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా ఆదివారం ఆమె ఎవరు అనే విషయాన్ని రివీల్ చేశారు.. ఆమె ఎవరో కాదు. బాలీవుడ్ సెన్సేషన్ ఊర్వశి రౌతేలా... ఊర్వశితో ఈసారి సంతోషం ఫిల్మ్ అవార్డుల్లో పెర్ఫామెన్స్ చేయించబోతున్నారు. బాలీవుడ్:లో అనేక సూపర్‌హిట్ సినిమాల్లో భాగమైన ఊర్వశి రౌతేలా వాల్తేరు వీరయ్య సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న ఈసినిమాలో ఆమె ఒక స్పెషల్ సాంగ్‌లో కన్పించబోతోంది.. బాస్ ..వేర్ ఈజ్ పార్టీ అంటూ సాగుతున్న ఫుల్‌మాస్ సాంగ్‌లో ఆమె కన్పిస్తోంది.. అలాగే రామ్ , బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాలో కూడ ఆమె నటిస్తోంది. అయితే ఆమె టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వకముందే సంతోషం ఫిలిం అవార్డుల వేడుక ద్వారా తెలుగుప్రేక్షకులను అలరించబోతోంది.. కాగా సంతోష్ అవార్డుల వేడుక ఈనెల 26న ఘనంగా నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సుమారు 12 గంటలపాటు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇచ్చేలా అనేక కార్యక్రమాలను సురేష్ కొండేటి డిజైన్ చేస్తున్నారు.

# ఖండాలు దాటి ఫుడ్ డెలివరీ



సాధారణంగా ఫుడ్ డెలివరీ అంటే దేశవ్యాప్తంగా ఆయా జిల్లాలు, రాష్ట్రాలు.. ఇలా కొంత పరిధి మేరకే అందుబాటులో ఉంటుంది. అదే ఏవైనా ముఖ్యమైన వస్తువుల వంటివి ఆర్డర్ చేసుకుంటే కొన్ని సందర్భాల్లో రాష్ట్రాలు దాటి కూడా.. వాటిని వినియోగదారుల వద్దకు చేర్చుతుంటారు. డెలివరీ చేసేవారు. కానీ ఆర్డర్ చేసిన ఆహార పదార్థాల్ని డెలివరీ చేయడానికి ఏకంగా నాలుగు ఖండాలు దాటింది చెన్నైకి చెందిన మానాసా గోపాల్.

సింగపూర్ నుంచి మొదలుకొని అంటార్కిటికా వరకు సుమారు 30 వేలకు పైగా కిలోమీటర్లు ప్రయాణించి.. ఆర్డర్ చేసిన వ్యక్తి వద్దకు ఆయా పదార్థాల్ని చేర్చింది. తద్వారా ప్రపంచంలోనే అత్యధిక దూరం ప్రయాణించి ఫుడ్ డెలివరీ చేసిన మహిళగా చేర్చింది. తద్వారా ప్రపంచంలోనే అత్యధిక దూరం ప్రయాణించి ఫుడ్ డెలివరీ చేసిన మహిళగా కీర్తి గడించిందామె. ఇలా తన సుదీర్ఘ ప్రయాణాన్ని ఓ డాక్యుమెటరీగా చిత్రీకరించి తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. మానస. ప్రస్తుతం ఈ వీడియో వైరలవుతోంది. అయినా ఫుడ్ డెలవవరీ కోసం మానస ఇంత దూరం ఎందు ప్రయాణించినట్లు తెలుసుకుందాం..

**అవకాశం అలా వచ్చింది..** నాకు ప్రయాణాలంటే విపరీతమైన మక్కువ. ఇప్పటికే పలు ఖండాల్ని చుట్టేసిన నేను. గతేడాది అంటార్కిటికా యాత్ర కోసం నిధులు సమీకరించుకునే పనిలో ఉన్నాను. ఈ యాత్రను స్పాన్సర్ చేసే బ్రాండ్ కోసం వెతికాను. ఈ క్రమలోనే ఫుడ్‌పాండా సంస్థ అయితే బాగుంటుందన్న ఆలోచన వచ్చింది. ఎందుకంటే నేను ఆహార పదార్థాలు, నిత్యావసరాల కొనుగోలు కోసం ఎక్కువగా ఈ సంస్థ యాప్‌నే వినియోగించుకునేదాన్ని. ఇది విశ్వసనీయమైన సంస్థే కాదు. పర్యావరణహితం కోరుకునే సంస్థ కూడా! కాబట్టి నా ఆలోచనను ఓ మెయిల్‌లో పొందుపరిచి వారికి పంపించాను. నిజానికి వాళ్ల దగ్గర్నుంచి రిప్లై వస్తుందని కూడా ఊహించలేదు. అయితే నేను అనుకున్నట్లుగానే నా కలను నెరవేర్చుతామని దాదాపు నెల రోజుల తర్వాత ఫుడ్‌పాండా సంస్థ తిరిగి నాకు మెయిల్ పంపింది. ఈ క్రమంలో అంటార్కిటికా ఖండం నుంచి వచ్చిన ఆర్డర్ మేరకు అక్కడి వ్యక్తికి ఆహారం, ఇతర వస్తువులు అందించాలని నన్ను కోరింది. అందుకు ఆనందంగా ఒప్పుకున్న నేను. ఇటీవలే ఈ యాత్రను పూర్తిచేసుకొని.. నా కల నెరవేర్చుకున్నా.. మరోవైపు అక్కడి వినియోగదారులకు ఫుడ్ డెలివరీ కూడా చేశాను.' అంటూ చెప్పుకొచ్చిందామె.

**ఖండాలు దాటి..!** సింగపూర్ నుంచి అంటార్కిటికా వెళ్లాలంటే అంత సులభం కాదు.. ఈ క్రమలో నాలుగు ఖండాలు దాటి 30 వేలకు పైగా కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. ఇలా సింపూర్‌లో మొదలైన ఆమె ప్రయాణం.. జర్మనీలోని హాంబర్గ్ చేరుంది. ఆపై అక్కడి నుంచి మరో విమానంలో అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిరిస్‌కు ప్రయాణించిది. అక్కడ మరో విమానమెక్కి అంటార్కిటికా ఖండంలో అడుగుపెట్టి.. వినియోగదారుడికి ఫుడ్ డెలివరీ చేసిందామె. ఈ మొత్తం ప్రయాణంలో కాలి నడకన కొన్ని కిలోమీటర్లు, బురదలో మరికొంత దూరం ప్రయాణించడమే కాదు మంచుకొండల్లో ట్రెక్కింగ్ చేస్తూ పడవ ప్రయాణం చేస్తూ ఆఖరికి గమ్యం చేరుకుంది మానస. ఈ సుదీర్ఘ ప్రయాణంలో తనకెదురైన అనుభవాల్ని, అనుభూతుల్ని ఓ లఘు వీడియో రూపంలో రూపొందించి ఇన్‌స్టాలో పోస్ట్ చేసిందామె. సింగపూర్ నుంచి అంటార్కిటికాకు ప్రత్యేకమైన ఫుడ్ డెలివరీ చేశాను.

ఇందులో భాగంగా వెజిటేరియన్ స్నాక్స్, బిస్కట్స్, ఫుడ్ క్రాకర్స్‌తోపాటు మరికొన్ని నిత్యావసర వస్తువులున్నాయి. 4 ఖండాలు, 30 వలే కిలోమీటర్లు దాటి భూమిపై ఉన్న ఓ మారుమూల ప్రదేశానికి చేరుకోవడం ఓ మధురానుభూతి! ఇక ఈ ప్రయాణం పర్యావరణహితంగా జరగడం మరింత సంతృప్తినిచ్చింది. అంటూ తన ఆనందాన్ని క్యాప్షన్‌గా రాసుకొచ్చింది మానస.

**డెలివరీ ఛార్జ్ ఎంత?..** మొత్తానికి ఇలా సుదీర్ఘ ప్రయాణం చేసి తన కల నెరవేర్చుకున్న మానసం. ప్రపంచంలోనే అత్యధిక దూరం ప్రయాణించి ఫుడ్ డెలివరీ చేసిన మహిళలగానూ కీర్తి గడించింది. ఇక ఆమె వీడియో చూసిన చాలామంది నెటిజన్లు 'మీ జర్నీ ఓ అద్భుతం' అంటూ ప్రశంసిస్తున్నారు. మరోవైపు 'ఇంతకీ డెలివరీ ఫీజు ఎంతో చెప్పనే లేదు'? అంటూ సరదాగా కామెంట్లు చేస్తున్నారు.

**ఐదేళ్లు.. ఏడు ఖండాలు! ..** మానసా గోపాల్‌ది చెన్నై. ప్రస్తుతం సింగపూర్‌లో నివసిస్తోన్న ఆమె.. అక్కడ ఓ సంస్థలో క్రియేటివ్ హెడ్‌గా పనిచేస్తోంది. గతంలో భారత్, సింగపూర్, ఆస్ట్రేలియా, తూర్పు ఆఫ్రికా.. వంటి ప్రాంతాల్లో పర్యావరణ-జీవ రసాయన శాస్త్ర పరిశోధకురాలిగా పలు అంశాలపై పరిశోధనలు చేసింది. మానస మరోవైపు ప్రయాణాలపై మక్కువతో ఐదేళ్లలో ఏడు ఖండాల్ని ఒంటరిగా చుట్టేసింది. ఈ ప్రయాణంలో ఎన్నో సవాళ్లు, మరెన్నో అనుభూతుల్ని సొంతం చేసుకున్నా. ఇరాన్‌లో లిఫ్ట్ అడుగుతూ కొంత దూరం ప్రయాణించాను. దక్షిణాఫ్రికా వీధుల్లో పాటలు పాడుతూ/సంగీతం వాయిస్తూ ముందుకు సాగాను. ఇక జింబాబ్వే నుంచి జాంబియా వరకు కాలి నడకన వెళ్లాను ఉత్తర కొరియా సరిహద్దుల దాకా వెళ్లాను. సుమత్రా అడవిలో గడిపాను. ఆఖరికి విమానంలో అంటార్కిటికా చేరుకున్నాను. ఈ క్రమంలో ప్రపంచంలోని అందమైన ప్రదేశాలెన్నో చూశాను. అక్కడి ప్రజల్ని కలిశాను. చరిత్ర గురించి తెలుసుకున్నాను. ఇవన్నీ నా జీవితంలో మదుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి.' అంటున్న మానస.. తన ప్రయాణ ఖర్చులు ఇతర అవసరాల కోసం కావాల్సిన డబ్బును తానే స్వయంగా ఫండింగ్ రూపంలో సమకూర్చుకుంది. ❑

# శీతాకాలంలో జుట్టు సంరక్షణ కోసం..



శీతాకాలంలో ఉండే చల్లగాలుల వల్ల కేవలం శరీరంలోనే కాదు. శిరోజాల్లో కూడా తేమ శాతం బాగా తగ్గి పోతుంది. ఫలితంగా జుట్టంతా అట్టకట్టినట్లు పొడిగా తయారవుతుంది. అంతేకాకుండా కుదుళ్లు బలహీనపడి జుట్టు రాలిపోయే సమస్య అధికమవుతుంది. కాబట్టి చలి బారి నుంచి శిరోజాలను ఊడా సంరక్షించుకుంటూ, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే అలల్లాంటి ముంగురులతో అందంగా ఉండచ్చు.

**తరచూ తలస్నానం వద్దు ...** కొందరు రోజూ తలస్నానం చేస్తే, మరికొందరు వారానికి మూడు లేదా నాలుగుసార్లు చేస్తూ ఉంటారు. శీతాకాలంలో తలస్నానం మరీ ఎక్కువగా లేదా తక్కువగా కాకుండా వారానికి రెండుసార్లు చేస్తే సరిపోతుంది. అలాగే తలస్నానానికి ఉపయోగించే షాంపూ కూడా మీ శిరోజాలకు సరిపడినదై ఉండాలి.

**కండిషనింగ్ కూడా...** తలస్నానానికి ముందు జుట్టుకు కండిషనర్ (ప్రీవాష్ కండిషనర్స్) తప్పకుండా అప్లై చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కుదుదళ్లు బలంగా ఉంటాయి. షాంపూలో ఉండే రసాయనాల ప్రభావం కూడా జుట్టుపై అంతగా ఉండదు.

**అతి వేడి వద్దు...** ఈ కాలంలో వాతావరణం చల్లగా ఉండి, వేడినీటితో స్నానం చేయాలనిపించడం సహజం. అయితే స్నానానికి బాగా వేడిగా ఉన్న నీళ్లను ఉపయోగించకూడదు. గోరు వెచ్చని నీటిని ఉపయోగించాలి. ఎక్కువ వేడిగా ఉన్న నీటిని ఉపయోగిస్తే చర్మం. శిరోజాల్లోని సహజనూనెల శాతం తగ్గిపోయి పొడిగా, నిర్జీవంగా మారిపోతాయి. అలాగే జుట్టుకు సంబంధించి ఎక్కువ వేడిని ఉత్పత్తి చేసే వస్తువులు కూడా వాడకపోవడం మంచిది. అంటే డ్రయర్స్, కర్లర్స్, స్ట్రయిటనర్స్.. మొదలైన వాటిని దూరంగా ఉంచాలి. టవల్‌తో తుడుచుకుని ఆరబెట్టుకునే విదానానికే పరిమితం కావాలి. అలాగే కండిషనర్ పెట్టుకున్న తర్వాత వేడి నీళ్లలో ముంచిన టవల్‌ను తలకు చుట్టుకున్నా కుదుళ్లకు మంచి పోషణ అంది బల చేకూరితుంది.

**నూనె కూడా...** చలికాలంలో శిరోజాలకు ఎంత తరచుగా నూనె పెడితే అంత మంచిది. ఇది జుట్టులోని తేమ శాతం ఎక్కువ సమయం నిలిచి ఉండటానికి బాగా ఉపకరిస్తుంది. అలాగే దువ్వుకోవడానికి ఉపయోగించే దువ్వెన కూడా సరైనది. ఎందచుకోవాలి. పళ్ల కాస్త దూరంగా వెడల్పుగా ఉన్నవైతే మంచిది. ❑

# పొట్లకాయ చట్నీ

**కావలసిన పదార్థాలు :** పొట్లకాయ-1, నూనె-టీ స్పూన్లు, మినపప్పు-ఒక టీస్పూను, కాశ్మీరీ మిర్చి-3, తాజా కొబ్బరి తురుము-ముప్పావు కప్పు, పసుపు-అరటీ స్పూను, ఉప్పు-తగినంత, చింతపండు - కొద్దిగా. **పోపుకోసం :** నూనె- ఒకటేబుల్ స్పూను, ఆవాలు-అరటీస్పూను, కరివేపాకు-రెండు రెమ్మలు, ఎండు మిర్చి-1, ఇంగువ - కొద్దిగా



**తయారు చేయు విధానం :** ● పొట్లకాయను శుభ్రంగా కడిగి, ముక్కలు చేసి, గింజలు వేరు చేయాలి ● స్టౌమీద పెద్ద బాణలిలో నూనె వేసి కాగాక, మినపప్పు, ఎండు మిర్చి వేసి దోరగా వేయించాలి. ● పొట్లకాయ తరుగువేసి సన్నని మంట మీద ముక్కలు మెత్తబడేవరకు వేయించి, దింపి, చల్లార్చాలి. ● పచ్చి కొబ్బరి తురుము, పసుపు, ఉప్పు, చింతపండు జతచేసి, మిక్సీలో వేసి మెత్తగా అయ్యేవరకు మిక్సీ పట్టి, చిన్న గిన్నెనలోకి తీసుకోవాలి. ●స్టౌ మీద బాణలిలో నూనె కాగాక ఆవాలు, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ వేసి వేయించి పచ్చడికి జతచేయాలి. ● అన్నం, దోసె, ఇడ్లీలోకి రుచిగా ఉంటుంది. ❑

# చిన్న బాల్కనీలో చిరుతోట !

మొక్కలంటే చాలా ఇష్ట. కానీ స్థలాభావంతో పెంచడానికి వీలుకావడం లేదని నిరుత్సాహ పడక్కర్లేదు. చిన్న బాల్కనీ ఉన్నా చాలు. నచ్చినట్లుగా కొన్ని మొక్కలనైనా పెంచుకోవచ్చు.



**బయటి స్టాండ్స్..** బాల్కనీలో చిన్న చిన్న గులాబీ, నైట్‌క్వీన్ వంటి పూల మొక్కలున్న తొట్టెలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఉన్నదే కూసింత మళ్లీ అందులో ఇవన్నీ ఎక్కడ పెడతాం అంటారా? అందుకే బాల్కనీ బయటి వైపు ఏర్పాటు చేసుకొనేలా ఇప్పుడు రకరకాల స్టాండ్ /ట్రేస్ లభ్యమవుతున్నాయి. బాల్కనీ పొడవు బట్టి నాణ్యమైన స్టాండ్‌ను ఎంపిక చేసుకొని గ్రిల్‌కి లేదా పారపెట్ వాల్‌కి బిగిస్తే చాలు. ఆ తర్వాత వీటిలో వరుసగా కుండీలను సర్దుకోవాలి. బాల్కనీ మొక్కల్లో కాక్టస్ బాగా పెరుగుతుంది. ఎండలో పెరుగుతూ పూలు పూసే మొక్కలనూ ఎంపిక చేసుకోవచు . వీటిలో రెండు మూడు రంగుల బోగన్‌విలియాను పెంచినా చూడటానికి బాగుంటుంది. కొమ్మలను ఎప్పటికప్పుడు ట్రిమ్ చేస్తుంటే చక్కగా గుబురుగా పెరిగి, బాల్కనీ అంతా రంగురంగుల పూలు విరబూసి చూడముచ్చటగా ఉంటాయి. తీగజాతి మొక్కలను మధ్యనున్న కుండీల్లో ఉంచాలి. ఇవి పెరిగాక కిందకు వేలాడుతూ బాల్కనీ అంతా పచ్చదనంతో నిండినట్లు అనిపిస్తుంది. పుదీనా, కొత్తిమీరవంటివి కూడా పెంచితే వంటలో తాజాగా వినియెగించొచ్చు.



**పై నుంచి..** బాల్కనీలో సీలింగ్‌కి ఫెర్న్, మనీప్లాంట్ తొట్టెలను వేలాడదీస్తే పై భాగం కూడా పచ్చగా మారుతుంది. బాల్కనీ గుమ్మానికి అటూ ఇటూ తీగజాతి మొక్కలను అల్లిస్తే పచ్చతోరణమే! దీంతో పాటు బాల్కనీలో రెండు కుర్చీలు, చిన్న బల్ల సర్దితే చాలు. ఉదయం సాయంత్రం టీ తాగుతూ తోటలో కూర్చున్న అనుభూతిని పొందొచ్చు. ❑

# పెళ్లయ్యాక బరువు పెరిగారా?

పెళ్లి నీళ్లు బాగా పడ్డాయ్' అమ్మాయికి పెళ్లయ్యాక కాస్త ఒళ్లు వస్తే వినపడే మాటే ఇది. వాళ్లు ఏ రకంగా అన్నా.. ఆడపిల్లలకి కాస్త చేదు మాటే. ఇందుకు మారిన ఆహార అలవాట్లతోపాటు కాస్త ఒత్తిడీ కారణమవుతుందట. ఈ చిట్కాలు పాటించి చూడండి. కొత్తజంట బంధువుల ఇళ్లకీ, సరదాగా బయటికీ వెళ్లడం.. చిరుతిళ్లు మామూలే. కాదనడానికి మొహమాటం. వీటివల్ల బరువు పెరుగుతుంటుంది. ఇలాంటప్పుడు భోజన సమయంలో ఎక్కువ నీళ్లు, పండ్ల రసాలకు ప్రాధాన్యమివ్వండి. జ్యూస్‌ల్లో ఫైబర్ శాతం ఎక్కువగా ఉన్నవాటిని తీసుకుంటే అనవసర కొవ్వు చేరదు.



**ఉదయాన్నే** అల్పాహారం ఎక్కువగా తీసుకుంటే రోజంతా చలాకీగా ఉండొచ్చనేది చాలా మంది భావన. వాస్తవమే అయినా.. రాత్రి భోజనం ఎక్కువగా తీసుకుని మళ్లీ పొద్దుటా అలాఏ కొనసాగిస్తే బరువు పెరగడం సాధారణమే. కాబట్టి, డిన్నర్‌ను బట్టి బ్రేక్‌ఫాస్ట్‌ని ప్లాన్ చేసుకోవాలి. రాత్రి ఎక్కువ ఆహారం తీసుకుంటే ఉదయం చాలా తక్కువ తినాలి.

**కొత్త ప్రదేశం, ప్రయాణాలు..** కారణమేదైనా నిద్ర తగ్గుతుంది. ఇంకోవైపు అత్తగారింట మంచి పేరు తెచ్చు కోవాలనే ఆరాటం. వెరసి తెలియని ఒత్తిడి. ఇదీ బరువును పెంచేదే! కనీసం ఏడు గంటల నిద్రను తప్పక ప్లాన్ చేసుకోవాలి. అవసరమైతే మధ్యాహ్నం చిన్న కునుకు వేయండి.

**కొత్తచోట** వ్యాయామం అంటే ఏమనుకుంటారో అన్న కంగారు సహజమే. కాబట్టి, వీలున్నప్పుడల్లా నాలుగడుగులు వేయండి. గదిలో ఉన్న ప్పుడు సైడ్ స్ట్రెచ్‌లు ప్రయత్నించండి. ❑

## చెలి చిట్కా

ఉల్లిపాయలు ఎక్కువ తరగాల్సి వస్తే వాటిని గోరు వెచ్చని నీళ్లలో మునిగేవరకు ఉంచి కాసేపయ్యాక తీస్తే పొట్టు సులువుగా వచ్చేస్తుంది. కళ్లూ మండవు.

# పిల్లలతో కబుర్లు చెబుతున్నారా ?

ఒకప్పుడు పిల్లలకి తినిపించాలన్నా, నిద్ర పుచ్చాలన్నా, అలక తీర్చాలన్నా అమ్మలు బయటకు తీసే అస్త్రమిదే. ఇంకా.. అమ్మమ్మ, తాతయ్యలుంటే వాళ్లతో బోలెడు కబుర్లు చెప్పేస్తుంటారు. ఇవన్నీ ఒకప్పటివని తీసి పారేయకండి. వాళ్ల మానసిక పరిణతిపై ప్రభావం చూపే గొప్ప మార్గాలంటున్నారు నిపుణులు.

చిన్నారుల్ని ఆదర్శంగా తీర్దిదిద్దాలంటే వాళ్లకి ఊహ తెలిసిన ప్పటి



నుంచి చక్కటి నీతి కథలు చెబుతుండాలి. అవి ఆలోచింప జేయడంతోపాటు ఆచరించాలన్న ప్రేరణనూ కలిగిస్తాయి. • స్కూల్లో ఎవరు నీ స్నేహితులు? ఏ టీచర్ అంటే ఇష్టం? ఎందుకిష్టం? ఫలానా కథ/సినిమా ఎందుకు నచ్చింది - ఇలా సిసింద్రీల ఆసక్లుఉ, అభిరుచులు గురించిన ప్రశ్నలు అడగాలి. ఇది వాళ్లలో ఉత్సాహాన్ని నింపడంతోపాటు లోతుగా ఆలోచించే తీరును అలవాటు చేస్తుంది.

• కొత్త విషయాలను విన్నప్పుడు చిన్ని బుర్రల్లో సందేహాలు సహజమే! అలాంటప్పుడు విసుక్కోకుండా జవాబులు చెప్పండి. అప్పుడే వాళ్ల ఊహాశక్తి విస్తృతమవుతుంది. ప్రశ్నించే తీరూ అలవాటవుతుంది.

పిల్లలకు ఊహాశక్తి ఎక్కువ. వాళ్లు చంద్రమండలంలో స్కిప్పింగ్ ఆడగలరు. పాతాళంలో హెలికాప్టర్ నడపగలరు. మీతో పంచుకుంటుంటే వినండి. చిన్నచూపు చూడకండి. దేన్నైనా పంచుకునే మనస్తత్వం అలవాటయ్యేది ఇక్కడే.

• పిల్లల ముందు బంధుమిత్రులను విమర్శించడం, చులకన చేయడం వద్దు. వాళ్లూ అదే తీరు అలవాటు చేసుకుంటారు. చిన్న చిన్న సమస్యలు చెప్పి.. అయితే ఏం చేస్తావనిఅడగండి. వాళ్ల మేధస్సు, ఆలోచనా పరిధి పెరుగుతాయి. ❑

# కిస్‌మిస్‌తో కొండంత ఆరోగ్యం..



ఇంట్లో పాయసం, పరమాన్నం.. వంటివి చేసినప్పుడు అందులో కిస్‌మిస్ వేసే అలవాటు చాలామందికి ఉంటుంది. అయితే వీటిని తింటే బరువు పెరుగుతామోనన్న భయం కూడా కొందరిలో ఉంటుంది. కానీ మితంగా తిటే కిస్‌మిస్ వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..



• పోషకాలు మెండుగా ఉండే ఆహార పదార్థాల్లో కిస్‌మిస్ కూడా ఒకటి. శరీర కణాల్లో ఆక్సిజన్ సరఫరా సక్రమంగా జరగాలంటే ప్రొటీన్లు అవసరం. ఇవి అందాలంటే మన రోజూ కిస్‌మిస్ తినాల్సిందే. ఇందులో ఐరన్ శాతం కూడ ఎక్కువగా ఉంటుంది కాబట్టి దఅఈన్ని తీసుకోవడం వల్ల హెమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. దీంతోపాటు వీటిలో పొటాషియం, ఫైటో న్యూట్రియంట్లు యాంటీ కాసడెంట్లు మెండుగా ఉంటాయి.

• ఆకలిగా లేదా కాస్త అలసటగా ఉన్నప్పుడు వీటిని తింటే తక్షణ శక్తిని పొందచ్చు. వీటిలో కార్బోహైడ్రేట్లు, సహజసిద్ధమైన చక్కెరలు పుష్కలంగా ఉండడమే దీనికి కారణం. ఎక్కువగా వ్యాయామాలు చేసే అలవాటు ఉన్నవారు కిస్‌మిస్‌ను తీసుకోవడం వల్ల అతిగా అలసిపోకుండా ఉండడమే కాకుండా శక్తిని కోల్పోకుండా ఉంటారు.

• ఎముకలు బలంగా ఉండాలంటే శరీరానికి 'బోరాన్' అనే పదార్థం చాలా అవసరం. ఇది కిస్‌మిస్‌లో లభ్యమవుతుంది. ఎముకలకు దృఢత్వాన్ని అందించడంలో పాటు వాటికి సంబంధించిన ఎన్నో సమస్యలను తగ్గించడంలో కిస్‌మిస్ కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశలో ఎదురయ్యే 'ఆస్టియోపొరోసిస్' సమస్యను నివారించడంలో ఇది బాగా పనిచేస్తుంది.


• దంతక్షయం, పళ్లు పుచ్చిపోవడం, పెళుసుబారడం.. వంటి సమస్యలకు చెక్ పెట్టాలంటే కిస్‌మిస్‌ని రోజూ ఆహారంలో భాగం చేసుకోవాల్సిందే. కిస్‌మిస్‌లోఉండే ఔషధ గుణాలు నోట్లో చేరే బ్యాక్టీరియాను నిర్మూలించి, దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

• కిస్‌మిస్‌లో ఉండే మిటమిన్ 'ఎ', బీటా కెరోటిన్, బీటా కెరోటినాయిడ్.. వంటి పోషకాల ప్రభావం వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బయాటిక్ లక్షణాల కారణంగా ఇది వైరస్, బ్యాక్టీరియాలతో పోరాడి జ్వరం వంటి ఆరోగ్య సమస్యల నుంచి కాపాడుతుంది. ❑

# అష్ట మహిషులు

శ్రీకృష్ణునికి అష్ట మహిషులు భార్యలు. అష్ట అంటే ఎనిమిది మంది. వీరి ఎనిమిది మంది గురించి పురాణాలలో ప్రస్తావన ఉంది. కృష్ణునికి అష్టమహిషులే కాక వారితో కలిపి పదహార వేల నూట ఎనిమిది (16108) మంది భార్యలు కలరు. వీరందరితోనూ శ్రీకృష్ణుడు సమానమైన భాగమును పంచుకున్నాడు. తన దైనందిన జీవితంలో ఎవరికీ, ఎప్పుడూ ఏ కష్టం రాకుండా లాలించి, పాలించిన శ్రీకృష్ణుడు ఒక్కడే. ప్రధానమైన విషయాలు అష్టమహిషులతో చర్చించినా అందరిని సమానంగా చూశాడు.

అష్టమహిషులు ఎవ రనగా 1.రుక్మిణి, 2. సత్యభామ, 3. జాంబవతి, 4 నాగ్నజితి, 5. కాళింది, 6. లక్ష్మణ, 7. మిత్రవింద, 8. భద్ర. వీరందరికి సంతానం కలిగినా, మిగిలిన పదహారు వేల నూరు మందికి కూడా ఒక్కొక్కరికి పదిమంది పుత్రులు కలరు. శ్రీకృష్ణుడు ఆత్మసంతృప్తుడు. ఆయన ఎవరికి లోబడి ఉండలేదు. ఆదర్శప్రాయుడైన భర్తగా ప్రవర్తిస్తూ అందరిని అలరించుచుండెను.



శ్రీకృష్ణుని ప్రతి ఒక్కరూ తమకే విధేయుడని తలంచుచుండిరి. కానీ శ్రీకృష్ణునికి ఎవరి పట్ల ఆకర్షణ లేదు. అందరితోనూ సమయోచితముగా లౌక్యంగా మసలుకొనేవారు. ఏకకాలంలో అందరి హృదయాలలోను తిష్టవేసి ఆదరాభిమానాలు పొందారు. శ్రీకృష్ణుని భార్య లకు దాసీలున్ననూ, శ్రీకృష్ణుడు వారి గృహ ములకు వెళ్ళినప్పుడు వారి భార్యలే కృష్ణునికి ఘనస్వాగత మిచ్చి ఆదరించి, ప్రేమించేవారు. అందరి స్వాగతసత్కార ములను ప్రీతితో అందుకుని పదహారు వేల నూట ఎనిమిది మందిని సంతుష్టు లను చేసింది. శ్రీకృష్ణ పరమాత్ముడే ఆయన అష్టమ హిషులకే భర్త అనడం సరికాదు. ❑


ఆధ్యాత్మికం

# గెలిచేమ్యాచ్‌లో రాహుల్ క్యాచ్‌మిస్!

## వికెట్ తేడాతో భారత్‌పై బంగ్లాదేశ్ గెలుపు




**ఢాకా:** భారత్ బంగ్లాదేశ్ జట్లమధ్య జరిగిన మొదటి వన్డేలో భారత్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించింది. నాలుగు ఓవర్లు ఉండగానే లక్ష్యం ఛేదించింది. ఆల్‌రౌండర్ మెహిదీ భారీ షాట్లతో బంగ్లాకు విజయం తెచ్చాడు. వాస్తవానికి భారత్ గెలిచే మ్యాచ్ అయినా కేవలం ఒకే ఒక్క క్యాచ్‌మిస్ మొత్తం మ్యాచ్‌నే మార్చేసింది. దీనితో బంగ్లాదేశ్ గెలుపు సులువయింది. 42.3 ఓవర్లలో కెఎల్‌రాహుల్ అద్భుతమైన క్యాచ్‌మిస్‌చేసాడు. అదే బంగ్లాదేశ్‌కు వరంగా మారింది. ఆచితూచి ఆడిన మెహిదీ విజయంచేజిక్కించుకున్నాడు. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. దీపక్‌చాహర్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మొదటి బంతికే నజ్ముల్ హుస్సేన్ డకౌట్ అయ్యాడు. రోహిత్ చేతికి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాటపట్టాడు. దీనితో బ్యాటింగ్‌లో రాణించకపోయినా టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసారు. క్రమంగా జోరుపెంచిన బంగ్లా బ్యాటర్లు దూకుడు చూపించారు. లిటన్‌దాస్ 41.పరుగులు 63 బంతుల్లో మూడుఫోర్లు ఒకసిక్స్‌సాధించి చెలరేగాడు. కానీ వాషింగ్టన్‌సుందర్ ఆతడిని లాక్‌చేసి పెవిలియన్‌కి పంపించాడు. తర్వాతనుంచి బంగ్లాదేశ్‌కు భారీ షాక్‌లు తగిలాయి. వరుసగా వికెట్లు కుప్పకూలాయి. షాబాజ్ అహ్మద్‌వేసిన 23వ ఓవర్‌లో వరుసగా రెండుఫోర్లు బాదిన షకీబ్ అల్‌హసన్29 ఔట్ అయ్యాడు. 95 పరుగులవద్ద బంగ్లాదేశ్ నాలుగో వికెట్ కోల్పోయింది. తర్వాత స్వల్ప వ్యవధిలోనే బంగ్లాదేశ్ మరో రెండు వికెట్లు కోల్పోయింది. శార్దూల్‌ఠాకూర్‌వేసిన 34.5 ఓవర్‌కు మహ్ముదుల్లా 14 వికెట్లముందు దొరికిపోగా సిరాజ్‌వేసిన 35.1 ఓవర్‌కు ముష్ఫికర్ రహీమ్ 18పరుగులవద్ద క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. సిరాజ్‌వేసిన 39.3 బంతికి హసన్‌మహ్మూద్ ఎల్బీగా వెనుదిరిగాడు. బంగ్లాదేశ్ తొమ్మిదో వికెట్ పడిపోయింది. 42.3 ఓవర్‌లో కెఎల్‌రాహుల్ అద్భుత క్యాచ్‌ను మిస్‌చేసాడు. మెహదీ భారీ షాట్‌కడితే అది చాలా హైట్‌కువెళ్లింది. ఆ బాల్‌ను రాహుల్‌మిస్‌చేసాడు. లేకపోతే మ్యాచ్‌లో భారత్ విజయం సాధించేది. ఇక నోబాల్స్‌కూడా బంగ్లా బ్యాటర్లకు వరంగా మారాయి. దీనితో తొలి వన్డేలో బంగ్లాదేశ్ ఒక వికెట్ తేడాతో విజయం సాధించింది. భారత్‌నిర్దేశించిన 187 పరుగుల లక్ష్యాన్న బంగ్లాదేశ్ 46 ఓవర్లలో తొమ్మిది వికెట్లునష్టపోయి ఛేదించింది. భారత బౌలర్లలో మహ్మద్‌సిరాజ్ మూడు, కుల్‌దీప్‌సేన్‌రెండు వాషింగ్టన్‌సుందర్‌రెండు, శార్దూల్‌ఠాకూర్, దీపక్‌చాహర్ తలోవికెట్‌తీసారు. మూడు వన్డేలసిరీస్‌లో ఇపుడు బంగ్లా 1:0 తేడాతో ఆధిక్యంలోకి వెళ్లింది. బుధవారం రెండో వన్డేజరుగుతుంది. గెలిచేమ్యాచ్ ఓటమి పాలడవంతో అభిమానులు రాహుల్‌పై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.



# అద్భుతక్యాచ్‌తో అదరగొట్టిన కోహ్లీ

**ఢాకా:** బంగ్లాదేశ్‌తోజరిగిన తొలి వన్డేలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అద్భుతకాచ్‌పట్టాడు. 24వోవర్‌లో గాల్లోకి జంప్‌చేసి కళ్లుచెదిరే క్యాచ్ అందుకున్నాడు మన కోహ్లీ. ఆక్యాచ్‌కు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. కోహ్లీపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. వాట్‌ఎ క్యాచ్‌కోహ్లీ అంటూ ప్రశంసిస్తున్నారు. బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌లోభాగంగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా పోరాటం చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 41.2 ఓవర్లలో 186 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్ తరపున కెఎల్‌రాహుల్ 70 బంతుల్లో 73 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 27 పరుగులు కోహ్లీ 9 పరుగులతో నిరాశపరిచారు. శిఖర్‌ధావన్ ఏడుపరుగులేచేసాడు. బంగ్లాదేశ్ బౌలర్ షకీబుల్ ఎహసన్ ఐదు వికెట్లతో ఔరా అనిపించాడు. ఎబాదత్ నాలుగు వికెట్లు తీసి చెలరేగిపోయాడు. బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా తొలి బంతికే షాంటో వికెట్‌ను కోల్పోయింది.తర్వాత అన్ముహల్‌హక్‌ను 14వద్ద సిరాజ్ పెవిలియన్‌కు పంపించాడు. లిట్టన్‌దాస్ 41పరుగులతోకాస్త ఊపుతెచ్చాడు. ఈటైమ్‌లోనే షకీబుల్ హసన్‌ను తన సూపర్‌క్యాచ్‌తో కోహ్లీ పెవిలియన్‌కు పంపించాడు. 24వ ఓవర్ వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌కువచ్చాడు. మూడోబంతిని షకీబుల్‌హసన్ ఎక్స్‌ట్రాకవర్‌సలోకి షాట్ ఆడాడు.గాల్లోకి లేచినబంతి కోహ్లీకి కొంచెం దూరంలోనే వెళ్లింది.ఆ బంతిని గాల్లోకి జంప్‌చేస్తూ కళ్లుచెదిరేక్యాచ్ అందుకున్నాడు. ఫలితంగా 29 పరుగులతో నిలకడగా ఆడుతున్న షకీబుల్ హసన్ పెవిలియన్‌బాటపట్టాడు. కోహ్లీక్యాచ్‌సోషల్‌మీడియా మొత్తం వైరల్ అయింది.



# బ్రెజిల్‌కు ఝలక్ ఇచ్చిన కామెరూన్

**లూసైల్(ఖతార్):** ఫిఫా ప్రపంచకప్ గ్రూప్‌దశలోమరో సంచలనం ముగిసింది.ఐదుసార్లు ఛాంపియన్ బలమైన బ్రెజిల్‌కు కామెరూన్ షాకిచ్చింది. విన్సెంట్ అబూబార్ లేటు గోల్‌తో గ్రూప్‌జిలో జరిగిన మ్యాచ్‌లో కామెరూన్ 1:0తో బ్రెజిల్‌కు ఝలక్ ఇచ్చింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన బ్రెజిల్ ఈపాటికే నాకౌట్‌చేరింది. రిజర్వుబెంచ్ ఆటగాళ్లతో బరిలోకి దిగిన బ్రెజిల్ టీమ్ ఫస్టాఫ్‌లో పదేపదే దాడులుచేస్తూ అవకాశాలు సృష్టించుకున్నా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది. సెకండాఫ్‌లోనూ అదే తీరు. దీంతో మ్యాచ్‌పేలవమైన గోల్‌లెస్‌డ్రాకు దారితీస్తుండగా స్టాపేజ్‌టీమ్‌లో సబ్‌స్టిట్యూట్ ఆటగాడు జిరోమ్ ఎన్‌గామ్ కొట్టిన క్రాస్‌ను అబూబాకర్ హెడర్‌తో గోల్‌లోకి పంపి కామెరూన్‌ను 1:0తో గెలిపించాడు. అయితే గోల్‌కొట్టినతర్వాత నిబంధనలకు విరుద్ధంగా అబూబాకర్ జెర్సీని తీసేసి సంబరాలుచేసుకోవడంతో రెఫరీ ఎల్లోకార్డుచూపించాడు. అంతకుముందే ఎల్లోకార్డుపొందడంతో ఆతడు రెడ్‌కార్డుగామైదానం వీడాడు. 2002 తర్వాత కామెరూన్‌కు ఇదే తొలివిజయం. బ్రెజిల్‌ను ఓడించిన తొలి ఆఫ్రికా జట్టుగా కామెరూన్ రికార్డుసాధించింది. మ్యాచ్‌లో ఓడినా మొత్తం ఆరుపాయింట్లతోగ్రూప్ విన్నర్‌గా నిలిచిన బ్రెజిల్ ప్రీక్వార్టర్స్‌లో దక్షిణకొరియాతో తలపడుతుంది. నాలుగపాయింట్లతోమూడోస్థానంలో నిలిచిన కామెరూన్ టోర్నమెంట్‌నుంచి వెనుదిరిగింది. స్విట్జర్లాండ్ మ్యాచ్‌లో కుడిచీలమండ గాయంతో జట్టుకు దూరం అయిన నెయ్‌మార్ కామెరూన్‌తోపోరుకుమైదానంలోకి వచ్చాడు. ఆమ్యచ్‌కుముందు సహచరులు సాధనచేస్తుంటే బంతితో తానుకూడా ఆడాడు. జట్టు డగౌట్ వెనకాల స్టాండ్‌స్లఓ కూర్చుని మ్యాచ్‌వీక్షించాడు. అనారోగ్యంతో ఆసుపత్రిలోచేరిన దిగ్గజం పీలేకు మద్దతుగా బ్రెజిల్ అభిమానులు బ్యానర్లుప్రదర్శించారు.

# పీలే ఆరోగ్యంపై పుకార్లు ఉధృతం


## నేను బాగానే ఉన్నానన్న పీలే



**సావోపాలో:** బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం పీలే తన ఆరోగ్యంపై వస్తున్న వార్తలపై స్పష్టతనిచ్చాడు. తాను ఆరోగ్యంగానే ఉన్నానని,పూర్తిస్థాయిలో కోలుకుంటున్నట్లు వెల్లడించాడు. 82 ఏళ్లపీలేకు గత ఏడాది క్యాన్సర్‌కారణంగాపెద్దపేగులో కణితిని తొలగించారు. అప్పటినుంచి చికిత్సకోసం తరచూ ఆసుపత్రికి వస్తున్నాడు. తాజాగా ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు సావోపాలో పట్టణంలోని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఆసుపత్రిలో చేర్చారు. పీలే పరిస్థితి విషమించిందని, కీమో థెరపీకి కూడా స్పందించడంలేదని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయన ఫాన్స్‌లో ఆందోలన పెరిగింది. తన ఆరోగ్యంపై వచ్చిన సమాచారం తప్పు లని ఇన్‌స్టా వేదికగా పీలే స్పందించాడు. తాను బాగానే ఉన్నట్లు వెల్లడించాడు. చికిత్స కొనసాగుతోందని, దేవుడిపై తనకు విశ్వాసంఉందని అభిమానుల ప్రేమ తనకు మరింతశక్తినిస్తోందని చెప్పాడు. పీలేకు గత ఏడాదే కేన్సర్ సంబంధిత శస్త్ర చికిత్సజరిగింది. తర్వాత ఆయన కోలుకున్నారు. ఇటీవల కేన్సర్ సంబంధిత సమస్యతోనే ఆసుపత్రిలోచేరారు. అప్పటినుంచి ఆసుపత్రిలో ఉన్న ఆయన ఆరోగ్యంపై రోజుకోరకంగా వార్తలువస్తున్నాయి.

# రొనాల్డో రికార్డు దాటేసిన లియోనల్ మెస్సీ

**దోహా:** ఖతార్‌లో జరుగుతున్న ఫిఫా ప్రపంచకప్ తొలిమ్యాచ్‌లోనే సౌదీ చేతిలో పరాజయం పొందిన అర్జంటీనా తర్వాత వేగం పుంజుకుంది. రౌండ్‌నంబర్ 16లో ఆస్ట్రేలియాతో పోరులో 2:1 తేడాతో సంచలన విజయం నమోదుచేసింది. తన వెయ్యో మ్యాచ్‌లో కళ్లుచెదిరే గోల్‌తో ఆకట్టుకున్న కెప్టెన్ లియోనల్ మెస్సీ ఫుట్‌బాల్ దిగ్గజం డిగోమారడోనా రికార్డు బద్దలుకొట్టాడు. ఈ ప్రపంచకప్ రౌండ్16 నాకౌట్‌దశలో చేసిన తొలిగోల్‌గా రికార్డుసృష్టించారు. ఈటోర్నీలో మెస్సీ ఇప్పటివరకూ మూడు గోల్స్ సాధించాడు. ఆతడి కెరీర్‌లో ఫిఫా ప్రపంచకప్‌లలో కొట్టిన మొత్తం గోల్స్ తొమ్మిదికి చేరింది. అర్జంటీనా తరపున అత్యధిక గోల్స్‌చేసిన ఆటగాళ్లలో రెండోస్థానంలోకివెళ్లాడు. గతంలో డిగో మరడోనా ఈ స్థానంలో ఉండేవాడు. అర్జంటీనా తరపున ఫిఫా కప్‌లో అత్యధికగోల్స్‌చేసిన వారిలో గాబ్రియెల్ బటిసుట్టా పది గోల్స్‌తో తొలిస్థానంలో ఉన్నాడు. పోర్చుగల్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో కంటే మెస్సీ మెరుగైన రికార్డుతో ఉన్నాడు. రొనాల్డో తన వెయ్యోఅంతర్జాతీయ మ్యాచ్‌ను 2020లో పూర్తిచేసాడు. ఈక్రమంలో ఆతడు 725 గోల్స్‌చేయగా మరో 216 గోల్స్‌చేసేందుకు



సహకరించాడు. ఇక మెస్సీ అంతర్జాతీయ కెరీర్‌లో వెయ్యో మ్యాచ్‌ను తాజాగా ఆస్ట్రేలియాతో ఆడాడు. తన కెరీర్‌లో మొత్తం 789 గోల్స్‌చేయగా 348 గోల్స్‌కు సహకారం అందించాడు. రొనాల్డో ఖాతాలో 31 ట్రోఫీలు మెస్సీవద్ద 41 ఉన్నాయి. రికార్డులపరంగా మెస్సీ ఎంతో మెరుగ్గా ఉన్నట్లే లెక్క. తాజా గెలుపుతో క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్జంటీనా చేరి తన తదుపరిపోరులో నెదర్లాండ్స్‌తో ఆడుతుంది.

# చిన్న చిన్న తప్పుల వల్లే 'సిప్'లో రాబడులు వెనక్కి

**ముంబై, డిసెంబరు 4:** దీర్ఘకాలంలో సంపదను సృష్టించేందుకు క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) ఒక సులభమైన మార్గం. క్రమశిక్షణతో పొదుపు చేస్తే, చిన్న మొత్తాలతోనే పెద్ద మొత్తంలో డబ్బు కూడబెట్టవచ్చు. అయితే కొంత మంది సిప్ ద్వారా పొదుపు చేయడం అయితే మొదలు పెడతారు గానీ, చిన్న చిన్న పొరపాట్ల వల్ల మంచి రాబడి సాధించడంలో విఫలం అవుతుం




టారు. కాబట్టి ఎలాంటి విషయాల్లో తప్పులు చేస్తుంటారు? వాటిని ఎలా నివారించవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం. పెట్టుబడుల్లో లక్ష్యం చాలా ముఖ్యమైన అంశం. ఎందుకోసం పెట్టుబడులు పెడుతున్నామో అవగాహన ఉంటే, అది సాధించేందుకు సరైన పెట్టుబడులను ఎంచుకోవచ్చు. కానీ కొంత మంది నిజానికి దగ్గరగా లేని లక్ష్యాలను ఎంచుకుంటుంటారు. ఉదాహరణకు ఇప్పుడు మీ వయసు 30యేళ్లు. 50యేళ్ల వయసులో పదవీ విరమణ చేయాలి. ఇందుకోసం రూ.5 కోట్లు సంపద మీ లక్ష్యం అనుకుందాం. ఇది వాస్తవానికి దగ్గరగా ఉందా? లేదా? అనేది తెలుసుకోవాలి. ఇందుకోసం మీ ప్రస్తుత ఆదాయం, ప్రస్తుతం ఉన్న కుటుంబ బాధ్యతలు, నెలవారీ పొదుపు చేయగల మొత్తం తదితర అంశ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఒకవేళ మీరు నెలవారీగా రూ.50వేల వరకు సిప్ కోసం కేటాయించగలిగితే, ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు. ఒకవేళ మీ ఆదాయం తక్కువగా ఉంటే మీరు నెలవారీ ఇంత మొత్తం పొదుపు కోసం కేటాయించలేకపోవచ్చు. భవిష్యత్తులో నిర్దిష్ట ఆర్థిక లక్ష్యాన్ని సాధించేందుకు సిప్ చేస్తాం. లక్ష్యాలన్నింటికీ ఒకే సమయం ఉండదు. విహారయాత్రలను తీసుకుంటే యేడాది లేదా రెండేళ్ల సమయం ఉండొచ్చు. ఐదేళ్ల తర్వాత ఇల్లు కొనాలనుకుంటే డౌన్‌పేమెంట్ కోసం పొదుపు చేస్తుండవచ్చు. లేదా పది నుంచి పదిహేనేళ్ల తర్వాత పిల్లల చదువు, వివాహం కోసం 30 యేళ్ల తర్వాత రిటైర్‌మెంట్ జీవితం కోసం ఇలా రకరాల లక్ష్యాల కోసం పొదుపు చేస్తుండవచ్చు. అన్నింటికీ ఒకటే పథకాన్ని ఎంచుకోవడంలో అర్థం లేదు. యేడాది సమయం ఉన్న విహార యాత్రల కోసం ఈక్విటీ స్కీమ్‌లో పొదుపు చేయడం, 15యేళ్ల లక్ష్యం కోసం షార్ట్ టర్మ్ ఫండ్లు ఎంచుకోవడం సరికాదు. మీ లక్ష్యానికి ఉన్న సమయాన్ని బట్టి నష్టభయాన్ని తగ్గించుకుని అధిక రాబడి పొందగలిగేలా సరైన పథకాలను ఎంచుకోవడం ముఖ్యం. సిప్ ప్రారంభించ లేదు. మీకు వీలైనంత పెట్టుబడి పెట్టొచ్చు. అయితే మీరు ఎంచుకున్న సిప్ మొత్తానికి కట్టుబడి ఉండడం ముఖ్యం. ఇంటి ఖర్చులు, బీమా, రుణాలు ఇలా అనేక ఖర్చులు ఉంటాయి. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ వేసుకోవాలి. అప్పుడు మీరు ఎంత మొత్తం కేటాయించగలరో తెలుస్తుంది. దాని ప్రకారం ప్లాన్ చేసుకోవాలి. ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడులు దీర్ఘకాలంలో మంచి ఫలితాలను ఇస్తాయి. స్వల్ప కాలంలో అధిక ఒత్తిడికి గురవుతుంటాయి. మార్కెట్ల దిద్దుబాటు సమయంలో సిప్‌ను రద్దు చేయడం వల్ల పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కాబట్టి మార్కెట్లు హెచ్చుతగ్గులు ఉన్నప్పుడు ఓపిగ్గా ఉండాలే తప్ప సిప్‌ను రద్దు చేయడం సరికాదు. మార్కెట్‌దిగువలో ఉన్నప్పుడు పొదుపు చేస్తే అధిక యూనిట్స్ సమకూర్చుకోవచ్చు.

# ఉద్యోగుల నియామకానికి అమెజాన్ సిద్ధం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ప్రపంచంలోనే అతి పెద్ద ఇ-కామర్స్ కంపెనీ అయిన అమెజాన్ దాదాపు 10వేల మందిని తొలగించనున్నట్లు ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. తాజాగా ఇప్పుడు కొత్తగా ఉద్యోగులను రిక్రూట్‌మెంట్ చేసుకోవాలని చూస్తుందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక పేర్కొంది. అమెజాన్ తన క్లౌడ్ యూనిట్‌కోసం కొత్త ఉద్యోగులను నియమించుకోవాలని భావిస్తోంది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ విభాగంలో మరింత మంది ఉద్యోగులను నియమించుకోనున్నట్లు అమెజాన్ వెబ్ సర్వీసెస్ సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మాట్ కార్మాన్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో రిక్రూట్‌మెంట్ జరిగినప్పటికీ, వచ్చే యేడాది మరిన్ని రిక్రూట్‌మెంట్లు జరుగుతాయని కూడా తెలిపింది. ఖర్చులను తగ్గించుకునేందుకు అమెజాన్ ఉద్యోగుల తొలగింపులను చేపట్టింది. అయితే దాని కోసం రిక్రూట్‌మెంట్‌ను పూర్తిగా ఆపేది లేదని తెలిపింది. కంపెనీ క్లౌడ్ యూనిట్ అత్యంత లాభదాయకంగా ఉంటుందని చెబుతున్నారు. గార్మాన్ కూడా వేగంగా వృద్ధి చెందుతోందని చెప్పారు. కాబట్టి ఈ విభాగంలో పెట్టుబడులను పెంచుతూనే ఉంటామని అమెజాన్ తెలిపింది. కాబట్టి ఇతర రంగాల్లో తొలగింపులు జరుగుతున్నపటికీ, వెబ్ సేవల్లో నియామకాలు కొనసాగుతున్నాయని పేర్కొంది. అమెజాన్ క్లౌడ్ యూనిట్ మూడోత్రైమాసికంలో మొత్తం 20.5 బిలియన్ డాలర్ల విక్రయాలను నమోదు చేసింది. అయితే ఈ రంగంలో వృద్ధి మందగించిందని కంపెనీ పేర్కొంది. వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించిన ఒక సంస్థ ఇప్పుడు నియామకం చేస్తున్నట్లు చెప్పినప్పుడు కొంత సౌకర్యాన్ని అందించవచ్చు.




# వాణిజ్యం

**ముంబై, డిసెంబర్ 4:** దేశంలోని ప్రఖ్యాత ఎఫ్‌ఎంసిజి కంపెనీ మ్యారికో మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. ఉద్యోగాలను పోగొట్టుకున్న, వృత్తిపరమైన విరామం తీసుకున్న నిపుణులకు రెండవ అవకాశం ఇస్తూ తమ సంస్థలోకి స్వాగతం పలుకుతోంది మ్యారికో లిమిటెడ్ సంస్థ. ఇందుకోసం రెండవ కెరీర్ ప్రోగ్రామ్ ఫీనిక్స్‌ను ప్రారంభించింది. ఫీనిక్స్ అనేది కెరీర్ ట్రాన్సిషర్

## కెరీర్ బ్రేక్ ఉన్నవారికి మ్యారికో రెండో ఛాన్స్..

ప్రోగ్రామ్. ఇది కనీసం యేడాది కెరీర్ విరామం తీసుకుని కార్పొరేట్ ప్రపంచానికి తిరిగి రావడానికి ఆసక్తి చూపుతున్న నిపుణులకు అవకాశాలను అందిస్తున్నట్లు మ్యారికో వెల్లడించింది. సదరు నిపుణులు ఆరోగ్య కారణాలు, ఆకాంక్షలు లేదా వ్యక్తిత్వ ప్రాధాన్యతలను నెరవేర్చుకునేందుకు విరామం తీసుకున్న నిపుణులకు కంపెనీ ఈ అవకాశాన్ని కల్పిస్తోంది. మ్యారికో ప్రవేశ పెట్టిన ఈ ప్రోగ్రామ్‌కు అర్హత సాధించేందుకు సదరు అభ్యర్థులు గతంలో కనీసం రెండేళ్ల పాటు ఉద్యోగం చేసిన అనుభవం కలిగి ఉండాలని వెల్లడించింది. ఈ కార్యక్రమం కింద కంపెనీ తన ప్రాజెక్టుల్లోని అవసరాలకు అనుగుణంగా నియామకాలు జరుగుతాయని కంపెనీ వెల్లడించింది. ఎంపిక చేయబడే అభ్యర్థులు కంపెనీకి 6,9 లేదా 12 నెలల పాటు కన్సల్టెంట్‌లుగా పనిచేయాల్సి ఉంటుంది. అయితే వారిని పర్మనెంట్ ఉద్యోగిగా కంపెనీలో తీసుకోవడానికి అప్పటి వరకు వారి పనితీరు, కంపెనీలో ఉద్యోగాల లభ్యతపై ఆధారపడి ఉంటుందని కంపెనీ స్పష్టం చేసింది. మారుతున్న ఆధునిక యుగంలో ఉద్యోగులు తమ కెరీర్‌ను చాలా భిన్నంగా ఉండాలని కోరుకోవడాన్ని కంపెనీ గుర్తించిందని మారికో లిమిటెడ్ సిహెచ్‌ఆర్‌ఓ అమిత్ ప్రకాష్ తెలిపారు. కొంత మందికి తమ జీవితంలోని వివిధ దశల్లో అవసరాల కారణంగా కెరీర్ విరామాలు తలెత్తవచ్చని ఆయన అన్నారు.




# సీనియర్ సిటిజన్స్ కోసం 'కెనరా జీవంధర్'!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ఖాతాదారులను ఆకర్షించే క్రమంలో బ్యాంకులు పలు రకల ఆఫర్లను ప్రకటిస్తుంటాయి. అయితే కేవలం ప్రైవేటు రంగ బ్యాంకులే ఎక్కువగా ఇలాంటి ఆఫర్లు ప్రకటిస్తుంటాయని తెలిసిందే. అయితే తాజాగా ప్రభుత్వ రంగ బ్యాంకులు కూడా కస్టమర్లకు పలు ప్రత్యేక వెసులు బాటును కల్పిస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్రముఖ ప్రభుత్వ రంగానికి చెందిన కెనరా బ్యాంకు ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తోంది. అయితే ఇది కేవలం సీనియర్ సిటిజన్స్‌కు మాత్రమే. 'జీవంధర్' పేరుతో ఈ బ్యాంకు సేవింగ్స్ ఖాతాను అందిస్తోంది. జీరో బ్యాలెన్స్‌తో ఈ ఖాతాను తెరుచుకోవచ్చు. భారతదేశంలో నివసిస్తున్న సీనియర్ సిటిజన్లు మాత్రమే ఈ ఖాతా తెరవడానికి అర్హులు. ఖాతా తెరిచే వ్యక్తి వయసు 60లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. ఈ బ్యాంకు అకౌంట్‌లో వార్షికంగా సగటున రూ.1700 బ్యాలెన్స్‌ను మెయింటెన్ చేయాల్సి ఉంటుంది. ఖాతాలో ఉన్న మొత్తం సొమ్ముకు ప్రతీ యేడాది 2.9 శాతం వడ్డీ లభిస్తుంది. ఖాతాదారుడికి ఉచితంగా డెబిట్ కార్డును అందిస్తారు. ఈ ఖాతా ఉన్న వారికి కెనరా పెన్షన్ ప్రోడక్ట్ కింద నెలవారీ పెన్షన్‌కు 10 రెట్లు వరకు లేదా గరిష్టంగా రూ.2 లక్షల రుణం తీసుకోవచ్చు. ఇక పెన్షన్ ఖాతా కిందికి ఉపయోగిస్తే రూ.2 లక్షల ప్రమాదబీమా లభిస్తుంది. చెక్‌బుక్‌తో పాటు, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలను ఉచితంగా పొందవచ్చు. లాకర్ రెంటల్స్‌పై 25శాతం డిస్కౌంట్లను అందిస్తారు. ఈ ఖాతాను ఓపెన్ చేయడానికి పాన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు గుర్తింపు కోసం ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఉండాలి.



# యువత వలసలు దేశానికి చేటు

## జెరోధా కో ఓనర్ నితిన్ కామత్

**ముంబై, డిసెంబరు 4:** భారతీయ యువత దేశంలో ఉండాలని జెరోధా సహ వ్యవస్థాపకుడు నితిన్ కామత్ సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థుల వలసలు దేశానికి పెద్ద సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రెయిన్ డ్రెయిన్ నివారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభావంతులైన భారతీయ యువతకు భవిష్యత్తులో అత్యుత్తమ అవకాశాలు లభించే అవకాశం ఉందని నితిన్ కామత్ తెలిపారు. 25యేళ్ల లోపు ప్రతి ఐదుగురిలో ఒకరు భారతదేశానికి చెందినవారన్నారు. భారతీయ యువతకు ప్రత్యేక లక్షణాలు ఉన్నాయని అన్నారు. మెరుగైన అవకాశాల కోసం యువత అభివృద్ధి చెందిన నగరాలకు, దేశాలకు వలస వెళ్లాలని కాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత యువతకు రానున్న కాలం స్వర్ణయుగమని, అత్యుత్తమ అవకాశాలు లభిస్తాయని ఒక ఛార్ట్‌ను పొందుపరిచారు. తనను విద్యార్థులు సలహా అడిగితే వారిని దేశంలోనే ఉండమని చెబుతానని, మేధావుల వలసను మనం నివారించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిని దేశం పట్ల బాధ్యతగా భావించాలని కామత్ అభిప్రాయపడ్డారు. మెర్సిడెస్ బెంజ్ ప్రతినిధి భారతీయుల పొదుపు సూత్రాలపై కామెంట్ చేయటాన్ని తప్పుబట్టారు. భారతీయుల పొదుపుతత్వం ప్రతికూల పరిస్థితుల్లో దేశానికి అండగా నిలుస్తుందని కామత్ అన్నారు. సిప్ పెట్టుబడులపై లగ్జరీ కార్ల తయారీదారు చేసిన కామెంట్ల కథనానికి సంబంధించిన పోస్టర్‌పై కామత్ కామెంట్ చేశారు. భారీగా అప్పుల ఊబిలో చాలా దేశాలు కూరుకుపోతున్న తరుణంలో భారతీయుల పొదుపు తత్వం సహాయకారిగా నిలుస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వడ్డీరేట్లు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఇది చాలా కీలకమన్నారు. నెమ్మదిగా, స్థిరంగా వృద్ధి చెందడం ఆర్థికానికి మంచిదని కామత్ అభిప్రాయపడ్డారు. విలువ క్షీణిస్తున్న ఆస్తులను కొనుగోలు చేసేందుకు ప్రజలు అప్పులు చేయడం, ఇలా అప్పులతో ఆర్థికాన్ని వృద్ధి చేసేందుకు ఊతంగా వినియోగించడం పెద్ద పేలుడుకు దారితీస్తుందన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.